తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.TELTEL / 2013 /50370
మంగళవారం 06.05.2025 | సంపుటి :11 సంచిక : 287 | పేజీలు :12 వెల : రూ. 4/-
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698




## ఉగ్రవాదంపై పోరాటంలో భారత్ వెంటే..

### ప్రధాని మోదీకి ఫోన్ చేసి మద్దతు ప్రకటించిన పుతిన్

- ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని
- మరింత బలపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం
- ఈ ఏడాది ఇరు దేశాల మధ్య వార్షిక సదస్సు..
- ప్రధాని మోదీతో రక్షణశాఖ కార్యదర్శి భేటీ
- పాకిస్తాన్‌కు నిధులు అందజేత నిలిపివేయండి
- ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్‌ను కోరిన భారత్..!

మాస్కో(జనంసాక్షి):భారత్‌-పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ కాల్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తిమద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇరుదేశాల మధ్య

మిగతా 2లో..



## భారత్ మాపై దాడి చేస్తే దీటుగా బదులిస్తాం

- పాక్ ఆర్మీ చీఫ్ మేకపోతు గాంభీర్యం
- ఇండియా - పాక్ ఉద్రిక్తతలు చల్లారాలి
- పాక్ పీఎంకు మలేసియా ప్రధాని కాల్..
- ఇరు దేశాలు సంయమనం పాటించాలి
- భారత్-పాక్‌ల మధ్య తాజా పరిస్థితులపై పాక్ పర్యటనలో ఇరాన్ మంత్రి వ్యాఖ్యలు

ఇస్లామబాద్(జనంసాక్షి):పహల్గాం ఉగ్రదాడితో భారత్‌-పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొంటున్నాయి. ఉగ్రవాదులపై, వారిని ప్రోత్సహిస్తున్న దాయాది దేశంపై చర్యలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం పలు కీలక భేటీలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో పాక్ పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ తమ దేశంపై ప్రతీకార చర్యలకు పాల్పడితే..దానికి దీటుగా

మిగతా 2లో..



# శాంతిభద్రతల్లో తెలంగాణ టాప్

### దేశం గర్వించేలా మన పోలీసులు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- సరిహద్దుల్లో సైనికుల్లా రాష్ట్రాన్ని కాపాడుతున్నారు
- పోలీస్ ఉద్యోగం కత్తిమీద సాము లాంటిది
- దేశానికే ఆదర్శంగా నిలబడి ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నాం
- విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరుల కుటుంబాలకు భరోసా ఇస్తున్నాం
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ జీ-అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం



హైదరాబాద్(జనంసాక్షి):శాంతి భద్రతల్లో తెలంగాణే టాప్ అని, దేశం గర్వించేలా రాష్ట్ర పోలీసులు తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియడారు. సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ జీ అవార్డ్స్‌-2025 కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేం దర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన

మిగతా 2లో..

### సహకరించాల్సిన సమయంలో సంఘర్షణ వద్దు

ఆర్టీసీ కార్మిక సంఘాలకు సీఎం రేవంత్ విజ్ఞప్తి

రూపాయి కూడా అప్పపుట్టని పరిస్థితి ఉంది

ఈ సమయంలో 'సమరం' అంటే ఎలా?

రాజకీయ ఉచ్చులో సమిధలు కావద్దు

వార్త 2లో

### ప్రపంచం గర్వపడేలా మిస్‌వరల్డ్‌పోటీలు

- ఎక్కడా లోపం రాకుండా పటిష్ట ఏర్పాట్లు వార్త 2లో
- చారిత్రక ప్రాంతాల్లో పర్యటించే వారికి సదుపాయాలు
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

### ఉద్రిక్తతల వేళ..

# సివిల్ మాక్‌డ్రిల్

### రేపు అన్ని రాష్ట్రాల్లో నిర్వహించాలని కేంద్రం ఆదేశం

భద్రతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించండి

అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలో తెలపాలని సూచన




న్యూఢిల్లీ (జనంసాక్షి):పహల్గాం ఉగ్రదాడితో భారత్‌- పాక్ మధ్య ఉద్రిక్త వాతావరణం కొనసాగుతున్న వేళ రాష్ట్రాలకు కేంద్రం కీలక సూచనలు చేసింది. దేశ భద్రతలో పౌరుల్ని సమాయత్తం చేసేందుకు బుధవారం (మే 7న) మాక్ డ్రిల్స్ నిర్వహించాలని కొన్ని రాష్ట్రాలకు కేంద్ర హెూంశాఖ సూచించింది. భద్రతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించాలని, అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలో తెలపాలని పేర్కొంది. శత్రు దాడి జరిగినప్పుడు విద్యార్థులు, యువకులు స్వీయరక్షణతో పాటు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలి తెలిపింది. పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకార దాడులు చేయొచ్చనే అంచనాలు నెలకొన్న తరుణంలో కేంద్ర హెూంశాఖ ఈ తరహా ఆదేశాలు ఇవ్వడం గమనార్హం.

మిగతా 12లో..

### తెలంగాణలో పుణ్యక్షేత్రాలను జాతీయ రహదారులతో

# అనుసంధానిస్తాం

- రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా
- రోడ్డు కనెక్టివిటీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం
- రూ.3900 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు
- నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- కాగజ్‌నగర్ వేదికగా కేంద్రమంత్రినితిన్ గడ్కరీ వెల్లడి

కుమ్రంభీమ్ ఆసిఫాబాద్(జనంసాక్షి):తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని..అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు- చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు

మిగతా 2లో..



### ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి త్వరగా అనుమతులివ్వండి

రేడియల్ రోడ్ల నిర్మాణాలపై గడ్కరీతో చర్చించిన ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి):ఇప్పటికే టెండర్లను ఆహ్వానించిన ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి వీలయినంత త్వరగా ఫైనాన్షియల్, కేబినెట్ ఆమోదం తెలుపాలని కేంద్ర మంత్రి గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. సోమవారం బేగంపేట విమానాశ్రయంలో కేంద్ర

మిగతా 2లో..


### తాగునీటి కోసం 10 టీఎంసీలు ఇవ్వండి

శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కేటాయించాలని

కేఆర్ఎంబి భేటీలో తెలంగాణ విజ్ఞప్తి

హైదరాబాద్(జనంసాక్షి):జులై నెలాఖరు వరకు తమకు తాగునీటి అవసరాల కోసం శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి 10.26 టీఎంసీలు కావాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ)ను తెలంగాణ కోరింది. హైదరాబాద్ జలసౌధలో బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం జరి గింది. ఆంధ్రప్రదేశ్ ఈఎన్సీ వెంకటేశ్వరరావు సమావేశానికి హాజరు కాలేదు. పోలవరం ప్రాజెక్టును నిపుణులు పరిశీలిస్తున్న సమయంలో ఇవాళ్టి త్రిసభ్య కమిటీ సమావేశానికి హాజరు కాలేమని కేఆర్ఎంబీకి ఆయన లేఖ రాశారు. పదో తేదీ తర్వాత త్రిసభ్య కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని ఇకనుంచి కృష్ణా బోర్డు సమావేశాలు విజయవాడలోనే పెట్టాలని ఏపీ ఈఎన్సీ కోరారు. హైదరాబాద్ జలసౌధలో జరిగిన సమావేశంలో కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి రాయిపురే, తెలంగాణ ఈఎన్సీ అనిల్ కుమార్

మిగతా 2లో..





## వడగాలులపై అప్రమత్తంగా ఉండండి

### వడదెబ్బమరణాలకు ఎక్స్ గ్రేషియో రూ.50 వేల నుంచి రూ.4 లక్షలకు పెంపు

అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల సరఫరా

వడగాలులపై హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ విడుదల చేసిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆమేరకు సంబంధిత శాఖలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది -2025లో ఎండలు , వడగాలులు అధికంగా వీచే అవకాశం ఉందని, జూన్ వరకు కూడా అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని , ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై 12 సంబంధిత శాఖలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, ఇండియన్ మెట్రాలాజికల్ శాఖ కలిసి సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ - 2025ను రూపొందించాయని ఇందులో భాగంగా . ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించారని తెలిపారు. ఈ సందర్భంగా హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ - 2025ను మంత్రి విడుదల చేశారు.సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల దృష్ట్యా చలివేంద్రాలలో త్రాగునీరుతోపాటు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్ల సరఫరా చేయాలని, సి ఎస్ ఆర్ కింద వివిధ కంపెనీలు వీటిని సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కొత్తగూడెం, మెదక్, కరీంనగర్ తదితర పట్టణ ప్రాంతాల్లో ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారుతెలంగాణలో 612 మండలాల్లో 588 మండలాలను వడగాలుల ప్రభావిత ప్రాంతాలుగా వర్గీకరించామని

మిగతా 12లో..

### రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా జి. చంద్రశేఖర్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు 2లో

### ఆర్టీసీ సమ్మె యథాతథం

స్పష్టం చేసిన ఆర్టీసీ జేఏసీ ..కార్మికుల సమ్మె కవాతు

హైదరాబాద్,మే5(జనంసాక్షి):ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో సోమవారం వారు కవాతు నిర్వహించారు. అందులోభాగంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్దనున్న బస్ భవన్‌ను తెలంగాణ ఆర్టీసీ కార్మికులు సోమవారం ముట్టడించారు.

మిగతా 2లో..






### కొనసాగుతున్న 'జల'దిగ్బంధం

నిన్న బాగ్‌లిహార్.. తాజాగా సలాల్ డ్యాంకూడా మూసివేత

ఆ రెండు డ్యామ్‌ల నిల్వ సామర్థ్యాన్నీ పెంచుతున్న భారత్..!

శ్రీనగర్(జనంసాక్షి):పహల్గాం ఉగ్రదాడికి భారత్ సైలెంట్‌గా ప్రతీకార చర్యలు మొదలుపెట్టింది. ఇప్పటికే బాగ్‌లిహార్ డ్యామ్ నీటిని ఆపేయగా.. తాజాగా సలాల్ డ్యామ్‌ను కూడా మూసివేసింది. అంతేకాదు.. ఈ రెండు హైడ్రోపవర్ ప్రాజెక్టుల రిజర్వాయర్ల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన పనులు మొదలుపెట్టినట్లు ఓ ఆంగ్ల వార్తా సంస్థ కథనం వెలువరించింది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో.. దీనికి సంబంధించిన సమాచారాన్ని పాక్‌కు వెల్లడించలేదు. తొలిసారి ఆ ఒప్పందానికి భిన్నంగా భారత్ తీసుకొన్న

మిగతా 2లో..

### అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి

కొనుగోలు కేంద్రాల్లో మరణాలు ప్రభుత్వ హత్యలే

అందాలపోటీపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

సిద్దిపేట(జనంసాక్షి):ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గు చేటుని విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో

మిగతా 2లో..





### ఈడీ తీరు మారదా?

దర్యాప్తు సంస్థపై సుప్రీం కోర్టు అసహనం

సరైన ఆధారాలు లేకుండా వ్యక్తులపై అభియోగాలు మోపడంపై ఆగ్రహం

న్యూఢిల్లీ(జనంసాక్షి):సరైన ఆధారాలు సేకరించకుండా కొందరు వ్యక్తులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అభియోగాలు మోపుతోందని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది."ఈడీపై మాకు చాలా ఫిర్యాదులు వచ్చాయి. ఆధారాలను ప్రస్తావించకుండా అభియోగాలు మోపుతున్న తీరు వాటిలో కనిపిస్తోంది" అని పేర్కొంది. రూ.2,000 కోట్ల మద్యం కుంభకోణానికి చెందిన మనీ

మిగతా 2లో..

### తెలంగాణలో స్వల్ప భూప్రకంపనలు

కరీంనగర్, సిరిసిల్ల, నిజామాబాద్,నిర్మల్ జిల్లాల్లో కంపించిన భూమి

భయందోళనలకు గురైన ప్రజలు వార్త 2లో

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
06.05.2025



# ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి త్వరగా అనుమతులివ్వండి

మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణాలపై గడ్కరీతో చర్చించారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగాన్ని ఏకకాలంలో పూర్తి చేసేందుకు సహకరించాలని సీఎం కోరారు. ఎన్ హెచ్ 765 లోని హైదరాబాద్–శ్రీశైలం సెక్షన్ కు సంబంధించి మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్–అమరావతి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే ను వీలైనంత త్వరగామంజూరు చేయాలన్నారు. కలుపుతూ రేడియల్ రోడ్ల అభివృద్ధి ఆవశ్యకతను కేంద్ర మంత్రికి వివరించారు. హైదరాబాద్–డిండి– మన్ననూర్, హైదరాబాద్–మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే, ఓఆర్ఆర్ నుంచి మన్నెగూడ వరకు రేడియల్ రోడ్ అభివృద్ధి పనులకు సంబంధించి వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి విన్నవించారు. సీఎంతోపాటు గడ్కరీతో భేటీలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీలు మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్, సలహాదారులు హర్కర వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదంపై పోరాటంలో
# భారత్ వెంటే..

ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని మోదీ, పుతిన్ పునరుద్ఘాటించారు. మే 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై అధ్యక్షుడికి మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది రెండుదేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది.పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి తాము బాధ్యులమని పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు చెందిన "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" బాధ్యత ప్రకటించుకుంది. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. ఇక ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ఉద్రిక్తతల వేళ.. ఐరాస భద్రతామండలి లో సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలోనే పుతిన్ ఫోన్ చేశారు. ఇంతకుముందు పహల్గాం ఘటన తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ప్రధాని మోదీకి పుతిన్ లేఖ రాశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి క్రూరమైన నేరానికి ఎలాంటి సమర్థన లేదని పేర్కొన్నారు.

భారత్–పాక్ ఉద్రిక్తతలు.. ప్రధాని మోదీతో రక్షణశాఖ కార్యదర్శి భేటీ

పహల్గాం ఉగ్రదాడి తో భారత్–పాక్ సంబంధాలు భగ్గుమంటున్నాయి. అలాగే తదుపరి చర్యలపై కేంద్ర ప్రభుత్వం పలు కీలక భేటీలు నిర్వహిస్తోంది.

ఈ సమయంలో ప్రధాని నరేంద్రమోదీ తో రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీ జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయని అప్పుడు సీసీఎస్ వెల్లడించింది. ఇటీవల సన్నద్ధతలో భాగంగా యూపీలోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. ఇక వరుసగా నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి, తర్వాత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్.. మోదీతో భేటీ అయ్యారు. ఈ క్రమంలో రక్షణశాఖ కార్యదర్శి సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉగ్రదాడి తర్వాత భారత్ ఇప్పటివరకు సైనికంగా బదులివ్వకపోయినా.. పాకిస్థాన్‌ను అన్నివైపుల నుంచి దిగ్బంధిస్తోంది. సింధునది జలాలను అడ్డుకోవడం ద్వారా ఇప్పటికే పొరుగుదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయగా తాజాగా.. బగలిహార్ జలాశయం నుంచి నీటి సరఫరాను భారత్ నిలిపివేసింది. విద్యుదుత్పత్తికి ఉద్దేశించిన ప్రాజెక్టు నుంచి నీరు వదలకపోవడం వల్ల పాక్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు సాగునీరు నీరందడం లేదు. ఉపగ్రహ చిత్రాలు దీనిని ధ్రువీకరిస్తున్నాయి. జీలం నదిపై ఉన్న కిషన్‌గంగ జలాశయం నుంచి కూడా నీటిని పాక్‌కు వెళ్లనివ్వకుండా అడ్డుకోవాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. కశ్మీర్‌లోని రిజర్వాయర్ల సామర్థ్యాన్ని పెంచేందుకు కసరత్తు మొదలుపెట్టడంతో పాక్‌కు ఊపిరి సలపడం లేదు.పహల్గాం ఉగ్రదాడికి పాకిస్థాన్ సీమాంతర కుట్రే కారణమంటోన్న భారత్.. దాయాదికి గట్టిగా బుద్ధి చెప్పేందుకు కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా మరో చర్య చేపట్టింది. ఉగ్రవాదాన్ని ఎగదోస్తోన్న ఆ దేశానికి నిధులు ఇవ్వొద్దంటూ ఏషియన్ డెవలప్‌మెంట్ (ఏడీబీ)ను కోరినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏడీబీ చీఫ్ మసాటో కాందతో ఇటీవల భేటీ అయినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇదే విషయంపై ఇటలీ ఆర్థికమంత్రితో పాటు, పలు ఐరోపా దేశాల నేతలతోనూ నిర్మలమ్మ చర్చలు జరుపుతున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ గ్రేలిస్టులోకి పాకిస్థాన్‌ను తీసుకువచ్చేలా భారత్ ప్రయత్నిస్తోన్న సంగతి తెలిసిందే. ఇక, అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి ఆ దేశానికి అందే 7 బిలియన్ డాలర్ల సాయంపైనా న్యూఢిల్లీ ఆందోళన వ్యక్తం చేయనుంది. తాజాగా ఏడీబీ నుంచి అందే నిధులను కూడా నిలిపివేయాలంటూ భారత్ అభ్యర్థన చేసినట్లు తెలుస్తోంది. న్యూఢిల్లీ అభ్యర్థనకు అంగీకరించి పాక్‌కు నిధులు ఆపేస్తే ఇప్పటికే ఆర్థికంగా చతికిలపడిన ఆ దేశంపై మరో పిడుగు పడినట్లే..! ఇదిలా ఉంటే.. ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరమేశ్వరన్ అయ్యర్‌కు అంతర్జాతీయ ద్రవ్యనిధిలో తాత్కాలిక విధులు నిర్వర్తించనున్నారు. ఐఎంఎఫ్ బోర్డులో భారత్ తరపున నామినీ డైరెక్టర్‌గా తాత్కాలిక బాధ్యతలు అప్పగించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మే 9న జరగనున్న సమావేశం నేపథ్యంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. మూడేళ్ల కాలానికి 7 బిలియన్ డాలర్ల ప్యాకేజీ కోసం గత ఏడాది జులైలో ఐఎంఎఫ్–పాక్‌ల మధ్య ఒప్పందం ఖరారైంది. ఆ రోజున వివిధ అంశాలతో పాటు పాక్ బెయిలౌట్ ప్యాకేజీపై సమీక్ష జరగనుంది.

# శాంతిభద్రతల్లో తెలంగాణ టాప్

కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, పోలీస్ ఉన్నతాధికారులు. జీ అవార్డ్స్–2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ" తెలంగాణలో పోలీసులు నూటికి నూరుశాతం శాంతిభద్రతలు కాపాడుతున్నారు తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడి ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోంది దేశ సరిహద్దుల్లోని సైనికుల్లా రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షిస్తున్నారు.పోలీస్ ఉద్యోగం కత్తిమీద సాము లాంటిది విధి నిర్వహణలో పోలీసులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు కాబట్టే మనం ప్రశాంతంగా ఉండగలుగుతున్నాం . ప్రజా ప్రభుత్వంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా అందిస్తున్నాం.విధి నిర్వహణలో మరణించిన ఐపీఎస్ ల కుటుంబాలకు రూ.2 కోట్లు . అడిషనల్ ఎస్పీ, ఎస్పీ ల కుటుంబాలకు రూ. కోటిన్నర అందిస్తున్నాం. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలను ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వంలో చర్యలు తీసుకున్నాం . పోలీస్ పిల్లల భవిష్యత్ కోసం 50 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించుకున్నాం. వారికి మంచి భవిష్యత్ ను అందించే బాధ్యత మాది.డ్రగ్స్ నియంత్రణకు యాంటీ నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నాం.మారుతున్న కాలంతో పాటు నేరగాళ్లు కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణకు ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేశాం. నేరం జరిగినప్పుడే కాదు.. నేరం జరగకుండా నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి

## సహకరించాల్సిన సమయంలో
# సంఘర్షణ వద్దు

హైదరాబాద్(జనంసాక్షి):ఖజానా అంతంతమాత్రంగానే ఉన్నా..ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని, అందుకు ఉద్యోగులు సమరం చేస్తారా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా? మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా.. సమస్య ఉంటే చర్చించుకుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దన్నారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాం లో సమయానికి జీతాలు రాకున్న నోరు విప్పలేదు.. ఇప్పుడు వాళ్ల అడగకముందే జీతాలు ఇస్తోన్న సమరం చేస్తామంటున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కొన్ని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని.. రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దని సూచించారు. రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిన స్థితిలో ఉందని.. ఒక్కరూపాయి కూడా అప్పు పుట్టడం లేదని.. బ్యాంకులకు వెళితే దొంగలను చూసినట్లు– చూస్తున్నారని అన్నారు. అణాపైసా చిక్కడం లేదని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని చెప్పినా ఎవరూ నమ్మడం లేదన్నారు. కనీసం గ్రామాల్లో రోడ్లు వేయాలనే పరిస్థితి నెలకొందని.. స్వీయ నియంత్రణ మాత్రమే దీనికి పరిష్కారమని తెలిపారు. సరిహద్దుల్లో సైనికుల్లా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి కాబట్టే.. తెలంగాణ రాష్ట్రం ప్రపంచస్థాయి పెట్టు–బడులను ఆకర్షించగలుగుతోందన్నారు.

# ప్రపంచం గర్వపడేలా మిస్‌వరల్డ్‌పోటీలు

**హైదరాబాద్,మే5(జనంసాక్షి)::**మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్టు లేకుండా వారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రపంచస్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు– చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అన్నారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3000 మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. వివిధ దేశాల నుంచి పోటీలకు వచ్చే వారిని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలని, పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అధికారులు అంతా సమర్థంగా తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, సిటీ– పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మే 10 నుంచి 31వ తేదీ వరకు వరుసగా జరిగే కార్యక్రమాల షెడ్యూలుకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు– చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవం నుంచి 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని చార్మినార్, లాడ్ బజార్‌తో పాటు– తెలంగాణ తల్లి, సెక్రెటేరియట్ తోపాటు– రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్న నేపథ్యంలో అవసరమైన రవాణా, వసతులు కల్పించాలన్నారు. అక్కడ భద్రత కట్టు–దిట్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనుకోని అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ ప్రణాళికలను అధికారులు రూపొందించుకోవాలని ఆదేశించారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమిఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు– చేయాలన్నారు. హైదరాబాద్ లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా తగిన ముందస్తు ఏర్పాట్లు– చేసుకోవాలని, ఈదురు గాలులు, వర్షాలు వచ్చినా గ్రేటర్ సిటీ– పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీతో పాటు– హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిస్ వరల్డ్ కు వచ్చే విదేశీ అతిథులు బస చేసే హోటళ్లతో పాటు– గచ్చిబౌలి స్టేడియం, చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రెటేరియట్ పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు– వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరపున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలని సూచించారు.

## తాగునీటి కోసం 10 టీఎంసీలు ఇవ్వండి

పాల్గొన్నారు. జులై నెలాఖరు వరకు తమకు శ్రీశైలం, సాగర్ నుంచి 16 టీఎంసీలు కావాలని తెలంగాణ, మే నెలాఖరు వరకు సాగర్ కుడికాల్వ నుంచి తమకు పది టీఎంసీలు కావాలని ఏపీ ఇప్పటికే బోర్డుకు నివేదించాయి. జులై నెలాఖరు వరకు 88 రోజుల తాగునీటి అవసరాల కోసం తమకు 10.26 టీఎంసీలు కావాలని సమావేశంలో తెలంగాణ ఈఎన్సీ కోరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా తాగునీటి అవసరాల కోసం కల్వకుర్తి ఎత్తిపోతల నుంచి 300 క్యూసెక్కుల చొప్పున, హైదరాబాద్, నల్గొండ అవసరాల కోసం ఏఎమ్మార్పీ నుంచి 750 క్యూసెక్కుల చొప్పున, ఖమ్మం అవసరాల కోసం 300 క్యూసెక్కుల చొప్పున సాగర్ నుంచి ఇవ్వాలని వివరాలు సమర్పించారు.

## రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా
# జి. చంద్రశేఖర్‌రెడ్డి
### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా జి. చంద్రశేఖర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# తెలంగాణలో పలుచోట్ల స్వల్ప భూప్రకంపనలు

**– కరీంనగర్, సిరిసిల్ల, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో కంపించిన భూమి**
**– భయందోళనలక గురైన ప్రజలు**

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణలోని పలు జిల్లాల్లో భూమి స్వల్పంగా కంపించింది. కరీంనగర్, సిరిసిల్ల, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. కరీంనగర్ జిల్లాలోని గంగాధర, చొప్పదండి, రామడుగు, కమ్మర్‌పల్లి, మోర్తాడ్ తదితర మండలాల్లో భూమి 2 సెకన్లపాటు కంపించింది.మరోవైపు నిర్మల్ జిల్లాలోనూ భూ ప్రకంపనలు సంభవించాయి. కడెం, జన్నారం, ఖానాపూర్, లక్ష్మణ్‌చాందా మండలాల్లో 2 నుంచి 5 సెకన్లపాటు భూమి కంపించింది. భూకంప లేఖినిపై దీని తీవ్రత 3.8గా నమోదైంది. దీంతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.

# ఈడీ తీరు మారదా?

లాండ రింగ్ కేసులో నిందితుడి బెయిల్ పిటిషన్‌పై విచారణలో భాగంగా ఈ విధంగా స్పందించింది. రూ.40 కోట్లు సంపాదించారని ఆరోపణలు చేసి, సదరు వ్యక్తికి ఏ కంపెనీతో సంబంధం ఉందో చెప్పలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇదే కేసులో ఇటీవల జరిగిన విచారణలో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. "దర్యాప్తు శాశ్వతంగా కొనసాగుతుంది. మూడు ఛార్జిషీట్లు దాఖలయ్యాయి. మీరు నిందితుడిని కస్టడీలో ఉంచి శిక్షిస్తున్నారు. విచారణ ప్రక్రియనే శిక్షగా మార్చారు" అని పేర్కొంది. ఛత్తీస్‌గఢ్ మద్యం కుంభకోణంతో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని ఆరోపణలు ఉన్నాయి. మద్యం సిండికేట్‌కు రూ.రెండువేల కోట్ల మేర లబ్ధి చేకూరిందని ఈడీ గతంలో పేర్కొంది. దర్యాప్తులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో పాటు వ్యాపారవేత్తలను అరెస్టు చేసింది. ఇటీవల ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేశ్ భగేల్ కుమారుడు చైతన్య నివాసంలో సోదాలు నిర్వహించింది. దీనిపై అప్పట్లో భగేల్ కార్యాలయం స్పందించింది. 'ఏడు సంవత్సరాలు నడిచిన తప్పుడు కేసును కోర్టు కొట్టివేసింది. కానీ ఇప్పుడు ఈడీ అతిథులు వచ్చి భగేల్ నివాసంలో తనిఖీలు చేశారు" అని మండిపడింది.

## తెలంగాణలో పుణ్యక్షేత్రాలను జాతీయ రహదారులతో
# అనుసంధానిస్తాం

ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపుర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు– తెలిపారు. జగిత్యాల– కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పుర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ–మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల–కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించు కోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సీటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు– ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలీ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం. తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే మేం అభివృద్ధి చేస్తాం అని గడ్కరీ హామీ ఇచ్చారు. మీ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది. తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యూనికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్‌ఎస్‌ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు– కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ,

# కొనసాగుతున్న 'జల' దిగ్బంధం

తొలి చర్యగా నిపుణులు చెబుతున్నారు.గత గురువారం నుంచి ఒక రిజర్వాయర్‌లో బురదను తొలగించేందుకు ఫ్లషింగ్ ప్రక్రియను మొదలుపెట్టింది. దాదాపు మూడు రోజులపాటు ఇది కొనసాగింది. ఈ పనులను ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌హెచ్‌పీసీ చూసుకొంటోంది. కాకపోతే పాక్‌కు ఇప్పటికిప్పుడు నీటి సరఫరా పూర్తిగా నిలిపివేయడం సాధ్యం కాకపోయినా.. భవిష్యత్తులో మాత్రం సమస్యలు ఎదురుకావచ్చని నిపుణులు చెబుతున్నారు. సింధు జలాల ఒప్పందం కిందకు వచ్చే నదులపై ఇలాంటివి దాదాపు అరడజను ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిల్లో నిల్వ సామర్థ్యం పెంచితే మాత్రం పాక్‌కు నీటి కరవు తప్పదు. సలాల డ్యామ్‌ను 1987లో .. బాగ్లిహార్‌ను 2009లో ప్రారంభించారు.ఈ డ్యామ్‌లపై మొదలైన పనుల గురించి, ప్రభుత్వం లేదా ఎన్‌హెచ్‌పీసీ స్పందించడం లేదు. ఇక బురదను, నీటిని బయటకు పంపే ఫ్లషింగ్ ప్రక్రియ కారణంగా విద్యుత్తును మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేసే అవకాశంతో పాటు.. టర్బైన్ దెబ్బతినకుండా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇక సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో.. పాక్‌కు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం భారత్‌కు లేదు. మన ప్రాజెక్టుల్లో ఇష్టం వచ్చిన మార్పులు చేసుకోవచ్చని సెంట్రల్ వాటర్ కమిషన్ మాజీ అధిపతి కుష్వీందర్ వోహ్రా పేర్కొన్నారు.ఇక ఈ ఒప్పందాన్ని భారత్ నిలిపివేస్తే.. ఎదుర్కొనేందుకు పాక్ వద్ద పరిమిత ఆప్షన్లు మాత్రమే ఉన్నాయి. ఈ ఒప్పందానికి మధ్యవర్తి అయిన ప్రపంచ బ్యాంక్ వద్దకు వెళ్లడం తప్ప మిగిలిన వాటివల్ల దానికి పెద్దగా ప్రయోజనం లేదు.

# ఆర్టీసీ సమ్మె యధాతథం

దీంతో బస్ భవన్ వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. మరోవైపు సమ్మె యధా విధిగా కొనసాగుతోందని ఆర్టీసీ జేఏసీ ఈ సందర్భంగా ప్రకటించింది. సమ్మె నేపథ్యంలో తమతో చర్చలకు ఆర్టీసీ యాజమాన్యం పిలవకపోవడంపై జేఏసీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అర్థరాత్రి నుంచి బస్సులు ఎక్కడివక్కడ నిలిచిపోతాయని చెప్పారు. తమ సమ్మెకు సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. మే 7వ తేదీ నుంచి తాము తలపెట్టిన సమ్మె యధా విధిగా కొనసాగుతుందని జేఏసీ నేతలు స్పష్టం చేశారు. కార్మికుల కవాతు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. ఆదివారం ఆర్టీసీ కార్మిక నేతలతో సమావేశమయ్యారు. సమ్మెను ఉప సంహరించుకోవాలని వారికి ఆయన సూచించారు. ఆర్టీసీ సంస్థ ఇప్పుడే లాభాల బాట పడుతోందని వారికి వివరించారు. అంతేకాకుండా.. రేవంత్ రెడ్డి సర్కార్ కొలువు తీరిన అనంతరం ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం చేపట్టిన వివరాలను వారికి ఆయన సోదాహరణగా వివరించారు. అయితే ఆర్టీసీ జేఏసీ నేతలు మాత్రం తమ సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోమని స్పష్టం చేశారు. ఆ క్రమంలో ఆర్టీసీ కార్మికులు సోమవారం కవాతు నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ ముఖ్య కార్యాలయం బస్ భవన్‌ను వారు ముట్టడించారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి. మే 7వ తేదీ నుంచి తాము సమ్మెకు వెళ్తున్నట్లు– తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి

అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామ ర్శించిన అనంతరం హరీశ్‌రావు విరీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అందాల పోటీలపై పోటీపడి సవిరీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతున్నల గుండె కోత వినిపించడం లేదా? అని ప్రశ్నించారు.సాగునీళ్లు అందించడంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కొనుగోలుచేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదని.. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యపు రాశులే సాక్ష్యంగా, కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు అని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల విరీదకు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీళు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేయడంలో విఫలమైందన్నారు

# భారత్ ప్రతీకార చర్యలకు పాల్పడితే ఎదురుదాడి చేస్తాం

బదులిస్తామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. భారత్ నుంచి ఏదైనా దాడి జరిగిన వెంటనే తమ సైన్యం చురుగ్గా ప్రతిస్పందిస్తుందని మునీర్ వ్యాఖ్యానించారు. తాము ప్రాంతీయ శాంతికి కట్టుబడి ఉన్నప్పటికీ..జాతీయ ప్రయోజనాలను, దేశ ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవడానికి తమ సైనికులు సిద్ధంగా ఉన్నారన్నారు. అయితే.. పహల్గాం దాడికి వారం రోజుల ముందు మునీర్ పాకిస్థాన్‌లో చేసిన కశ్మీర్‌పై చేసిన ప్రసంగమే కారణమై ఉండొచ్చని భారత నిఘా వర్గాలు అనుమానం వ్యక్తం చేశాయి. ఓవర్సీస్ పాకిస్థాన్ కన్వెన్షన్‌లో ఆయన మాట్లాడుతూ.. 'మన ఉద్దేశం స్పష్టం. కశ్మీర్ గతంలోనూ మన జీవనాడిలా ఉండేది. భవిష్యత్తులోనూ ఉంటుంది. దానిని మనం ఎప్పటికీ మరిచిపోలేం. మన కశ్మీరీ సోదరుల పోరాటంలో.. వారిని ఒంటరిగా వదిలేయం. మన జీవితంలోని ప్రతి అంశంలోనూ హిందువుల కంటే భిన్నమని భావించిన మన పూర్వీకుల ఆలోచనలను అప్పుడే వారు గుర్తుంచుకుంటారు. మన మతాలు, సంప్రదాయాలు, ఆలోచనలు, ఆకాంక్షలు భిన్నమైనవన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org
మంగళవారం 06 మే 2025

# జూన్ 16 వరకు రైతుల వద్దకే శాస్త్రవేత్తలు

**రైతు వేదికల్లో అవగాహన సదస్సులు**

**నకిలీ విత్తనాలు, కల్తీ రసాయనిక మందులపై అవగాహన**

**మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి.కల్పన**

**మంచిర్యాల ప్రతినిధి, మే 5 (జనంసాక్షి)**

: ఆధునిక వ్యవసాయ శాస్త్ర పరిజ్ఞానం రైతులందరికీ ఆశించిన స్థాయిలో అందడం లేదని గుర్తించిన వ్యవసాయ శాఖ, రైతుల వద్దకే శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం పేరుతో మే 5 నుంచి జూన్ 16 వరకు, ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రతి గ్రామంలో రైతు వేదికలు లేదా గ్రామ పంచాయతీ ఆఫీసు లలో మొదటిసారిగా ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి.కల్పన పేర్కొన్నారు.వర్షాకాలం వ్యవసాయ సాగుకు అన్నదాతలను సమాయత్తం చేసేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, అన్నదాతలకు సాగు విషయాలపై అవగాహన కల్పించనుందని, ఇందుకు గాను, ఆచార్య జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలను రైతుల వద్దకే తీసుకురానుందని అన్నారు.

**మే 5 నుండి రైతుల వద్దకే శాస్త్రవేత్తలు :**

రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5 నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు. రైతు వేదికలు ఉపయోగించుకొని. మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గ కేంద్రాలతో పాటు అన్ని మండల కేంద్రాల్లో రైతులకు అవగాహన సదస్సులు కొనసాగుతాయని, ఇందుకు సంబంధించి మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేస్తోందని మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి కల్పన తెలిపారు .



**కల్తీ రసాయనాల, నకిలీ విత్తనాలపై అవగాహన**

రైతులు ప్రతి సారి నకిలీ విత్తనాల బారిన పడటంతో అవి మొలకెత్తక పోవడంతో వేసిన పంటలనే మళ్లీ మళ్లీ వేయడంతో రైతులపై భారం పడకుండా ఉండేందుకు వీలుగా అవగాహన కల్పిస్తామని తెలిపారు , అధిక దిగుబడులు సాధనకు మోతాదుకు మించి ఎరువులు వినియోగించడం, ఫలితంగా ఆర్థికంగా నష్టపోతుండటం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రైతుల నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతు చైతన్య కార్యక్రమాన్ని చేపడుతోంది. సీజన్ సమయంలో రైతుల వద్దకే శాస్త్రవేత్తలను పంపించి, సమస్యలకు ఎంత ఎరువులు వేయాలో వారు రైతులకు మార్గ నిర్దేశం చేసి పరిష్కార మార్గం చూపించడం జరుతుంది . రైతు వేదికల ద్వారా ప్రతి వారం శాస్త్రవేత్తలతో ముచ్చటించే కార్యక్రమాలు కొనసాగిస్తోంది. అయితే, దూర భారంతో చాలా వరకు రైతులు అక్కడికి వెళ్లేందుక – ఆసక్తి చూపడం లేదు. దీనిని గుర్తించిన వ్యవసాయ శాఖ, రైతుల వద్దకే శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ప్రారంభిస్తున్నామని తెలిపారు.

**రైతు ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్**

మంచిర్యాల జిల్లాలో ఈ నెల 5 నుండి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రాజెక్ట్ ప్రారంభం కాబోతుంది. ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లగానే ప్రతి రైతుకు ఒక నెంబర్ తో విశిష్ట సంఖ్యని కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర. సహకారంతో

ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుంది. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేస్తారు. పిఎం కిసాన్
లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు
ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రిలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది –కావున రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్ కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి సోమవారం 5/5/25 నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా జిల్లా వ్యవసాయ అధికారి జి. కల్పన తెలిపారు.

# ఉత్సాహంగా వేసవి క్రీడా పోటీలు



**హైదరాబాద్ మే 05(జనంసాక్షి)**

జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా పోటీలలో ఔస్త్రాహిక క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సంవత్సరం వేసవి క్రీడా పోటీలు ఏప్రిల్ 25 నుండి ప్రారంభం కాగా వివిధ స్పోర్ట్స్ లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. జి హెచ్ ఎం సి 915 కేంద్రాలలో 44 స్పోర్ట్ ఈవెంట్ లలో శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది ఈ శిబిరాల్లో క్రీడా క్విజ్ లు క్రికెట్ వాలి బాల్ బ్యాట్మెంట్, జూడో, కరాటే, సాంప్రదాయ
క్రీడల తో పాటు ఆసక్తి ఉన్న నవీన క్రీడల పట్ల కూడా శిక్షణ యిచ్చి నిష్ణాతులుగా తయారు చేస్తారు అందు కోసం ప్రత్యేకంగా కోచ్ లను నియమించి పిల్లలను జిల్లా రాష్ట్ర స్థాయి పోటీల్లో నే కాకుండా జాతీయ ,అంతర్జాతీయ పోటీల్లో పాల్గినేవిధనగా క్రీడా కారులను తయారు చేస్తారు. ప్రతి ఏటా నిర్వహించే క్రీడా పోటీలలో శిక్షణ పొందిన వారే కొందరు జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశం గర్వపడే విధంగా కృషి చేశారు....




# బంగారు తల్లులు

మన తెలంగాణ గుండె సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఇప్పుడు ఆడపిల్లలకు భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో పనిచేసే అవకాశం ఇస్తుంది, ఇన్నేళ్ళు కేవలం సర్ఫేస్ పనులకు మాత్రమే అంకితమైన ఆడబిడ్డలు ఇప్పుడు మగవారికి సమానంగా పని చేయనున్నారు, ఒక దశాబ్దం కింద కేవలం 2% ఆడవాళ్ళు మాత్రమే సింగరేణిలో పనిచేసేవారు ఇప్పుడు అది 6% కి చేరుకుంది, వివిధ శాఖల్లో ఆఫీసర్స్ నుండి జనరల్ మజ్దూర్ల వరకు అన్నిట్లోనూ ఆడపిల్లలు రాణిస్తున్నారు, మన ప్రియతమ సీఎండి బలరాం గారి చరిత్రాత్మిక ఆలోచనలో భాగంగా రెండు షిఫ్టు బెల్లంపల్లి మరి రామగుండంలోని గనులలో ఆడపిల్లలతో మాత్రమే నడపాలని దానికి తగ్గట్టు అన్ని సహాయక చర్యలు సేఫ్టీ పాటించాలని ఒక అద్భుతమైన నిర్ణయం తీసున్నారు .ఇది అందరికీ ఆదర్శం. 132 ఏండ్ల చరిత్ర లో మొదటిసారి ఒక మహిళ రెస్క్యూ ఆఫీసర్ గా అంబటి మౌనిక అనే 24 ఏండ్ల అమ్మాయి చరిత్ర సృష్టించింది తను తన సాటి సింగరేణి ఆడపిల్లలకు ఒక మంచి ఆదర్శం, ఒకప్పుడు గని లో పనిచేసే ఆడవాళ్ళు ఎదురుకున్న సమస్యలు నేటి మహిళలకు ఉండకుండా అన్ని చర్యలు తీసుకోవాలని యాజమాన్యం నిర్ణయించి%శీ%ది ఇది ఒక ఇంటర్నేషనల్ స్థాయిలో మైనింగ్ తరహా లో మన ప్రాంతం లో అమలు కావడం చాలా సంతోషం, తమ తండ్రులు బొగ్గు గని కార్మికులు ,సింగరేణి మీద వారి ప్రేమ తమకు ఆదర్శం అని మమ్మల్ని ఒక కుటుంబం అని నమ్మే ఇ తల్లి సింగరేణి కోసం పనిచేయడం చాలా ఆనందంగా ఉంటుందని కొందరు ఆడబిడ్డలు తమ అనుభవాలను తెలిపారు, ఇలాంటి మార్గదర్శకాలకు సింగరేణి కాలరీస్ ఒక అద్భుతమైన ప్రయత్నం చేస్తున్నారని అనడం అతిశయోక్తికాదు, ఒరిస్సా రాష్ట్రంలో కొత్త గనులు ప్రారంభించడం, కార్మికులకు ఒక తల్లి లాగా హెల్త్ ఇన్సూరెన్స్ మీద అన్లిమిటెడ్ వైద్య సేవలు ఫ్రీ చేయడం, ప్రతి ఒక్క గని సందర్శించడం కార్మికుల సమస్యలు తెలుసుకోవడం ఇవన్నీ ఒక సీఎండి చేయడం చాలా ఆదర్శం, మా బలరాముడు చల్లగా ఉండాలి అంటూ ఒక ముసలవ్వ దేవనలు ఇస్తుంది ఆయన వల్ల నాకు దవాఖాన పైసలు అడుతలేరు అనుకుంటూ... ఆల్ ది బెస్ట్ సర్,కీప్ అప్ ద గుడ్ వర్క్

**ఎండి మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషకులు**
**9951865223**

# కాళేశ్వరంలో ఏర్పాట్లు ముమ్మరం

**కాళేశ్వరం మే 05(జనంసాక్షి)**

సరస్వతి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు కాళేశ్వరం లో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం కాళేశ్వరంలో విఐపి ఘాట్, సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు, శాశ్వత మరియు తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మాణం, టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్లు ఏర్పాటు పనులను అధికారులతో కలిసి ఆయన పనులను పరిశీలించారు. ఈ నెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పనకు చేపట్టిన పనులు ఈ నెల 10 వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



రేపటి నుండి సరస్వతి తల్లి విగ్రహం ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. విఐపి ఘాట్ వద్ద తోరణ నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. సరస్వతీ ఘాట్, గోదావరి ఘాట్ నిర్మాణ పనులు జరుగుతు న్నాయని తెలిపారు. టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్లు ఏర్పాటు పనులు ప్రారంభించాలని స్పష్టం చేశారు. మంచి నీరు, భక్తులు బట్టలు మార్చు గదులు, గోదావరి హారతి పనులు టైం లో పూర్తి చేయాలని ఆదేశించారు. తాత్కాలిక రహదారి నిర్మాణం జరుగుతుందని, నీళ్లు, బుల్డోజర్ ద్వారా చదును చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,
ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, దేవాదాయ శాఖల ఇంజినీరింగ్ అధికా రులు, డిపిఒ వీరభద్రయ్య, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆర్టీసీ డిఎం ఇందు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, దేవాలయ ఈఓ మహేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర నిర్మాణాత్మక అభివృద్ధికి భాజపా కట్టుబడి ఉంది

**శేరిలింగంపల్లి, మే 05 (జనంసాక్షి)**

: తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకుంటున్న నిజమైన నిర్మాణాత్మక అభివృద్ధిని చేపట్టడానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిజాయితీగా కట్టుబడి ఉందని కేంద్ర భవన మరియు జాతీయ రహదారుల శాఖామంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధి ముంబై ప్రధాన రహదారి(ఎన్ హెచ్–65)పై బెల్ చౌరస్తా లో ఇటీవలే పనులను పూర్తి చేసుకున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి ని సోమవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి దామోదర రాజనర్సింహా కొండా సురేఖ తదితరులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిజమైన అభివృద్ధిని కొనసాగించడానికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఇప్పటికే వేలకోట్ల రూపాయలు కేటాయించి తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులను పునర్నిర్మించడం జరిగిందని, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సైతం వేలకోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక ప్రజా సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణ రాష్ట్రం సహా దేశంలోని కోట్ల మంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజలు నిలువు దోపిడికి గురయ్యారని, ఎంతో ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను దోచుకోవడానికి ప్రస్తుత ప్రభుత్వం కుట్రలు



పన్నుతుండడం వారి దిక్కుమాలిన తనానికి నిదర్శనం అన్నారు. గత పాలకులు చేసిన పాపానికి ప్రస్తుతం దేశవ్యాప్తంగా మత ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయని, జమ్మూ కాశ్మీర్ పెహల్గాం ఘటన సహా అనేక సంఘటనల ద్వారా రక్తమోడుతోందని, తప్పకుండా ఇలాంటి వాటిపై కేంద్రం తనదైన శైలిలో ప్రతిస్పందిస్తుందన్నారు. ఫ్లై ఓవర్ అందుబాటులోకి రావడంతో ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన ప్రయణానికి బాటలు పడడం జరిగిందని, పరిసర ప్రాంత ప్రజలకు ఇక నుండి ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకపోవచ్చని ఆయన భరోసాని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎంబీసీ చైర్మన్ జేరిపాటి జైపాల్, శేరిలింగంపల్లి కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, గంగాధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు ,మహిళలు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంస్థాగతంగా కాంగ్రెస్ ను పటిష్టం చేయాలి

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి.**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**పాలకుర్తి, మే 05(జనంసాక్షి)**




గ్రామ స్థాయి నుంచే కాంగ్రెస్ పార్టీని పటిష్ఠం చేయడం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం వరిస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, డాక్టర్ కడియం కావ్య పిలువునిచ్చారు. సోనువారం మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం కొమ్మూరి ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి అతిధులుగా ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, అమర్ అలీఖాన్, ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిలతో కలిసి ఎంపీ కావ్య ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృత స్థాయిలో ప్రజల్లో ప్రచారం చేయాల్సిన అవశ్యకత కార్యకర్తలపై ఉందన్నారు. ముఖ్యంగా సన్న బియ్యం పథకం దేశంలో ఏ రాష్ట్రం కూడా అమలు చేయడం లేదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న ప్రభుత్వం దేశంలో ఒక్క రేవంత్రెడ్డి ప్రభుత్వమేనని గుర్తు చేశారు. పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2029లో కేంద్రంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి రాహుల్ గాంధీ, మరోసారి రేవంత్రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టడం ఖాయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపని చేస్తే అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమన్నారు. హిందుత్వం మసుగులో రాష్ట్రంలో బీజేపీ చాపకింద నీరులా పారుతుందని, ఈ విషయం పై ప్రజలను చైతన్యం చేసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్రెడ్డి బీసీ కుల గణన చేపట్టి దేశంలో ఏకైక ముఖ్యమంత్రిగా ఘనత సాధించాడని ఆయన అన్నారు. దేశంలోనే ఓబీసీ కుల గణన జరగాలని రాహుల్ గాంధీ జీవిత లక్ష్యం అని అన్నాడని, మూడు నెలల్లో బీసీ కులగణన బిల్లును పార్లమెంట్ కు పంపించడం మంచి పరిణామమన్నారు. ఈ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదర్శంగా తీసుకొని దేశం మొత్తం బీసీ గణన చేస్తానని ప్రకటించాడని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్న ఒప్పుకోకపోయిన రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ చిత్త శుద్ధితో ఉందన్నారు. ఎమ్మెల్సీ అమర్ రాష్ట్రంలో పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని పక్కకు పెట్టి అవినీతికి పాల్పడిందని ఆరోపించారు,
అభివృద్ధిలేక ప్రజలు అనేక రకాలుగా ఉబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ముందంజలో ఉంచుతానని అన్నారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను మూడేళ్ల కాలంలో పూర్తి చేస్తానని అన్నారు. సమావేశంలో జనగాం, వరంగల్, మహబూబా బాద్ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, భరత్ చంద్రారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, రవళిరెడ్డి, బైకిని లింగం యాదవ్, పొట్ల నాగేశ్వరరావు, మేడి రవి చంద్ర, ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ చేరుకుంటున్న సుందరీమణులు

**ఘనంగా స్వాగతిస్తున్న తెలంగాణ ప్రభుత్వం**

**హైదరాబాద్,మే 05(జనంసాక్షి):**

మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన కంటెస్టెంట్స్ హైదరాబాద్ చేరుకుంటున్నారు. సోమవారం పోర్చుగల్, ఘనా, ఐర్లాండ్ దేశాలకు చెందిన ప్రతినిధులు శంషాబాద్ చేరుకున్నారు. వీరికి పూర్తి సంప్రదాయ లాంఛనాలతో పర్యాటక శాఖ స్వాగతం పలికింది. స్వాగత సత్కారాలతో పాటు–, భద్రత, వసతికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. పోర్చుగల్ కు చెందిన మారియా అమెలియా ఆంటోనియో, ఘనా నుంచి జుట్టా అమా పోకుహా అడ్డో, ఐర్లాండ్ కు చెందిన జాస్మిన్ జెర్హార్డ్ లు హైదరాబాద్ చేరుకున్నారు. ఇప్పటికే,మిస్ సౌత్ ఆఫ్రికా జోయల్మెజ్ జన్సెన్ వాన్ రెన్స్ బర్గ్ , మిస్ బ్రెజిల్ జెస్సికా స్కేన్డిర్రియుజ్య్ పెడ్రోసో, మిస్ వరల్డ్ సీఈవో, చైర్ పర్సన్ జూలియా ఈవెలిన్ మోర్లి, మిస్ కెనడా మిస్ ఎమ్మా డయన్నా క్యాథరీన్ మొర్రిసన్ లు ఇప్పటికే చేరుకున్నారు. ఈనెల 10న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగే ప్రారంభ కార్యక్రమంపై మిస్ వరల్డ్ చైర్ పర్సన్ జూలియా మోర్లీ సన్నాహక, సమన్వయ కార్యక్రమాలను ప్రభుత్వ అధికారులతో సవిరీక్ష నిర్వహిస్తారు.

## చెరువులో దూకి..యువతి మృతి

**పాపన్నపేట,మే 05(జనంసాక్షి):**



చెరువులో దూకి ఓ యువతి మృతి చెందింది.స్థానికులు తెలిపిన వివరాలు ..మల్లంపేట గ్రామానికి చెందిన చాకలి మల్లయ్య,శ్యామల చిన్న కూతురు ప్రియాంక(20)సోమవారం స్థానిక రెడ్ల చెరువు వద్దకు వెళ్లి నీటిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఈ విషయమై స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కు జనంసాక్షి వివరణ కోరగా..ఈ ఘటనకు సంబంధించి ఫిర్యాదు అందలేదని తెలిపారు.కాగా యువతి ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమా,ఇతర కారణాల తెలియాల్సి ఉంది.




# రుణం తీర్చుకోనిది

గత తెలంగాణ ప్రభుత్వం సెక్రటేరియట్ ప్రారంభోత్సవం సందర్భంగా కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలోని 3400 మంది కాంట్రాక్టు జూనియర్ల అధ్యాపకులను డిగ్రీ కళాశాలలో అధ్యాపకులను పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులను జీవో నంబర్ 16 ద్వారా క్రమబద్ధీకరించి నేటి తారీకు మే 4కు రెండు సంవత్సరాలు పూర్తి అయింది 22 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో ప్రారంభంలో కేవలం 4000 రూపాయలతో నాలుగు నెలలు కొన్ని సంవత్సరాల తర్వాత కాంట్రాక్టు యూనియన్లు పోరాటం చేసి దాన్ని ఆరు నెలలు గాను ను తర్వాత క్రమంలో ఎనిమిది నెలలు గాను చేశారు తర్వాత మరింత పోరాటాల తర్వాత 12 నెలలు జీతం ఇవ్వడం జరిగింది అయితే ప్రతి సంవత్సరం ఇంటర్ ఫలితాలలో డిస్టిక్ యావరేజ్ పేరుతో కాంట్రాక్టు ఉద్యోగుల మెడలో కత్తి వేలాడే ది ఇక వేతనం సరే కొన్ని సందర్భాల్లో 10 నెలలకు ఒకసారి వచ్చేది ఎప్పుడు కూడా నెల నెల జీతం వచ్చేది కాదు జీతం రాక పస్తులుండి అప్పులు చేసే పరిస్థితి కూడా వచ్చింది ప్రభుత్వ ప్రిన్సిపాల్ లు జూనియర్ లెక్చరర్లు రెండవ శ్రేణి పౌరులుగా చూసిన సందర్భాలు కోకోలలు ఇది అందరిని ఉద్దేశించి కాదు కాంట్రాక్ట్ అంటే పెళ్లి సంబంధాలు కూడా కుదురేవి కావు అయితే తెలంగాణ ప్రభుత్వం మంత్రులకు ఎమ్మెల్యేలకు ప్రజా ప్రతినిధులకు లేని కాంట్రాక్టు ఉద్యోగులకు ఎందుకు అంటూ కేసిఆర్ అనేక సభల్లో చెప్పడం జరిగింది. అయితే మొదటి విడతలో క్రమబద్ధీకరణ జరగలేదు రెండవ విడతలో 2023 మే 4న క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీనితో కాంట్రాక్టు ఉద్యోగాల్లో హర్షం వ్యక్తం చేయడం జరిగింది అయితే కొన్ని వర్గాలు నిరుద్యోగులను రెచ్చగొట్టి కాంట్రాక్టు ఉద్యోగులపై హైకోర్టు సుప్రీంకోర్టులో కేసులు కూడా వేయించడం జరిగింది. వాటిని రెగ్యులర్ కాబడిన కాంట్రాక్టు ఉద్యోగ సంఘాలు కోర్టులో సవాల్ చేస్తున్నాయి ఇక్కడ మరొక విషయం గత 20 సంవత్సరాలుగా పనిచేస్తూ ఒకటి రెండు సంవత్సరాల్లో పదవి విరమణ చేస్తున్న వారు కూడా ఉన్నారు. వారి గత పదవీకాలం అసలు పరిగణలో కూడా తీసుకోలేదు ఆయన రెగ్యులర్ కాబడిన ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం కూడా చేయలేదు అనేక పర్యవసానాల మధ్య చారిత్రక నిర్ణయం వెలబడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మనం రాజకీయాలకతీతంగా రెగ్యులరైజేషన్ చేసిన కేసీఆర్ ను స్మరించుట భావ్యం,మా మా క్రమబద్ధీకరణ కు కృషిచేసిన అప్పటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు మరియు ప్రస్తుత ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీ వినోద్ కుమార్ మరియు ఎమ్మెల్సీ అలిగి బేల్లి నర్సారెడ్డి ఇతర ఎమ్మెల్సీలు అందరికీ పేరుపేరునా జీవితాంతం ధన్యులమై ఉంటాం అంతేకాకుండా మూడు కాంట్రాక్ట్ యూనియన్ నాయకులు కొప్పిరి శెట్టి సురేష్, కనక చంద్రం, గాదె వెంకన్నలు వారి వారి మార్గాల్లో క్రమబద్ధీకరణకు నిరంతరం కృషి చేసి నేడు కూడా వారి సంక్షేమం కోసం పాటుపడుతున్నారు ప్రపంచ బ్యాంకు షరతులు లోబడి ప్రపంచీకరణ ప్రైవేటీకరణ పేరుతో ప్రవేశపెట్టిన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో ఉద్యోగాలు లేక తప్పనిసరి పరిస్థితుల్లో చేరుతున్నారు రాజ్యాంగం నిర్దేశించిన సమాన పనికి సమాన వేతనం నిర్దేశిక నియమ సూత్రాన్ని అనుసరించి భవిష్యత్తులో ఈ వ్యవస్థలు తొలగించి అందరినీ నేరుగా ఎంపిక చేసే ప్రక్రియను కొనసాగించాలి ఇప్పటివరకు ఏ కారణాల చేతనైనా క్రమబద్ధీకరించాయి వారిని కూడా మానవతా దృక్పథంతో ఆలోచించాలి ప్రభుత్వాలు బారిన ప్రభుత్వ ఆలోచనలు అమలు చేసేది ఉద్యోగులే మేము ఎప్పుడూ మేలు చేసిన వారిని మర్చిపోము పేద మదుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి మా వంతు సహకారాన్ని ఎప్పుడూ అందిస్తాం ఒక్కసారి గత జీవితాన్ని మీ పత్రిక ద్వారా పంచుకునే అవకాశాన్ని కల్పించినందుకు సదా కృతజ్ఞతలు

**శేషారావు వైద్య, 9440408080, కామారెడ్డి**

# కర్రె గుట్టలు ఈ దేశ భూభాగం కాదా!





కర్రె గుట్టలపై జాతీయ జెండాను భారత సైన్యం ఎగరవేసిన ఫోటోలు బయటికి వచ్చాయి. శత్రు సైన్యంను ఎదిరించి విజయం సాధించినట్లు ఆనందోత్సవాలు జరుపుకున్నట్లు ఆ ఫోటోల సారాంశం. వరంగల్ చివరి నుంచి చత్తీస్గడ్ వరకూ విస్తరించి ఉన్న కర్రె గుట్టలు నేడు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అంతిమ యుద్ధానికి కేంద్రమయ్యాయి.

కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామన్న మావోయిస్టులకి కేంద్ర పాలకుల నుంచి ఎలాంటి సానుకూల సంకేతాలు రావడం లేదు. మావోయి స్టులు ఎంచుకున్న మార్గం భిన్నమైనప్పటికీ రాజ్యాంగ పరిధిలో చర్చలు జరిపేందుకు అనుకూలమైన, సానుకూల వాతావరణం కల్పించాలని కోరడంలో ప్రజాస్వామ్య ఆకాంక్ష ఉంది. నేడు మధ్య భారతంలో మావోయిస్టుల ఏరివేత పేరిట నరమేధం కొనసాగుతోంది. ఆదివాసీ జాతి హననానికి ప్రభుత్వాలు పూనుకోవడం ఇక్కడ పెను విషాదం.

ఏడాది కాలంలోనే మావోయిస్టుల ఏరివేత పూర్తవుతుందని సాక్షాత్తు కేంద్ర హోం మంత్రి అమిత్ షా తేదీని సైతం ప్రకటించారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పాలన చేస్తున్న ప్రభువులు ఆ రాజ్యాంగాన్ని కాలదన్ని ప్రకటనలు చేస్తున్నారు. అధికారం శాశ్వతమైనట్లు హుంకరింపులు, గాండ్రింపులున్నాయి. మావోయిస్టులు నేరం చేస్తే వారిని శిక్షించడానికి కోర్టులు, చట్టాలు ఉన్నాయి. కానీ, పాలకులే చట్టాల్ని చేతుల్లోకి తీసుకొని నరమేధానికి పాల్పడుతున్నారు. తామే శాశ్వతమని విర్రవీగిన హిట్లర్, ముస్సోలిని లాంటి ఫాసిస్ట్ శక్తులు చరిత్ర కాలగర్భంలో కలిసిపోయారన్న సంగతిని మర్చిపోకూడదు.

ప్రభుత్వం మోహరింపజేసిన బలగాలు అమాయక ఆదివాసీలపై విశ్రంకలత్వంగా దాడులు చేస్తున్నాయి. మానసిక, శారీరక హింసతో పాటు హత్యలు చేస్తూ మావోయిస్టు ముద్రలేస్తున్నారు. రాక్షసత్వానికి మారుపేరుగా నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే అనేక అమానవీయ ఘటనలు బయటకొస్తున్నాయి. వెలుగులోకి రాని ఘటనలెన్నో ఉన్నాయి. అత్యంత క్రూరమైన హత్యలు, హత్యాచారాలు ఏ ప్రగతి కోసమో పాలకులే సమాధానం చెప్పాల్సి ఉంది. దేశంలో వేర్పాటువాద, తీవ్రవాద శక్తులతో శాంతి చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకున్న ఘటనలు కండ్లమందున్నాయి. అయినా, వాటిని ప్రస్తుత పాలకవర్గం పట్టించుకోవడం లేదు. పాలకవర్గ లక్ష్యాలను సాధించేందుకు సహజ వనరులను, సంపదను కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గానికి కట్టబెట్టేందుకు పాలకుల సిద్ధమయ్యారు.

అందులో భాగంగానే ఆ ప్రాంతాల్లో ప్రధాన ఆటంకంగా ఉన్న మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరుతో ఏరివేసేందుకు చర్యలు చేపట్టింది. ప్రశ్నించే గొంతుకలను, భిన్నాభిప్రాయాలు కలిగిన శక్తులను భౌతికంగా నిర్మూలిస్తుంది ఈ ఫాసిస్ట్ ప్రభుత్వం. నేరస్తులే పాలకులుగా మారితే పరిపాలన ఎట్లుంటదో, ఫాసిస్ట్ రూపం ఎలా తీసుకుంటుందో ప్రస్తుతం పరిపాలన అందుకు నిలువుటద్దం. ఇప్పటికే 500 మంది పైగా ఎన్కౌంటర్ల పేరుతో హత్యలకు పాల్పడ్డారు. అందులో ముప్పావొంతు ఆదివాసి బిడ్డలు ప్రాణాలొదిలారు.

ఈ పరిస్థితుల నేపథ్యంలో పలు దపాలుగా మావోయిస్టు పార్టీ లేఖలు విడుదల చేసింది. చర్చలకు సానుకూలమైన వాతావరణం కల్పిస్తే చర్చలకు సిద్ధమని ప్రకటించడం స్వాగతించవలసిన అంశం. కానీ ప్రభుత్వ ధోరణి అందుకు భిన్నంగా కనిపిస్తుంది. తన ఫాసిస్టు విధానాన్ని కొనసాగిస్తుంది. చర్చలకు సిద్ధం కాకపోగా కర్రె గుట్టలపైకి వేలాది మంది సైన్యాన్ని పంపించి భయానక వాతావరణాన్ని కల్పించింది. వ్యక్తి స్వేచ్ఛను, జీవించే హక్కులు కాలరాస్తూ ప్రజాస్వామ్య వాతావరణాన్ని కాదని యుద్ధ వాతావరణం సృష్టిస్తుంది.

భారత దేశ బార్డర్లో యుద్ధం చేసే సైన్యాన్ని భారత పౌరులపై ప్రయోగించడం ఇది ఏ యుద్ధ నీతి? కర్రె గుట్టలను ఆక్రమించి జాతీయ జెండాను ఎగురవేసి పైశాచిక ఆనందాన్ని పొందడం దేనికి సంకేతం! ఇది భారత భూభాగంలోని ప్రాంతం కాదా.. వేరే దేశ భూభాగంలోకి చొచ్చుకుపోయినట్లు, విజయం సాధించినట్లు క్రియేట్ చేయడం ఫాసిస్ట్ చర్యల్లో భాగమే. తక్షణమే భారత ప్రభుత్వం మావోయిస్టులతో బేషరత్తుగా చర్చలకు సిద్ధం కావాలి. ఆపరేషన్ కగార్ను, ఆదివాసి హననాన్ని వెంటనే నిలిపివేయాలి.



**మామిండ్ల రమేష్ రాజా**
రాష్ట్ర కార్యదర్శి, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్
78932 30218

## తెలిసి తెలియక దగా పడుతున్నవారెందరో!

ప్రపంచంలోనే తొలిసారిగా, 1962 మార్చి 15న నాటి అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెనడీ అమెరికా పార్లమెంటులో ప్రసంగిస్తూ వినియోగదారుల హక్కుల గురించి ప్రస్తావించారు. అనంతరం 1983 నుంచి ఏటా మార్చి 15వ తేదీని ప్రపంచ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవంగా జరపాలని లండన్కు చెందిన 'కన్స్యూమర్ ఇంటర్నేషనల్' సంస్థ నిశ్చయించింది. తమ అవసరాలను బట్టి ప్రతిఒక్కరూ మార్కెట్తో సంబంధం కలిగి ఉంటారు. కష్టపడి పనిచేసి చాలీచాలని జీతంతో ఇంట్లోకి కావల్సిన వస్తువులను కొంటారు. కానీ ప్రస్తుత సమాజంలో ప్రతిదీ కల్తీ, నాసిరకం వస్తువులు, తూకంలో మోసాలు, నకిలీ సరకుల అమ్మకాలు, ప్రకటనల హోరుతో మోసగించడం. వీటికి తోడు ఆన్లైన్ మోసాలు.. ఇలా లాభార్జనే లక్ష్యంగా వ్యాపారలావాదేవీలు జరుగుతున్నాయి. వీటి నుంచి ఎలా రక్షణ పొందాలి? ఎలాంటి మోసాలకు ఆస్కారం లేని వస్తు, సేవలను పొందడం కొనుగోలుదారుల హక్కు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా కొనుగోలుదారుల మేలుకొలుపు కోసమే ఈ కథనం.. ఈ రోజుల్లో 4జి, 5జి టెక్నాలజీ నడుస్తున్న తరుణం. మనం ఏం తినాలో, ఏం తాగాలో, ఏవి ధరించాలో, ఏ కంపెనీ సేవలు వినియోగించుకోవాలో అనేది సాంకేతిక పరిజ్ఞానం దిశానిర్దేశం చేస్తోంది. ఆలోచన మాట ద్వారా వినబడగానే దానికి సంబంధించిన ప్రకటనలు అరచేతిలో వైకుంఠంలా దర్శనమిస్తున్నాయి. కంటికి కనిపించి మనల్ని శాసిస్తున్నాయి. వాటి మాయలో పడి మనం డబ్బు పోగొట్టుకోకుండా వస్తు, సేవల విషయంలో సరైనవి పొందడం వినియోగదారుల హక్కు.వస్తు వినిమయ వ్యవస్థలో వినియోగదారుడే రారాజు. వస్తు సేవల్లో నాణ్యత కొరవడినా, నష్టపోయినా పరిహారాన్ని పొందవచ్చు. ఎలాంటి రుసుం లేకుండా వినియోగదారుల ఫోరంలో కేసు వేయవచ్చు. కొనే ప్రతి వస్తువులోనూ సేవా లోపం లేకుండా సరైన ధర, తూకం, నాణ్యత, స్వచ్ఛత కలిగినవి పొందే హక్కు వినియోగదారులకు ఉంది. దగా పడుతున్నవారెందరో! అయినప్పటికీ, సరైన అవగాహన కొరవడి చాలామంది వినియోగదారులు అసలు ఫిర్యాదులే చేయడం లేదు. మౌనంగానే కష్టనష్టాలను భరిస్తున్నారు. వీటిపై ఎవరైనా ప్రశ్నిస్తే, నిలదీస్తే తప్ప న్యాయం జరగడం లేదు.

చట్టబద్ధమైన రక్షణ పొందే హక్కు ఉన్నా, దాన్ని ఉపయోగించుకోవడం లేదు. వస్తుసేవల్లో నాణ్యత కొరవడినా, నష్టపోయినా.. ఆధారాలతో ఫిర్యాదుచేస్తే తగిన పరిహారం పొందవచ్చు.మనదేశంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణకు 1986లో రూపొందించిన చట్టం డిసెంబర్ 24, 1987 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. 2019 చట్టంతో దాన్ని మరింత పటిష్ట పరిచారు. కేంద్ర రక్షణ ప్రాధికార సంస్థ కూడా 2020లో ఏర్పాటైంది. వినియోగదారుల సౌలభ్యం కోసం వివిధ స్థాయిలో కమిషన్లు ఏర్పాట్లు చేశారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కమిషన్లు పని చేస్తున్నాయి

**విమలా రెడ్డి నాగోల్, హైదరాబాద్**



## రెండు దశాబ్దాల బానిస

బతుకులు
రేగులర్ ఆరాటం
తప్పలేదు పోరాటం
ఉద్యోగం ఉంటుందో
లేదో ఊగిసిలాట
ప్రతి సంత్సరం రినివల్
పరీక్ష ఫలితాలు
గతి తప్పితే ఉద్యోగం
హుష్ కాకి.. హక్కులు లేవు
ఉంటే కుక్కిన పెనుల ఉండు
ప్రపంచ బ్యాంకు కండిషన్లు
ప్రభుత్వం ఆర్థిక భారం తప్పించుకునే
ప్రయత్నాలు
2000 లో ప్రారంభం అయ్యి
కె.సి.ఆర్ ఇచ్చిన మాట
ప్రకారం 2023 మే 4
స్వప్నం ఫలించిన వేళ
అప్పుడే రెండు ఏళ్ళు పూర్తి
సహకరించిన కనకన్న, వెంకన్న
సురేష్ అన్న మీకు మా కుటుంబాలు
రుణం తీరదు అన్న
సహకరించిన ప్రతి ఒక్కరికి
లక్షల అక్షరాల హృదయాలు
నుంచి మీ అందరికి
ప్రేమతో గుండెల నిండా సలాం

**ఉమాశేషారావు వైద్య**
**9440408080**

# శాంతి చర్చలు ప్రజల ప్రజాస్వామిక హక్కు

మధ్య భారతంలో జనవరి 2024 నుంచి ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న ఉద్యమకారుల ఆదివాసీల హత్యాకాండకు వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామిక వాదులు, న్యాయవాదులు, న్యాయమూర్తులు, వైద్యులు, పత్రికా సంపాదలకులు అందరు శాంతి చర్చలు కొనసాగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్నారు. ఇందులో భాగంగానే మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధమని కాల్పుల విరమణ పాటిస్తానని నెల క్రితమే ప్రకటన చేసింది. కాని కేంద్ర ప్రభుత్వం స్పందించకుండానే నేటికి కూడా నరసంహారాన్ని ఎన్కౌంటర్ రూపంలో కొనసాగిస్తూ ఉన్నది. ఈ 16 నెలల కాలంలో 52 ఎన్కౌంటర్లలో 480 మందిని హత్య చేసిన స్థితి ఉన్నది. ప్రభుత్వానికి నక్సలైట్లకు మధ్య నిజమైన ఎన్కౌంటర్ అయితే ప్రజలు ప్రజాస్వామిక వాదులు చర్చల కోసం ప్రయత్నించేవాళ్ళే కాదు, కాని ఆపరేషన్ కగార్ పేరుతో లక్షలాది బలగాలతో వందలాది క్యాంపులను ఏర్పాటు చేసి ఆదివాసీలను, ఉద్యమకారులను ఎన్కౌంటర్ పేరుతో హత్య చేస్తున్నారు. ప్రజాస్వామిక దేశంలో ఒక బలమైన రాజ్యాంగం అమలు కావాల్సిన స్థితిలో ఇటువంటి హత్యాకాండలు ఉండకూడదు. ఈ ప్రజాస్వామిక దేశంలో ఒక బలమైన న్యాయవ్యవస్థ కూడా ఉన్నది. ఆ వ్యవస్థను గుర్తించకుండా ప్రభుత్వాలే నిర్మూలిస్తాం, హత్యలు చేస్తాం అని సాయుధ బలగాలతో ఆదివాసీల, ఉద్యమకారుల వేటను కొనసాగించడాన్ని హక్కుల సంఘాలుగా మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. నిన్ననే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కూడా చర్చలు ఉండవు, ఆయుధాలు విడిచి లొంగిపోతేనే చర్చలు అని ప్రకటన చేశారు. ఇది కూడా పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమైన ప్రకటన. ఎందుకంటే నిన్నటి వరకు మావోయిస్టులది హింసా రాజకీయాలని ప్రచారం చేసిన ప్రభుత్వాలు నేడు ఆ మావోయిస్టులే చర్చలకు సిద్ధం, కాల్పుల విరమణకు సిద్ధమని ప్రకటిస్తే చర్చలు జరపకుండా హత్యాకాండను కొనసాగించడం అంటేనే ప్రభుత్వాలే హింసను నమ్ముకొని పాలన చేస్తున్నాయి తప్ప మావోయిస్టులవి హింసారాజకీయాలు కావని మనకు అర్థం అవుతుంది. మధ్యభారతంలో ఉన్న కోట్లాది విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించడం కోసం ఆదివాసీ జాతినే హననం చేయడం, వారికి అండగా ఉన్న మావోయిస్టులను అంతమొందించడమే లక్ష్యంగా ఆపరేషన్ కగార్ అణచివేత కొనసాగుతుంది. 2005 సల్వాజుడుం నుంచి ఆదివాసీల వేట కొనసాగుతూ ఉన్నది. నేటికి సుమారు 16000లకు పైగా ఎన్కౌంటర్ హత్యాకాండ కొనసాగింది. ఇటువంటి హత్యలు ఉండవద్దనే 90వ దశకంలో ఎస్ఆర్ శంకరన్ నేతృత్వంలో పౌరస్పందన వేదిక ఏర్పడి 2004లో వైఎస్ఆర్ ప్రభుత్వంతో పీపుల్స్ వార్ పార్టీ చర్చలు జరిపి 6 నెలల శాంతి కాలాన్ని ప్రజలకు అందించింది. చర్చల ప్రక్రియ ఎప్పుడు ముందుకు వస్తుందంటే ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఎన్కౌంటర్ పేరతో హత్యాకాండ కొనసాగించిన చోట చర్చలు ఒక ప్రజాస్వామిక హక్కుగా ప్రజల డిమాండుగా ముందుకొస్తాయి. దాన్ని ప్రభుత్వాలు అమలు జరపాలి. అధికారం వచ్చిందని ప్రభుత్వాలు ఉద్యమకారులను ఆదివాసులను నిర్మూలిస్తానని ప్రకటించడం ఆ వైపుగా పారామిలిట్రీ సైనిక బలగాలను కొనసాగించడం పూర్తిగా చట్టవిరుద్ధం. ఎవరు నేరం చేసినా ఖచ్చితంగా చట్టబద్ధంగా న్యాయస్థానంలో శిక్షించాల్సిందే తప్ప అధికారం ఉంది, హత్యలు చేస్తాం, నిర్మూలిస్తాం అంటే ప్రజాస్వామ్యం కాని ప్రజలు కాని ఒప్పుకోరు. దీన్ని డబుల్ ఇంజన్ సర్కార్లు గుర్తుపెట్టుకోవాలి. ఒక వైపు మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధం అని నెల దాటుతున్నా చర్చలపై స్పందించకుండా ఇంకా కార్పొరేట్ల పోక్షాన ఉండి నరసంహారాన్ని కొనసాగించడంలో భాగంగా ఆపరేషన్ కగార్ను కొనసాగిస్తే అది ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ఇప్పటికైనా ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి మధ్యభారతంలో ఒక శాంతియుత వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. అది ప్రభుత్వాల బాధ్యతగా గుర్తించాలి. కార్పొరేట్ల కోసమే ప్రభుత్వాలైతే ప్రజల జీవించే హక్కు పట్ల మీకే బాధ్యత లేకపోతే, ఈ ప్రజాస్వామ్యం ఎందుకు, ఈ రాజ్యాంగం ఎందుకు. ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా పాలన చేస్తూ శాంతి చర్చలను ప్రారంభించాలని కార్పొరేట్లకు ఖనిజ సంపదను అందించడానికి మన సైనిక బలగాలను ఉపయోగించుకోవాలని తెలియజేస్తూనే శాంతి చర్చలను కొనసాగించాలని పౌరహక్కుల సంఘంగా భావిస్తున్నది.

ప్రజాస్వామ్యంలో రాజ్యంగం ద్వారా ప్రజలకు ప్రాథమిక హక్కులను హామీ పడ్డ ప్రభుత్వాలు ఆచరణలో ఏమీ లేకుండా చేస్తున్నాయి. చివరికి ఆర్టికల్ 21 జీవించే హక్కు కూడా ఎన్కౌంటర్ పేరుతో వేటాడబడుతున్నది. ఇప్పటికి రెండున్నర దశాబ్దాలలో 16 వేలకు పైగా ఎన్కౌంటర్ పేరుతో ప్రభుత్వాలు కాల్చి చంపాయి. ఏ ఎన్కౌంటర్ పై కూడా ఏ రాష్ట్రంలో కూడా సరియైన న్యాయవిచారణ జరగకుండానే కేసులు మూతబడిపోతున్నాయి. దీనితో ప్రభుత్వాలు యదేచ్ఛగా పోలీసు బలగాలతో




కాల్చి చంపించి ఎన్కౌంటర్గా ప్రకటిస్తున్నాయి. అందుకు అనేక మిలిట్రీ ఆపరేషన్ల పేర్లను సాకుగా వాడుతున్నాయి. కానీ ఇదే ఎన్కౌంటర్ హత్యాకాండకు వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1997లో కన్నాభిరాన్ ఆధ్వర్యంలో న్యాయస్థానంలో పోరాటం ప్రారంభించారు. దాని తీర్పులో భాగంగా 6 ఫిబ్రవరి 2009లో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విస్తృత ధర్మాసనం ఒక బలమైన తీర్పును ప్రకటించింది. ఆ తీర్పు వెలువడిన 6 నెలల కాలం అంటే ఆ తీర్పుపై సుప్రీం కోర్టు స్టే ఇచ్చేంత వరకు ఎన్కౌంటర్లు జరగలేదు.

ఆ తరువాత 2014లో పియుసిఎల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేస్లో 16 గైడ్లైన్స్లో ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు కూడా ఖరారు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తీర్పును వెనక్కి నెట్టేసింది. ఈ ఎన్కౌంటర్ల నేపథ్యంలోనే ఎన్టి రామారావు కాలంలో 1989లో ఆ ఏడాదే అత్యంత ఎక్కువ 275 ఎన్కౌంటర్ హత్యలు జరిగాయి. ఆ నేపథ్యంలోనే తెలంగాణలోని యువత ఎన్కౌంటర్ పేరుతో కాల్చి చంపబడుతున్న స్థితిలోనే ఎస్ఆర్ శంకరన్ రిటైర్డ్ ఐఎఎస్ ఆఫీసర్ చేసిన దశాబ్ధకాల కృషిలో భాగంగానే 2004లో వైఎస్ఆర్ ప్రభుత్వానికి పీపుల్స్ వార్ పార్టీకి మధ్య శాంతి చర్చలు జరిగాయి. కానీ ఆ చర్చల్లో కీలక భూమికను పోషించిన భూమి విషయం వచ్చేసరికి రెండవ దఫా చర్చల్లో పరిష్కరించుకుందామని మొదటి దఫా చర్చలను ముగించడం జరిగింది. రెండవ దఫా చర్చలేమో కానీ మళ్ళీ నల్లమల అంతా రక్తం ఏరులై పారి చర్చల వాతావరణమే లేకుండా పోయింది. నేటి పరిస్థితి కూడా రాజ్యమే ఆదివాసులను ఉద్యమకారులను నరసంహారం కొనసాగిస్తూ 15 నెలల కాలంలో 500మందికి పైగా హత్య చేసినప్పటికి ఎంతో మంది బుద్ధి జీవులు మేధావులు శాంతి చర్చల కోసం ప్రయత్నం చేస్తే హింసాకారులుగా ప్రభుత్వం ప్రచారం చేస్తున్న మావోయిస్టు పార్టీ ముందుకు వచ్చి చర్చలకు సిద్ధం అని ప్రకటించి నెల రోజులు గడుస్తున్నా స్పందించకుండా ఉంది. ప్రభుత్వాలే హింసను నమ్ముకొని గత రెండున్నర దశాబ్దాలుగా ప్రజలందరికి తెలిసే విధంగా పాలన చేస్తున్నాయన్నదే మధ్య భారతంలో కొనసాగిస్తున్న హత్యాకాండతో అర్థమవుతున్నది.

మొత్తంగా ప్రభుత్వాలు ఎవరినైనా చంపాలనుకుంటూ ఎన్కౌంటర్ ఆయుధాన్ని చాలా బలంగా ఉపయోగించుకుంటాయి. ఇప్పుడు 2024లో ప్రారంభమైన ఆపరేషన్ కగార్ ఒక ఏడాదిలోనే 350కి పైగా ఆదివాసీల హత్యలు, 45 ఎన్కౌంటర్లతో మేధావులను, ప్రజా సంఘాలను, ప్రతిపక్ష పార్టీలను ఆందోళను గురిచేయడం సహజమైన విషయం. దానికన్నా ముఖ్యంగా మధ్య భారతంలో ఒక బలమైన ఉద్యమాన్ని కొనసాగిస్తున్న మావోయిస్ట పార్టీ కూడా తన పేరుతో ఆదివాసీల నరసంహారాన్ని కొనసాగించడాన్ని చూడలేక, సహించలేక చర్చల ప్రక్రియలో తానే ముందుగా కాల్పుల విరమణ ప్రకటించి నెల రోజులుగా శాంతి కోసం ప్రయత్నిస్తున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ శాంతి ప్రక్రియపై ఎటువంటి స్పందన వెలువరించలేదు. ఈ స్థితిలోనే అఖిల భారత స్థాయిలో రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా శాంతి చర్చలపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో 26 ఏప్రిల్ 2025న తెలంగాణలోని ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ స్పష్టంగా ఆపరేషన్ కగార్ను ఆపాలని మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటించిన నేపథ్యంలో చర్చలు కూడా కొనసాగించాలని లక్షలాది జనం ముందు కెసిఆర్ ప్రకటించడం జరిగింది. అంతేకాక సుమారుగా అన్ని వామపక్ష పార్టీలు కూడా చర్చలకే సిద్ధమని తమ అభిప్రాయాన్ని ఒక పక్క ప్రకటిస్తూనే ఉన్నారు. అలా కాక కేంద్ర ప్రభుత్వం చత్తీస్ఘడ్ ప్రభుత్వం అంటే డబుల్ ఇంజన్ సర్కార్లు హత్యాకాండకే ప్రాధాన్యతనిస్తూ నెలకు జరుగుతున్న రెండు మూడు ఎన్కౌంటర్లలో 100ల కొద్ది ఆదివాసీలను చంపేసి ఎన్కౌంటర్గా ప్రకటిస్తున్నారు. నిన్నటి వరకు జరిగిన కర్రెగుట్ట ఎపిసోడ్లో సుమారు 15 వేల మూడు రాష్ట్రాల సాయుధ బలగాలు కర్రెగుట్టను చుట్టుముట్టాయిన ఒకటి రెండు రోజులలో కర్రెగుట్ట శవాల గుట్టగా మారుతుందని వీపరీతమైన ప్రచారం ప్రభుత్వం ద్వారా మీడియా చేయగలిగింది. ఇది నిజంగా ఒక ప్రజాస్వామ్య దేశంలో మనుషులన ఎన్కౌంటర్ పేరుతో వేటాడి హత్య చేయడమనేది సరియైనది కాదు. అది మన రాజ్యాంగం కూడా ఒప్పుకోదు. కానీ రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య విలువలను తొక్కేసి హత్యాకాండను కొనసాగిస్తానని ప్రకటించడమంటేనే కార్పొరేట్ల కోసం తన సొంత ప్రజలను కూడా శతృదేశ ప్రజలుగా చిత్రించి యుద్ధం చేస్తున్న బిజేపి ప్రభుత్వ హత్యాకాండను మనందరం ప్రశ్నించడంలో భాగంగా ప్రతిపక్ష పార్టీలు కూడా ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ఈ రోజు మావోయిస్టులను ఎన్కౌంటర్ పేరుతో చంపొచ్చు, రేపు ప్రతిపక్ష పార్టీ నేతలను కూడా ఎన్కౌంటర్ పేరుతో చంపవచ్చు.ఎన్కౌంటర్లకు పరిధులు, పరిమితులు ఉండవు. అందులో భాగంగానే దిశ అత్యాచార నిందితులకు కేస్-రీకన్స్ట్రక్షన్ పేరుతో క్షేత్రస్థాయికి తీసుకెళ్ళి కాల్చి చంపి ఎన్కౌంటర్గా ప్రకటించారు. ఆ నేపథ్యం నుంచే దేశంలోని బుద్ధి జీవులు ప్రజాస్వామిక వాదులు ప్రతిపక్ష పార్టీలు విశ్వ విద్యాలయ ప్రొఫెసర్లు, విద్యార్థులు చర్చలు జరపాలని ఆపరేషన్ కగార్ను ఆపివేయాలని పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారు. అందులో భాగంగానే నిన్న ఉస్మానియా యూనివర్సిటిలో కూడా విద్యార్థులు శాంతి చర్చల ప్రక్రియను కొనసాగించాలని, ఆపరేషన్ కగార్ను నిలిపివేయాలని నినదించారు. పౌరహక్కుల సంఘంగా మేము ఒక అడుగు ముందుకు వేసి ఇప్పటికే మధ్యభారతంలో 600 క్యాంపులతో 7 లక్షల పారా మిలిట్రీ బలగాలను ఆ ప్రాంతం నుంచి వెనక్కి తీసుకోవడం ద్వారానే చర్చల ప్రక్రియకు మధ్య భారతంతో శాంతిని నెలకొల్పడానికి అవకాశం ఉంటుంది. ఆ వైపుగా ప్రభుత్వం ఆలోచించకపోతే ప్రజాస్వామ్యమని రాజ్యాంగమని చెబుతూ అధికారంలోకి రావడం వచ్చాక వాటిని ఖాతరు చేయకుండా కేవలం కార్పొరేట్లకు ఖనిజ సంపదను అందించడం కోసం మధ్యభారతంలో ఆదివాసీ జాతిని నిర్మూలించాలనే బలమైన ప్రణాళికతో ఆపరేషన్ కగార్ను ప్రకటించి ఇప్పటికే నాలుగైదు సార్లుగా మావోయిస్టులను పూర్తి స్థాయిలో నిర్మూలిస్తానని 26 మార్చి 2025న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్షా ప్రకటించడం ప్రజాస్వామిక వ్యవస్థలో న్యాయవ్యవస్థ కూడా కీలకంగా ఉంటుందనే ప్రధాన విషయాన్ని పక్కకు నెట్టేసి మేము ఎవరినైనా చంపుతాం అని స్పష్టంగా ప్రకటిస్తే ఇక రాజ్యానికి విలువ లేని స్థితిలో ప్రజాస్వామ్యం గురించి ఎవరు మాట్లాడతారు. ప్రజాస్వామ్యము రాజ్యాంగం లేకపోతే బిజెపి ప్రభుత్వానికి మూడుసార్లు అధికారంలోకి రావడానికి అవకాశాలే లేవు. కాబట్టి రాజ్యాంగాన్ని విశ్వసించి పరిపాలన చేస్తున్న ప్రభుత్వాలుగా ప్రజాస్వామ్య బద్ధంగా మీ పరిపాలన లేకపోతే ప్రజలు తిరుగుబాటు చేయడం ఖాయం.ఆది సాయుధ పోరాటంగా వస్తుందా ప్రజాస్వామ్య పోరాటంగా వస్తుందా ఎవరూ ఊహించలేము. ఆ స్థితికి దేశ ఆర్థిక సామాజిక పరిస్థితులను ప్రభుత్వాలు నెట్టకుండా ఉంటే బాగుంటుంది. ఇప్పటికైనా బుద్ధిజీవుల మరియు మేధావులు కోరిక మేరకు అన్ని ప్రతిపక్ష పార్టీల ఒత్తిడి మేరకు శాంతి చర్చలు జరిపి ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పాలి. ఈ శాంతి చర్చలు మావోయిస్టుల ప్రాణ రక్షణ కోసంకాదు. వారి పేరుతో కొనసాగిస్తున్న నరసంహారాన్ని నిరోధించడం కోసం అన్నది సత్యం.



**ఎన్. నారాయణ రావు,**
ప్రధాన కార్యదర్శి
పౌర హక్కుల సంఘం

## బానిస గుణం

అణువణువునా తనను తాను
అణచుకున్న వాడికి
అభ్యుదయం గురించి తెలియదు
వినయానికి, విలువలకు
తేడా తెలియక
తలవంచుకు తిరిగేవాడికి
విప్లవం చెవికెక్కలేదు
విశ్వ జ్ఞానానికి,వికృత జ్ఞానానికి
తేడా తెలియని వాడికి
విజ్ఞత పెరగదు
అజ్ఞానాన్ని ఆచరించేవాడికి
విజ్ఞానం అంటే రుచించదు.

శరీరమంతా వివక్ష సబ్బు రాసుకొని
స్నానం చేసినంత మాత్రాన
కులం కంపు పోతుందా?
శరీరానికి మతం సెంటు రాసుకుంటే
మానవత్వం వాసన ఎలా వస్తుంది?

వాని శరీరంలోని నరనరాల్లో
మనువాద గబ్బు పోవాలంటే
రాజ్యాంగం తోనే శుద్ధి చేయాలి

ఆశించిన మహాపురుషుల
ఆశయాలు నెరవేరలేదు
హరించుకుపోతున్న హక్కులు
అడిగే ధైర్యము లేదు
ప్రశ్నించే ధైర్యాన్ని కోల్పోతూ
పరాన్న జీవులైనపుడు
పెంటలో దొర్లే పందికి పన్నీటి
స్నానం ఎందుకు అనిపిస్తుంది.

వివక్ష కంపులో తను
భాగమై ఉన్నానని తెలిసి
నేను శుభ్రంగానే ఉన్నాననే
ఆత్మవంచన చేసుకునే
మనస్తత్వం గల వారికి
మానవ కళ్యాణం అంటే
ఏమిటో తెలుస్తుందా?
సమత, మమత, మానవత్వం
సరిగ్గా తలకి ఎక్కుతుందా?

**నెరువట్ల చైతన్య**
**9491470746**

## ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు

- కలెక్టర్ రాహుల్ రాజ్



**నర్సాపూర్, మే 5 (జనం సాక్షి) :** ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం నర్సాపూర్ మండలం అద్మాపూర్ గ్రామంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ముందుగా ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, పరిశీలన , ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యా ప్రమాణాలపై సంబంధిత మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించి పాఠశాల నిర్వహణ తీరు, పిల్లల విద్యా ప్రమాణాలు, వివరాలను అడిగి తెలుసుకొని కలెక్టర్ స్వయంగా పిల్లల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమికోన్నత పాఠశాలలో రవి రాజు గణిత ఉపాధ్యాయులు ఆటపాటలతో వినూత్న విద్యాబోధన, చేయడంతో పిల్లల్లో ఆసక్తికరంగా విద్యను అభ్యసించడం సామర్థ్యాలు మెరుగుపడటం అభినందించదగ్గ విషయమని కలెక్టర్ కొనియాడారు. ప్రాథమికోన్నత పాఠశాల సుందరికరణ కొరకు ప్రతిపాదన సిద్ధం చేసి అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడారు. నిరుపేదలు ఇల్లు కట్టుకోవాలని కన్న కలలు సహకారం చేయాలని పేదలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇందిర ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు. సర్వే పక్కాగా జరిగేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత మండల ప్రత్యేక అధికారులదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు ప్రభుత్వం చేయూత

- శాస్త్రీయ పద్ధతిలో రైతులు పంటలు పండించాలి
- ఉద్యాన పంటల ద్వారా అధికరాబడి
- రైతు భరోసా రైతు బీమా కోసం33 వేల కోట్లు మంజూరు
- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వికారాబాద్ జిల్లా బ్యూరో, మే 5 (జనం సాక్షి) : అన్నం పెట్టే అన్నదాతలను కాపాడుకోవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం దారూర్ మండల రైతు వేదికలో " రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ... అత్యధికంగా పంటలు పండించే రాష్ట్రం తెలంగాణ అన్నారు. రైతులు ఆర్థికంగా మరింత ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మంత్రి అన్నారు. రైతులు శాస్త్రీయ పరిజ్ఞానంతో పంటలు పండించాలని, యూరియా, పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని ఆయన తెలిపారు. రైతులు ఉద్యానవన పంటలను వేసే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలు వేసినట్లయితే రైతులు ఆదాయ పరంగా ఎదుగుతారని ఆయన అన్నారు. పొలాల్లో ఒకే పంట కాకుండా అంతర్ పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహించి వాటికనుగుణంగా పంటలు సాగు చేయాలని మంత్రి తెలిపారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమలు స్థాపించుకునేలా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. వంట నష్టపోయిన రైతులకు పంట బీమా ను వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. ఇప్పటికీ రైతు బీమా, రైతు భరోసా కింద 33 వేల కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులే నిజమైన శాస్త్రవేత్తలని మంత్రి అన్నారు. శాస్త్రవేత్తలు తయారుచేసిన విత్తనాలను రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులే స్వయంగా విత్తనాలు తయారు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమన్నారు. రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో వ్యవసాయం చేసే విధంగా శాస్త్రవేత్తలు, అధికారులు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. రైతులకు నాణ్యమైన వంగడాలను అందించినట్లయితే నష్టాల బారిన పడకుండా ఉంటారని ఆయన తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎక్కువగా వర్షాధార పంటలపైనే ఆధారపడి ఉంటారని, రైతు రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచన చేస్తూ పంట మార్పిడి వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. గతంలో ధరణి వల్ల రైతులు ఎంతగానో ఇబ్బంది పడ్డారని, రైతుల కష్టాలను తీర్చే దిశగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. రైతు



కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ...ధరణి వల్ల లక్షల మంది భూమి హక్కును కోల్పోయారని, ఎన్నికల సమయంలో ధరణి స్థానంలో సమగ్ర రెవెన్యూ చట్టం తీసుకువస్తామన్న మాట నిలబెట్టుకొని భూభారతి చట్టం ద్వారా భూమి హక్కులు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. నకిలీ విత్తనాలను విక్రయించే వారికి కట్టడం అనే శిక్షలు వెయ్యాలని రైతులకు నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. కూరగాయలు, ఆకుకూరలు పండిస్తూ సాంప్రదాయ పంటలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. రైతులు సేంద్రీయ ఎరువుల ద్వారా పంటలు పండించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వ్యవసాయ శాఖ కమిషనర్ గోపి, జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ జానయ్య, అడిషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, రైతు సంక్షేమ కమిటీ సభ్యులు సునీల్, జనార్దన్ రెడ్డి, సైంటిస్టు, రైతులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలను పరిష్కరించండి

- 5 వార్డ్ కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి



**తాండూరు, మే 5 (జనంసాక్షి) :** ఐదవ వార్డు పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల ని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ఐదో వార్డు కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 5వ వార్డు కాంగ్రెస్ యువ నాయకులు ఎమ్మెల్యే వియ్యని మనోహర్ రెడ్డిని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకులు మాట్లాడుతూ ఐదో వార్డులోని రహమత్ నగర్, తాండూరులో కరెంట్, సిసి రోడ్, డ్రైనేజీ సమస్యలు మరియు మిషన్ భగీరథ నీటి సరఫరా పై చర్యలు తీసుకోవాలని కోరారు. రహమత్ నగర్ ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్న సమస్య తరచుగా విద్యుత్ కరెంట్ సమస్యలు మరియు ట్రాన్స్‌ఫార్మర్ ఓవర్‌లోడ్‌ల గురించి డివిజన్ ఇంజనీర్‌కు మరియు మా ప్రాంతంలో సిసి రోడ్లు మరియు సరైన డ్రైనేజీ వ్యవస్థల అత్యవసర అవసరం గురించి మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యేకు వివరించారు. అదేవిధంగా వార్డులోని కొన్ని ప్రాంతాలలో మిషన్ భగీరథ నీటి కనెక్షన్ అందించబడలేదని, దీని కారణంగా నివాసితులు నిరంతర నీటి సరఫరా సమస్యలను ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. పెరుగుతున్న నీటి డిమాండ్‌ను తీర్చడానికి రెండు కొత్త బోర్‌వెల్‌ల అవసరం చాలా ఉందని కోరారు స్పందించిన ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతామని పేర్కొన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు కాంగ్రెస్ నాయకులు అఖిల్ బాబా, పటేల్ కిష్టప్ప, గఫార్ ఖాన్ , షాబుద్దీన్ , సమీర్ , జాంగిర్, మహేష్ , రమేష్ , రఫీక్ , ఫారూఖ్ , మహబూబ్ , ఆదిల్, రహమత్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**బోంరాస్‌పేట, మే 5 (జనం సాక్షి) :** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం ధూంధాంగా జైభీం నినాదాలతో ఘనంగా జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అంబేద్కర్ ప్రజాసంఘాల వ్యవస్థాపకుడు కట్టెల మల్లేశం ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో దళితులు, పేదల భూములు కాపాడేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జ్యూడిషియల్ కమిటీ వేసి కాపాడాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ జాతీయ యూత్ కోఆర్డినేటర్ కృష్ణంరాజు, వక్తలు కట్టెల మల్లేశం, బైరెడ్డి సతీష్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత విశేషాలను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధూంధాం సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, ప్రొఫెసర్ బైరెడ్డి సతీష్, అంబేద్కర్ ప్రజాసంఘాల వ్యవస్థాపక అధ్యక్షుడు కట్టెల మల్లేశం, యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి పి.గోవింద్ నాయక్, జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సూర్య నాయక్, నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు యు.రమేష్ బాబు, కొడంగల్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, కవి, రచయిత మాసని వెంకటయ్య, గ్రామ పెద్దలు కోట్ల యాదగిరి, అంజిల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నర్సింలు, ముని కుమార్ ,ఈశ్వర్, శేఖర్, యువజన సంఘం మహిళ నాయకురాలు వెంకటమ్మ, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన రవాణా సదుపాయం ప్రభుత్వ లక్ష్యం

- బీహెచ్ఈఎల్ ఫ్లైఓవర్ జాతికి అంకితం
- కేంద్రమంత్రి నితిన్ గట్కారి



అమీన్‌పూర్, మే 5 (జనం సాక్షి) : ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం రామచంద్రాపురం పట్టణ పరిధిలోని లింగంపల్లి చౌరస్తాలోని బీహెచ్ఈఎల్ వద్దగల నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఆయన లాంచనంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. సంగారెడ్డి జిల్లా బీహెచ్ఈఎల్ సర్కిల్ వద్ద జరిగే అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు బీహెచ్ఈఎల్ కు చేరుకున్న కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సిఎస్ రామకృష్ణారావుకు లకు ఇక్రిసాట్ లో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చేతులమీదుగా బీహెచ్ఈఎల్, లింగంపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి ని ప్రారంభించారు. లింగంపల్లి ఫ్లైఓవర్ ను జాతికి అంకితం చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై పయనించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గత పదేళ్ల కాలంలో రహదారులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం జరిగాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన రహదారుల నిర్మాణం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్, చేవెళ్ల ఎంపీలు సురేష్ షెట్కర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, పటాన్ చెరు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**గద్వాల్ రూరల్, మే 5 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పదవ తరగతిలో 500 మార్కుల పైనా సాధించిన విద్యార్థులను గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అభినందించారు. 2024-25 విద్యా సంవత్సరం పదవతరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 555 సాధించి జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థి శివశంకర్ ను శాలువాతో సత్కరించి స్వీట్స్ తినిపించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 1000కి పైగా విద్యార్థులు ఉన్న జిల్లాలోని నాలుగు పెద్ద పాఠశాలల్లో ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఉత్తీర్ణత శాతం (88%) ఎక్కువ కావటం గర్వకారణం 500 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు తల్లిదండ్రులకు ఉధ్యాయులకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



**తాండూరు, మే 5 (జనంసాక్షి) :** అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాండూరు మున్సిపల్ పరిధిలో చిలుక వాగు, గొల్ల చెరువు ప్రక్షాళనలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబంధిత ఇరిగేషన్, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు స్థానిక నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. తాండూరు మండలం మరియు పట్టణానికి చెందిన 143 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రూ.1,43,16,588/- విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సంక్షేమం



**మొయినాబాద్, మే 5 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరిగిందంటే బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం సబితారెడ్డి జన్మదినం సందర్భంగా మొయినాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాధి మంది కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెందారని బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎదురు చూస్తున్నారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, నాయకులు నరోత్తంరెడ్డి, జేవంతు, కొత్తపల్లి తిరుపతిరెడ్డి, రవియాదవ్, పి.మల్లేష్యాదవ్, చిన్నా, మాణిక్ రెడ్డి, నర్సింహ్మారెడ్డి ములుగు శ్రీనివాస్త పలువు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా బ్యూరో, మే 5 (జనం సాక్షి) :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా డిఆర్ఓ భుజంగరావు, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు ల తో కలిసి అదనపు కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా (56) ఆర్జీలను అదనపు కలెక్టర్ నగేష్ స్వీకరించారు. ధరణి -19, పింఛన్లు -03, ఇందిరమ్మ ఇల్లు-10, ఇతర సమస్యలు 24 మొత్తం 56 దరఖాస్తులు స్వీకరించినైనదని తెలిపారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత కోసం యువత ఐక్యంగా పోరాడాలి

**మక్తల్, మే 5 (జనంసాక్షి) :** ప్రస్తుతం దేశంలో అనేక రుగ్మతలు పెచ్చురెళుతున్నాయని దేశ సమగ్రత కోసం యువత ఐక్యంగా పోరాడాలని ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. సోమవారం షహీద్ భగత్ భగత్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మక్తల్ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఎం. కృష్ణ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అధ్యక్షత వహించగా విగ్రహావిష్కర్త ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్, ముఖ్యఅతిథి గుమ్మడి నరసయ్య ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్య వక్త కేజీ రామచందర్ సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ కేంద్ర నాయకులు, కే సూర్యం టియుసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బి రాము సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శిలు ప్రసంగించారు. ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ మాట్లాడుతూ దేశ సామాజిక పరిస్థితుల్లో భగత్ సింగ్ స్థాపించినటువంటి నవ జవాన్ సభ క్రియాశీలకు పాత్ర వహించిందన్నారు. దేశ రుక్మతలను తన విద్యార్థి లోకంతో పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపునిచ్చారు. 1920, 30లో దేశంలో పుట్టుకొచ్చినటువంటి కేరళ నారాయణ గురు తమిళనాడులో పెరియార్ సమకాలిన ఉద్యమాల ప్రస్తావన చేశారు. భగత్ సింగ్ ఆశయాన్ని మనమంతా తీసుకుపోవాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ బ్రిటిష్ వారి దుర్మార్గానికి బలైన త్యాగమూర్తి భగత్ సింగ్ అనే అన్నారు. ఈ దేశ సమాజానికి ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు బ్రిటిష్ సామ్రాజ్యవాద పతనానికి తను ప్రాణ త్యాగం చేశారని అన్నారు దేశ స్వాతంత్రం ఎలా ఉందో కనపడట్లేదని ప్రశ్నించారు. పేదరికం పోవాలని సమ సమాజం కావాలన్న వారిపై దాడిని ఏమనాలని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ మూడు చట్టాలు నూతన మార్కెట్ విద్యా వేదానం కార్మిక వర్గం కు వ్యతిరేకంగా కాలరాశి చట్టాలు వారికోసం పోరాడే వారిపై ఎదురు దాడి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం



రైతులను విస్మరణ గురి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పిడిఎస్యు , పివైఎల్ నాయకులు కిరణ్ భాస్కర్ శారదా వై రాజు ఆనంద్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దాలి

- పైలెట్ ప్రాజెక్టుగా కొండాపూర్ మండలం
- ఒక నెలలో మీ భూ సమస్యలన్నీ పరిష్కారం
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి
- ప్రజల భూ సమస్యలు తీర్చేది భూ భారతి
- టిజిఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి



**కొండాపూర్, మే 5 (జనం సాక్షి) :** కొండాపూర్‌ను భూసమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అధికారులకు సూచించారు. సోమవారం భూ భారతి రెవెన్యూ సదస్సును జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో కలెక్టర్ క్రాంతి వల్లూరు, టీజీఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డిలు ప్రారంభించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు.

భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తొగర్ పల్లి, అలియాబాద్ గ్రామల్లో నిర్వహించిన సదస్సులో కలెక్టర్, టిజిఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి తో పాల్గొన్నారు. రెవిన్యూ సదస్సులో భాగంగా రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి జనవరి 4 ప్రకటించడం జరిగిందని ఏప్రిల్ 14న అమల్లోకి వచ్చిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూ భారతి పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లా లో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా ఎన్నిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లాలో కొండాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లాలో భూ సమస్యలేని మండలంగా కొండాపూర్ ను తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులపై అధికారులను టీం గా తయారు చేసామని తెలిపారు. రెవెన్యూ సదస్సులు అనంతరం ఒక నెల సమయంలోపల భూ సమస్యలన్నీ భూభారత చట్టంతో పరిష్కరిస్తామన్నారు. రైతులు భూభారతి చట్టంలోని నియమాలన్నిటిని అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు తీసుకోవడానికి రెవెన్యూ సదస్సులలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్కుల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను కొండాపూర్ మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తారని అన్నారు.

### గత ప్రభుత్వాలు భూ సమస్యలను నిర్లక్ష్యం చేశాయి

గత ప్రభుత్వాలు భూ సమస్యలను నిర్లక్ష్యం చేశాయని, రైతులను కార్యాలయాల చుట్టూ కోర్టుల చుట్టూ తింపుతూ ఉండేవన్నారు. కానీ ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే అధికారులు వచ్చి భూ సమస్యల్ని పరిష్కరిస్తారన్నారు. దరఖాస్తులు తీసుకోవడంతో పాటు ప్రతి దరఖాస్తుకు రసీదు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకతీతంగా అన్ని భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇచ్చిన దరఖాస్తుల్లో ఏలాంటి తప్పుడు లేకుండా చేసి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సదస్సులో సంగారెడ్డి ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, తాసిల్దార్ అశోక్, రైతులు రైతు సంఘం నాయకులు, ప్రజలు ప్రజా ప్రతినిధులు రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



- కలెక్టర్ పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 5 (జనం సాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి 32 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగ తిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు ఇతర శాఖలకు సంబంధిం చినవి 32 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో రామచందర్ వివిధ జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు విద్యావంతులైతేనే సమాజంలో మార్పు

- సిఎస్ఆర్ నిధులతో జోగిపేట నర్సింగ్ కాలేజీకి బస్సు
- మంత్రి దామోదర రాజనర్సింహ



**సంగారెడ్డి ప్రతినిధి, మే 5 (జనం సాక్షి) :** బాలికలు విద్యావంతులైతేనే సమాజంలో మార్పు వస్తుందని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో సి ఎస్ ఆర్ నిధుల నుంచి తోషిబా కంపెనీ ద్వారా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల జోగిపేట్ అందోల్ కు నూతన బస్సును జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి జండా ఊపి మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. అనంతరం బస్సులో విద్యార్థులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ బాలికలు విద్యావంతులైతేనే సమాజంలో మార్పు వస్తుందన్నారు. సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను రూపుమాపాలంటే బాలికలు అత్యంత విద్యావంతులై ఉండాలన్నారు. నూతన బస్సు ను ప్రారంభించినందుకు విద్యార్థులు దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య తోషిబా కంపెని ప్రతినిధులు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చిలప్‌చేడ్, మే 5 (జనంసాక్షి) :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా చిలప్ చేడ్ మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం నాడు మండలంలోని రహీంగూడ, రాందాస్ గూడ గ్రామాలలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను చిలప్ చేడ్ మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహశీల్దార్ లు సహాదేవ్, ఆంజనేయులు, డిప్యూటీ తాసిల్దార్ సింధుజ, ఆర్ఐ లు సునీల్, సఫీ, ఎంపీడీవో ఆనంద్, సెక్రెటరీలు మోహన్, సంజీవులు, రెవిన్యూ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**చిలప్‌చేడ్, మే 5 (జనంసాక్షి) :** మండలంలోని సోమక్కపేట కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు పలు సూచన చేస్తూ తేమ శాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలన్నారు తేమ శాతం వచ్చిన ఏ ఒక్క వరి ధాన్యం గింజ కూడా కొనుగోలు కేంద్రాల్లో ఉండకుడదని ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఆలస్యం జరగకూడదన్నారు ఒపీఎంఎస్ లో కూడా ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలు నమోదు చేయాలన్నారు రైతులు నాణ్యమైన పరిశుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలుకు తీసుకు వచ్చినట్లయితే నాణ్యమైన మద్దతు ధర లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, రానున్న 15 రోజులు ఎంతో కీలకమని, ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఈ మేరకు కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ప్రతిరోజూ కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



**గద్వాల నడిగడ్డ, మే 5 (జనం సాక్షి) :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ప్రజావాణి ద్వారా బాధితుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం ప్రజావాణి పురస్కరించుకొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని, బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులలో చీటింగ్ కు సంబంధించి 2, భూ వివాదాలకు సంబంధించి 1 ,గడ్డివాము కు నిప్పు అంటుకోవడం పై అనుమానాలు ఉన్నాయని 1,ఇతర అంశాలకు సంబంధించి 4 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు.

## జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 5 (జనం సాక్షి) :** జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలనీ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఈనెల 1న హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల ఛాంపియన్ షిప్ పోటీల్లో బాలమని 49 కేజీ ల కేటగిరీలో, శివరంజని 73 కేజీల కేటగిరిలో గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయస్థాయికి ఎంపిక అయ్యారు. ఈ క్రీడాకారులు ఎంపిక కావడంపట్ల జిల్లా కలెక్టర్ క్రీడాకారులను సోమవారం సన్మానించారు. ఈనెల 25వ తేదీ నుండి చండీగఢ్ లో జరిగే జాతీయస్థాయిలో ఛాంపియన్ షిప్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని జిల్లాకు పేరుతీసుకురావాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేష్ ,అసోసియేషన్ సెక్రెటరీ రవికుమార్, పీటీలు బాలరాజ్ వెంకటేష్ సాయినాథ్ బాలరాజ్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వినతులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

- ప్రజావాణి 55 దరఖాస్తులు



**సంగారెడ్డి టౌన్, మే 5 (జనం సాక్షి) :** ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన వినతులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరి సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 55 దరఖాస్తులు తమ సమస్యలు పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే ప్రజల ప్రధాన సమస్యలు పూర్తి దృష్టి పెట్టి పరిష్కారాల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ పద్మజ రాణి ఆర్.డి. ఓ రవీందర్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో సోలార్ ప్లాంట్‌ల ఏర్పాటుకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, మే 5 (జనంసాక్షి) :** విద్యుత్ భారాన్ని తగ్గించుకొని ఆర్థిక లాభాన్ని పొందేందుకు గ్రామాల్లో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టర్ చాంబర్లో రెడ్కో, విద్యుత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ తో జిల్లాలో సోలార్ విద్యుత్ ప్లాంట్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ విద్యుత్ వాడకాన్ని తగ్గించుకొని దీర్ఘకాలికంగా ఆదాయం సముపార్జించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ను ప్రోత్సహిస్తుందని ఈ విషయాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రెడ్కో యం.డి. మనోహర్ రెడ్డి ని ఆదేశించారు. సోలార్ విద్యుత్ ను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పి.యం. సూర్య ఘర్ , పి.యం. కుసుమ్ పథకాలను అమలు చేస్తుంది. 5000 గృహాల కంటే ఎక్కువ ఉన్న రెవెన్యూ గ్రామాల్లో మోడల్ సోలార్ విలేజెస్ పోటీలను నిర్వహిస్తుందని, ఏ గ్రామంలో అయితే ఎక్కువ గృహాలు సోలార్ ప్యానెల్ పెట్టుకొని విద్యుత్ ఆదా చేస్తాయో అట్టి గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా సౌర విద్యుత్ ఉపకరణాలకు రూ. ఒక కోటి అందించడం జరుగుతుంది. అదే విధంగా విద్యుత్ సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల పరిధిలో వ్యవసాయ పొలంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యుత్ శాఖకు అమ్ముకోవడం వల్ల ఒక యూనిట్ కు 3.13 పైసలు సంపాదించుకోవచ్చు. పి.యం. సూర్య ఘర్ పథకంలో గృహ సౌర విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొంత సబ్సిడీ ఇస్తుంది. కుసుమ్ పథకం కింద అయితే బ్యాంక్ ద్వారా 75 శాతం రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఇందులో 4 శాతం బ్యాంక్ వడ్డీని కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. జిల్లాలో సౌర విద్యుత్ ప్యానెల్ విస్తరణకు పంచాయతీ సెక్రెటరీ లు, ఎంపీడీఓ లతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు సౌర విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు మీసేవ కేంద్రంలో ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో మీసేవ కేంద్ర నిర్వాహకులకు శిక్షణ ఇప్పించాలని రెడ్కో డి.యం. ని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రెడ్కో డి.యం. మనోహర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్. ఈ. రాజశేఖర్, డి.ఎల్.పి.ఒ రఘునాథ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల బైపాస్ రోడ్డుకు నితిన్ గడ్కరీ పచ్చజెండా

- ఎమ్మెల్యే వినతిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి



**జడ్చర్ల, మే 5 (జనం సాక్షి) :** జడ్చర్ల సమగ్రాభివృద్ధిలో భాగంగా జడ్చర్ల బైపాస్ రోడ్ ను నిర్మించాలన్న వినతిపై కేంద్ర రోడ్లు, జాతీయ రహదారుల శాఖామంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. సోమవారం తెలంగాణ పర్యటనకు వచ్చిన గడ్కరీని కన్హా శాంతివనం వద్ద జడ్చర్ల బైపాస్ రోడ్డు విషయంగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణతో కలిసి వినతిపత్రం సమర్పించామని మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. జడ్చర్ల- హైదరాబాద్ జాతీయ రహదారి నెంబర్ 44 ను, జడ్చర్ల-కల్వకుర్తి జాతీయ రహదారి నెంబర్ 167 తో అనుసంధానం చేస్తూ ఈ బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్ర మంత్రిని కోరామని చెప్పారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన జడ్చర్ల అరబిందో ఫార్మా, విరిచో పెట్రో కెమికల్స్, హెటిరో, హిందూస్థాన్ అన్ లీవర్ లాంటి సుప్రసిద్ధమైన పరిశ్రమలకు నెలవుగా ఉన్న ఫార్మా సెజ్ కు కూడా కేంద్రమని అన్నారు. అలాగే నర్సీ మాంజీ యూనివర్సిటీ, స్వామి నారాయణ్ గురుకుల్, ఉడ్ ల్యాండ్ ఇంటర్నేషనల్ స్కూల్, శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్ లాంటి విద్యా సంస్థలు ఉన్న ఎడ్యుకేషన్ హబ్ అని గడ్కరీకి వివరించారు. దీనితో పాటుగా అలంపూర్ జోగుళాంబ శక్తి పీఠం, మంత్రాలయం, గంగాపురం లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం లాంటి క్షేత్రాలకు వెళ్లడానికి కూడా జడ్చర్ల ప్రధాన రహదారి అన్నారు. 44 వ నెంబర్ జాతీయ రహదారి, 167 వ నెంబర్ జాతీయ రహదారి తో పాటుగా వనపర్తి- జడ్చర్ల వెళ్లే స్టేట్ హైవే నెంబర్ 23, రైల్వే డబుల్ లైన్ కూడా ఉందని కేంద్ర మంత్రికి అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ కారణంగా జడ్చర్ల పట్టణంలో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా ఉంటుందన్నారు. ఈ రద్దీని నివారించడానికి నేషనల్ హైవే 44, నేషనల్ హైవే 167 ను అనుసంధానిస్తూ 4 కి.మీ. బైపాస్ రోడ్డు నిర్మిస్తే సరిపోతుందని, ఇది జడ్చర్ల ప్రాంత అభివృద్ధిలో మరో మైలురాయి అవుతుందని నితిన్ గడ్కరీకి విపులీకరించారు. కాగా ఈ విషయంగా గడ్కరీ సానుకూలంగా స్పందించారని, జడ్చర్ల బైపాస్ రోడ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు.

# విజ్ఞానం రైతులకు అందించేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మార్కెట్ డిమాండ్ అనుగుణంగా సాగు చేస్తేనే రైతులకు మేలు**

**వ్యవసాయ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యం**





**రఘునాథపాలెం (జనంసాక్షి)**

: విజ్ఞానం రైతులకు అందించేందుకు ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమాన్ని అమలు చేస్తున్నదని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం రాంక్యాతండా రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యాక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆహార సంక్షోభం నుంచి బయటపడేందుకు మనం హరిత విప్లవం ప్రారంభించామని, నేడు మనం మనకు కావాల్సిన ఆహార ఉత్పత్తుల తయారీలో స్వావలంభన సాధించామని అన్నారు. నేడు రైతులకు దిగుబడి పెరిగినా లాభసాటి కావడం లేదని, రసాయనాల వాడకం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. దేశంలో ఉన్న విజ్ఞానం రైతుల దగ్గరకు తీసుకొని వచ్చేందుకు ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. మన నేల రకం, స్వభావం అనుగుణంగా ఎరువులు, రసాయనాల అవసరం మేరకు మాత్రమే వాడాలని కలెక్టర్ తెలిపారు.మనం పంట వేసే ముందు ఎరువులు, రసాయనాలు ఎంత వేయాలో తెలుసుకొని అంతే వేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని అన్నారు. రైతులు పంటల మార్పిడి విధానం అమలు చేయాలని అన్నారు. చిన్న, సన్నకారు రైతులు కాకుండా 5 ఎకరాల, 10 ఎకరాలు ఉన్న రైతులు ముందుకు వచ్చి వారికున్న కొన్ని ఎకరాలలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని అన్నారు. ఒక రైతుకు మరో రైతును చూసి మాత్రమే నమ్మకం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాల పంట పొలాలు ఉంటే నేడు వరి, పత్తి,మొక్కజొన్న 3 పంటలు 90 శాతానికి పైగా భూముల్లో రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. గతంలో ఉన్న పప్పు దినుసులు, మిర్చి, కూరగాయలు, పండ్ల సాగు ఉండేదని అన్నారు. దళారులు లేకుండా రైతులు నేరుగా ప్రజలకు అమ్ముకునేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులు ఒకసారి చర్చించుకొని మంచి ప్రయత్నం చేయాలని, ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం మండలంలో నూతన సాగును ప్రోత్సహిస్తున్న రైతులను కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, వైరా కేవీకే శాస్త్రవేత్తలు రవికుమార్, ఖమ్మం అర్బన్ ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, ఎంపీడివో అశోక్ కుమార్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, మంచుకొండ సొసైటీ అధ్యక్షులు మందడపు సుధాకర్, ఖమ్మం డివిజన్ ఆత్మ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, రఘునాథపాలెం సొసైటీ అధ్యక్షులు తాతా రాఘురాం, డివిజన్ ఉద్యానవనాధికారి నగేష్, ప్రతిభ వేదవ్యాస్, శివ, వేంకటేష్, గ్రామ సెక్రెటరీ లాలయ్య, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తది

## మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**మెదక్ జిల్లా బ్యూరో, మే 5 ( జనం సాక్షి ):**





అకాల వర్షంతో నష్టపోయిన రైతన్నలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని సోమవారం మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అకాల వర్షం, ఈదురు గాలులతో పంట నష్టపోయిన రైతులను పంట నష్టపరిహారంతో పాటు అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభు త్వం దృష్టికి తీసుకెల్తామని ఆయన అన్నారు. తడిసిన ప్రతి ధాన్యపు గింజను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని, రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తినా ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు. అంతే కాకుండా ప్రభుత్వం నుండి రైతులకు రావాల్సిన నష్టపరిహారం ఇప్పించడంలో ప్రభుత్వంతో మాట్లాడి నష్టపరిహారం అందాల్సిన ప్రతి యొక్క రైతుకు ఇప్పించేందుకు చొరవ తీసుకుంటానని స్పష్టం చేశారు. రామయంపేట మండలంలో అకాల వర్షానికి నష్టపోయిన వరి పంటను మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఆదుకుంటామని, ప్రభుత్వపరంగా నష్టపరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ఉన్నారు.

# పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

**చేర్యాల (జనంసాక్షి) మే 05**



: గుండెపోటుకు గురై చేసిన అప్పులు తీర్చలేక పురుగుల మందు తాగి ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆకునూరు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన శిగుల్ల కనకయ్య (52) కు గత కొంత కాలం క్రితం గుండెపోటుకు గురై ఆసుపత్రిలో చేరి చికిత్స కోసం చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై శనివారం క్రిమిసంహారక మందు తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సూచన మేరకు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి తుది శ్వాస విడిచాడు. మృతునికి భార్య, ఓ కుమార్తె ఉన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్టు ఒక జీవధార

**మూడు పిల్లర్లు రిపేరు చేయలేని అసమర్ధత ఈ ప్రభుత్వానిది**

**బీఆర్ఎస్ ను బదనాం చేసేందుకే కాలయాపన**

**నిజానిజాలు ప్రజాక్షేత్రంలో వివరించాలి**

**ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ కాళేశ్వరం, (జనంసాక్షి):**

తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక జీవధారమని, దాన్ని రిపేరు చేయలేని అసమర్ధత ఈ ప్రభుత్వానిదని మాజీ స్పీకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు అనే అంశంపై సోమవారం బీఆర్ఎస్ ముఖ్య నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జల వనరుల సంస్థ మాజీ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ. .సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, తెలంగాణ మళ్లీ ఆగమవు తున్నదని అన్నారు. నిజానిజాలు ప్రజాక్షేత్ర ంలోకి వెళ్లి వివరించాలని, కాంగ్రెస్ అసమర్ధ పాలనను ఎండగట్టా లన్నారు. మన నీళ్లు, నిధులు, నియామకాలు, భూముల దోపిడీకి గురయ్యే అవకాశం ఉన్నదని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం సాధిస్తే మొట్టమొదటిగా నీళ్ల సమస్య పరిష్కారం చేయాలనేటువంటి ఆలోచనతో మాజీ సీఎం కేసీఆర్ ముందుకు సాగారని ఇందులో భాగంగా గొప్ప సంకల్పంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం జరిగిందన్నారు. వందల సంవత్సరాల తర్వాత పెరగబోయేటువంటి జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని నీటిని ఒడిసి పట్టేటువంటి విధానాన్ని ఏ రకంగానైతే కాకతీయులు అమలుచేసిన విధంగా ప్రాజెక్టును నిర్మించడం జరిగిందన్నారు. అలాంటి ప్రాజెక్టును బదనాం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అంటే తెలంగాణ పాలిట ద్రోహం, మోసం చేసే పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే కుట్రలు స్పష్టంగా కనబడుతున్నాయని, కాళేశ్వరం విషయంలో అవినీతి జరిగిందని, ప్రజల దృష్టి మరల్చడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇంతటి భారీ ప్రాజెక్టును నిర్మిస్తే రెండు మూడు పిల్లర్లను కూడా రిపేరు చేయలేనటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు.

# ట్రైబల్ జర్నలిస్టుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్తాం



**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎమ్మెల్సీ దయాకర్**

**పాలకుర్తి, మే 05 (జనంసాక్షి)**

ట్రైబల్ జర్నలిస్టుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువె ళతామని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తో కలిసి 2025 ట్రైబల్ జర్నలిస్టుల డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రైబల్ జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా పథకాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. సంక్షేమ పథకాల అమలులో తమ నియోజకవర్గాల పరిధిలో ఉన్న ట్రైబల్ జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ జర్నలిస్టులు ధరావత్ అశోక్ నాయక్, గుగులోతు దేవోజి నాయక్ పాల్గొన్నారు.

# దోపిడి పీడనలేని సమ సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యం

**నర్సంపేట, మే5 (జనంసాక్షి) :**




కష్టజీవుల హక్కుల కోసం దోపిడీ పీడనలేని సమ సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టులు పనిచేస్తారని హక్కుల పరిరక్షణ చేయడమే కమ్యూనిస్టుల లక్ష్యమని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు.సోమవారం నర్సంపేట మాదన్నపేట రోడ్ సిపిఐ కాలనీ వద్ద ఉన్న పంజాల చంద్రమౌళి స్తూపం వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేకల రవి మాట్లాడుతూ అనేక సంవత్సరాలు కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి పేద ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించి దున్నేవాడికి భూమి కావాలని, నిలువ నీడలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కావాలని అనేక భూ పోరాటాలు నిర్వహించి, పోరాడి భూములను సాధించిన చరిత్ర కలిగిన పంజాల చంద్రమౌళి ది అని ఆయన సేవలను కొనియాడారు. చంద్రమౌళి ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను పునికిపుచ్చుకొని రానున్న తరాలకు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను అందిస్తూ కార్పొరేట్ సంస్థలు అవలంబిస్తున్న దోపిడి విధానా లను నిర్వీర్యం చేయుటకు దోపిడి పాలకవర్గాలను ఎండగట్టేందుకు కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుందన్నారు. చెమట వాసన ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని, అమరవీరులు ఏ ఆశయం కోసమైతే పనిచేశారో వారి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ సభకు అధ్యక్షత వహించగా సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శిలు ఎస్కే బాష్మియా, పనస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్, అక్క పెల్లి రమేష్, తోట చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమస్యల పరిష్కారం పట్ల ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి లేదు

**ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)**



: రైతులు, ఆర్టీసీ కార్మికులు,ప్రభుత్వోద్యోగులు ఎదుర్కొం టున్న తక్షణ సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.ప్రజల సమస్యల్ని పరిష్కరించడంలో చిత్తశుద్ధి పూర్తిగా లోపించడంతో బ్లాక్ మెయిల్ కు దిగుతున్నారని,"డైవర్షన్ పాలిటిక్స్" చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల సుపరిపాలనలో అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చెంది బంగారుమయంగా మారిన రాష్ట్రాన్ని పాలన చేతగాని రేవంత్ రెడ్డి అధోగతి పట్టిస్తున్నారని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ప్రభుత్వోద్యోగులు, ఆర్టీసీ కార్మికుల సమస్యల్ని పరిష్కరించడం చేతకాక బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నారని,బెదిరిస్తున్నారని చెప్పారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే రాష్ట్రం అప్పుల పాలైందని, దివాళా తీసిందని ముఖ్యమంత్రి, మంత్రులు ప్రతి సందర్భంలోనూ పదేపదే అంటూ తెలంగాణ పేరుప్రతిష్టలను దిగజార్చారని ఎంపీ వద్దిరాజు మండిపడ్డారు. ప్రజలకిచ్చిన 432 అలవికాని హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. రేవంత్ రెడ్డి ప్రధాన ప్రతిపక్షంపై దుష్ప్రచారానికి స్వస్తి పలికి ప్రజలెదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,లేనిపక్షంలో ప్రజా క్షేత్రంలో అవమానాలు తప్పవని,తగిన మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

**నిర్మల్ రూరల్, ఏప్రిల్ 5 (జనంసాక్షి)**



ఇటీవల ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని సోమవారం ఉదయం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ ఆధ్వర్యంలో కమిటీ చైర్మన్ డా,బి.ఎంవినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, గుగ్గిల్ల రవిగౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల ముఖ్యమంత్రిని కలిశారు. సమగ్ర ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడానికి తమ కమిటీ అధ్యయనం చేసి నివేదిక తయారు చేస్తుందని డా.వినోద్ తెలిపారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈరవత్రి అనిల్ తెలిపారు.

# కానిస్టేబుల్ కుటుంబానికి సహద్యోగుల ఆర్ధిక సాయం

**వరంగల్ ప్రతినిధి, మే 5 (జనంసాక్షి) :**



ఆకస్మికంగా మరణించిన తమ తోటి కానిస్టేబుల్ కుటుంబానికి తమవంతు బాధ్యతగా ఆర్థిక సాయాన్ని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ చేతుల మీదుగా అందజేశారు. సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఏ.ఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న 2013 బ్యాచ్ కు చెందిన బండారి కిరణ్ కుమార్, గత ఏడాది నవంబర్ 16న ఆకస్మికంగా మరణించాడు. దీనితో మరణించిన తమ మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలనే ఆలోచన మరణించిన కానిస్టేబుల్ బ్యాచ్ కు చెందిన వరంగల్ కమిషనరేట్, ఆదిలాబాద్ జిల్లాకు,పోలీస్ కానిస్టేబుళ్ళతో పాటు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది సమకుర్చిన 2లక్షల87వేల రూపాయల్లో 2లక్షల50వేల రూపాయలను రికరింగ్ డిపాజిట్ పత్రాలతో, ఇంటి అవసరాల నిమిత్తం 37వేల రూపాయల నగదును వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు అందజేశాసారు. పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి సహెూద్యోగులు తమవంతు కర్తవ్యంగా ఆర్థిక సాయం అందించడం చాలా సంతోషకరమైన విషయమని, బాధల్లో వున్న వ్యక్తులకు సాయం అందించడం ఓ బాధ్యతగా భావించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఆర్ఐ సింహాచలం శ్రీనివాస్ తో పాటు కానిస్టేబుళ్లు శివ, రాజు పాల్గొన్నారు.

# రెండు రోజులు కోర్టు విధులకు దూరంగా న్యాయవాదులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 5 (జనం సాక్షి)**



: రెండు రోజులు కోర్టు విధులకు దూరంగా న్యాయవాదులు ఉంటారని బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. సీనియర్ న్యాయవాది కామారెడ్డిలో నివసిస్తున్న మోహనరావు కులకర్ణి, ఆదివారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ ప్రియదర్శిని అనారోగ్యంతో ఆదివారం కన్నుమూసారు. మంగళవారం ఉదయం 11 గంటలకు జిల్లా కోర్ట్ హాల్ లో సంతాపసభ నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు నంద రమేష్ ప్రధాన కార్యదర్శి బండారి సురేందర్ రెడ్డి తెలిపారు.

# ఇల్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యం కల్పించాలి

## ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం

**శాయంపేట మే 5 (జనం సాక్షి):**



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా ఎంపిక చేయాలని పేదవారికి ,నిలువ నీడ లేని వారికి మొదటి ప్రాధాన్యం ఇచ్చే విధంగా చొరవ తీసుకోవాలని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్)ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ వినతి పత్రం ద్వారా హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కి తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ముఖ్యంగా శాయంపేట మండలంలోని వివిధ గ్రామాలలో నిరుపేద ప్రజలకు,ఇల్లు లేని వారికి, ఇతర ఇళ్లలో అద్దెకు ఉండేవారికి,ఇల్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్ ని కోరడం జరిగిందని అన్నారు. అధికార పార్టీ నాయకులు అర్హత కలిగిన పేదవారికి కాకుండా వారికి సంబంధించిన అనుకూలమైన వ్యక్తులకు ఈ పథకం వర్తింపజేసే కుట్ర చేస్తున్నారని తెలియజేశారు. అధికారులు శాయంపేట మండలంలోని అన్ని గ్రామాలను సమగ్రంగా సందర్శించి ఇందులో ఎవరు ఈ పథకం కు అర్హత కలిగి ఉన్నారో గుర్తించి వారికి మాత్రమే ప్రాధాన్యం కల్పించాలని కోరారు. పేదలకి, గూడు లేని వారికి మొదటి విడతలో అవకాశం తప్పకుండా కల్పించాలని, లేకపోతే భవిష్యత్తులో పేదవారికి వారి సొంత ఇంటి కల సహకారం కాదని తెలిపారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో ఎలాంటి షరతులు లేకుండా ఇల్లు లేని పేదవారికి, వికలాంగులకు, వితంతువులకు, ఇల్లు కట్టుకునే స్థోమత లేని వారికి మొదటి విడతలో ఇల్లు మంజూరు చేపించి వారికి లబ్ది చేకూర్చాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య ను కోరారు.

# కన్నబిడ్డలను కడతేర్చిన కసాయి తండ్రి

- పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య
- మూడు రోజుల క్రితం ఆత్మహత్య
- భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్తాపంతో
- అక్రమ సంబంధం కారణమా..?



**సంగారెడ్డి ప్రతినిధి, మే 5 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని సాయి నగర్ కాలనీలో దారుణ ఘటన చోటు చేసుకుంది. మల్కపూర్ లో ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇద్దరు పిల్లలు మారిన్ (13), ఆరాధ్య (10)లను బండ రాయితో కొట్టి చప్పి అనంతరం తండ్రి సుభాష్ (42) ఉరేసుకున్నాడు. భార్య మంజుల( 35) ఇంటి నుంచి వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురైన సుభాష్ ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే ఇంత దారుణానికి ఒడిగట్టాల్సిన అవసరం ఏమై ఉంటుందనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. తండ్రి, పిల్లల మృతితో మల్కాపూర్ లో విషాదఛాయలు అలుముకు న్నాయి. కొండాపూర్ సీఐ వెంకటేష్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. భార్య మంజుల (35)కి వేరొకరితో వివాహేతర సంబంధం ఉండటం వల్ల, తన పిల్లలు తనకు పుట్టలేదేమో అనే అనుమానంతో పిల్లలను చంపి తాను ఉరి వేసుకుని మూడు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కొండాపూర్ మండలం గారకుర్తి గ్రామానికి చెందిన బాయికాడి సుభాష్ (45) సాయి నగర్ కాలనీలో నివాసం ఉంటూ సదాశివపేట్ మండలంలోని ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. భార్య భర్తలు తరచూ గొడవ పడుతూ ఉండేవారని తెలిపారు. భార్యకు ఇతరులతో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో భర్త సుభాష్ ఇంటి ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సమాచారం. తన భార్య అక్రమ సంబంధం వేరే వారితో ఏర్పరచుకోవడం తో వారి ఇద్దరి మధ్య కలహాలు ఏర్పడి మంజుల ఇంటి నుంచి వెళ్లిపోయిందని తెలిపారు. ఇంటి నుంచి భార్య వెళ్లిపోవడంతో సుభాష్ మనస్థాపానికి గురై పిల్లలు తనకు పుట్టలేదని భావించి మొదటగా తన ఇద్దరు పిల్లలను "బండరాయితో" కొట్టి చంపి తాను ఉరి వేసుకుని చనిపోయాడు. ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో ఇంటి ఓనర్‌కి స్థానికులు సమాచారం ఇవ్వగా డోర్ పగలగొట్టి చూడగా కుళ్లిపోయిన స్థితిలో మృతదేహాలు లభ్యమయ్యాయి. విషయాన్ని స్థానికులు 100 కాల్ చేసి సమాచారం అందించారు. దీంతో కొండాపూర్ సీఐ వెంకటేష్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. తన ఆత్మహత్య, పిల్లల హత్యలకు సంబంధించి నాలుగు పేజీల సూసైడ్ నోట్ లభించినట్లు తెలిపారు. సుభాష్ సూసైడ్ నోట్ రాసి చనిపోవడంతో సూసైడ్ నోట్ ను సేకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసుల దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రైతులు సలహాలు, సూచనలు పాటిస్తే అధిక లాభాలు



**మొయినాబాద్, మే 5 (జనం సాక్షి) :** రైతులు శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటించినప్పుడు పండించే పంటల్లో అధిక లాభాలు పొందే అవకాశం ఉందని రాజేంద్రనగర్లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రగతికుమారి, డాక్టర్ రవీందర్లు అన్నారు. సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం పెద్దమంగళారం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి అనురాధా ఆధ్వర్యంలో రైతుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రగతికుమారి (అగ్రనామిస్ట్), డాక్టర్ రవీందర్ (మృదిక శాస్త్రవేత్త), పీహెచ్ఎ వ్యవసాయ విద్యార్థులు సాయిరాం, నలబోలు వందనలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతుల సమస్యలు తెలుసుకోని పంట మార్పిడి భూసార పరీక్షలు ఎరువుల వాడకం, నీటి ఆధార వంటి పద్దులపై సూచనలు, సలహాలు తెలిపారు. సమస్యలను అధికారుల వద్ద తెలుసుకున్నప్పుడే నష్టాపాలు కాకుండా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనురాధా, ఏఈవో కుమార్, మాజీ జెడ్పీటీసీలు శ్రీకాంత్, నాయకులు కొంపల్లి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేయాలి



**నర్సాపూర్, మే 5 (జనం సాక్షి) :** సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేయాలని రసాయన ఎరువులను పూర్తిగా తగ్గించాలని చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ఎం. శాంతి, రవీందర్ లు రైతులకు సూచించారు. సోమవారం నర్సాపూర్ మండలంలోని పెద్ద చింతకుంటలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా రైతులకు సాంకేతిక వ్యవసాయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు శాస్త్రవేత్త ఎం. శాంతి మాట్లాడుతూ ప్రతి రైతు పంటలు సాగు చేసుకునే ముందు భూముల మట్టి నమూనాలను పరీక్షించుకోవాలని. పరీక్షల అనంతరం రిపోర్టుల ఆధారంగా పంటలు సాగు చేసుకోవాలన్నారు. మోతాదుకు మించి యూరియా అవసర ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. అలాగే శాస్త్రవేత్త రవీందర్ నాయక్ మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే ముందు నాణ్యత ప్రమాణాలు తెలుసుకోవాలన్నారు. తదితర పంటల యజమాన్య పద్ధతులు సస్యరక్షణ చర్యలు పురుగుల మందు వాడకం, పంటల మార్పిడి వంటి అంశాలపై రైతులకు వివరించారు. నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఏడి సంధ్యారాణి మాట్లాడుతూ రైతులు తమ భూముల వివరాలను ఏఈఓ ల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకొని ఫార్మర్ ఐడి పొందాలని సూచించారు. పలువురు రైతులు తమ సందేహాలను అడిగి శాస్త్రవేత్తల ద్వారా నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని దీపిక, ఏఈఓలు లక్ష్మి, వ్యవసాయ కళాశాల విద్యార్థులు నాగమణి, హరీష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జాతీయోద్యమంలా జై బాపూ జై భీమ్ జై సంవిదాన్

- అల్వాల్లో కాంగ్రెస్ జిల్లా స్థాయి సమావేశం
- నేతలు కార్యకర్తల్లో నూతనోత్తేజం



**అల్వాల్, మే 5 (జనంసాక్షి) :** అల్వాల్ విబిఆర్ గార్డెన్లో సోమవారం జిల్లాస్థాయి కాంగ్రెస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐసిసి కార్యదర్శి విష్ణునాథ్ పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా డిసిసి ప్రెసిడెంట్ హరివర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమాన్ని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నిర్వహించారు. మీ సేవ నుండి భారీ ర్యాలీగా తరలివచ్చిన నేతలు కార్యకర్తలు మొదట గోల్నాక చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికకి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై భీమ్ జై బాబు జై సంవిధాన్ జాతీయ ఉద్యమంగా ప్రభలుతూ జిల్లా నేతలు కార్యకర్తలకు ఉత్సాహం నింపుతుందని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తున్న బిజెపి రానున్న రోజులలో ప్రతి ఒక్కరూ బుద్ధి చెప్తారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను పూర్తిగా దోచుకుందని ఆరోపించారు. గత ఎన్నికల్లో నగర ప్రజల తీర్పు వేరేలా ఉన్నా రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగననను కేంద్రం కాపీ కొట్టి ప్రజలను మభ్యపెట్ట చూస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలలో తీసుకపోవాలని ఉచిత బస్సు సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ, భూ భారతి ప్రజలలో ఏళ్ల తరబడి పాతుకుపోయే పథకాలని కొనియాడారు. ఎన్నికలు ఏవైనా జిల్లాలో పనిచేసే వారికే అర్హత ఉంటుందని రానున్న రోజుల్లో ప్రతి కార్యకర్తకు గొప్ప అవకాశాలు లభించనున్నాయని మాయంపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కూనశ్రీశైలం గౌడ్, సుధీర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, బండి రమేష్, నర్సారెడ్డి, భాస్కర్, నక్క ప్రభాకర్ గౌడ్, ఉస్మా షకీరా, శోభ నాయుడు, పారిజాతం, లక్ష్మక్క స్థానిక నాయకులు మచ్చ బొల్లారం డివిజన్ అధ్యక్షుడు రాజ్ జితేందర్ నాథ్, లక్ష్మీకాంతరెడ్డి, అశోక్ రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేష్, ప్రేమ్ కుమార్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, సంజీవ్ కుమార్, కృష్ణ గౌడ్, వీనస్ మేరీ, కామేశ్వరి, రాణి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ ఆర్థిక అభివృద్ధికి రైతు వెన్నెముక

- కేంద్ర రోడ్డు రవాణ, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ




**షాద్‌నగర్, మే 5 (జనంసాక్షి) :** దేశ ఆర్థిక అభివృద్ధికి రైతే వెన్నెముక అని మారుతున్న నేటి ఆధునిక ప్రపంచంలోబయోచార్ కోర్ సేంద్రియ విధానం రైతులకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు సోమవారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హ శాంతి వనంలో బయోచారు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని కేంద్ర మరియు రాష్ట్ర మంత్రులతో కలిసి ప్రారంభించారు బయోచార్ కాల్ విధానం ద్వార గ్రామీణ ప్రాంతంలో చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, దీనితోపాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించిన వారమవుతామని అన్నారు. హర్ట్ ఫుల్ నెస్ కన్హ శాంతి వనంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్గారి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఫుల్ నెస్ గ్లోబల్ గైడ్ కమలేష్ ఢీ పాటిల్, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి, రాష్ట్ర రాష్ట్ర మంత్రులు డి. శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీలు డీకే అరుణ, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, అనిరుద్ రెడ్డి, యేన్నం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, స్థానిక బిజెపి, కాంగ్రెస్ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, కొమ్ము కృష్ణ, ఏఎంసి డైరెక్టర్ సి నర్సింలు, మంకాల శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రజాఫ్రంట్ బలోపేతానికి ముందుకు రావాలి

- జిల్లా ప్రజా ఫ్రంట్ అధ్యక్షులు నాగభూషణం




**నవాబుపేట, మే 5 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లాలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ అర్ నాగభూషణం కో కన్వీనర్లు మెంతేన సంజీవన్న రమాదేవి అంబన్న వరంగల్ హన్మకొండ జిల్లా కార్యదర్శి ప్రవిన్ కుమార్ కో కన్వీనర్ రాంబాబు బానోతు రామారావుతో పాటు తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లాల అధ్యక్షులు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు నాగభూషణం హైదరాబాద్ జనరల్ సెక్రటరీ కోల్లురి అంజన్న భువనగిరి రాష్ట్ర కమిటీ సభ్యుడు కావాలి యాదయ్య ఉమ్మడి మాహబుబ్ నాగర్ జిల్లా కార్యదర్శి సుధాకర్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మేకల ఏల్లన్న హన్మకొండ వరంగల్ జిల్లాఅధ్యక్షుడు ప్రవిన్ కూమార్ జనగాం కుమార్ సోమన్న అదిలాబాద్ జిల్లా బానోతు రామారావు కోకన్వీనర్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జైపాల్ సింగ్ జనగాం జిల్లాఅధ్యక్షుడు పాకాల వేంకన్న పేద్దపల్లిజిల్లా అధ్యక్షుడుగుమ్మడి కోమురయ్య భూపాలపల్లిజిల్లా అధ్యక్షురాలు పర్వతక్కకార్యదర్శి పి కే కిరణ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముత్తయ్య కోల్లు అంజయ్య ప్రధానకార్యదర్శితెలంగాణప్రజా ఫ్రంట్ జిల్లా రాష్ట్ర కమిటీ సమావేశంలో సమీక్ష సమావేశం నిర్వహించారు తెలంగాణ ప్రజా ఫ్రంట్ మేధావులు వివిధ జిల్లాల బాధ్యులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 5 (జనం సాక్షి) :** జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో వేసవి శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ జిల్లాలో నిర్వహిస్తున్న 50 వేసవి శిబిరాల నిర్వహణ తీరు గురించి అదనపు కలెక్టర్ శ్రీసంచిత్ గంగ్వార్, విద్యాశాఖ అధికారి గోవింద రాజులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్,మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 15 రోజులు పాటు కొనసాగే శిక్షణలో రోజువారి అంశాలను ప్రాధాన్యత క్రమంలో నిర్వహించాలని ప్రతి కేంద్రానికి నలుగురు వాలంటీర్లను తప్పనిసరిగా నియమించుకొని 100 మంది విద్యార్థులు ప్రతిరోజూ హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదే అని అన్నారు. ప్రతిరోజు ప్రధానోపాధ్యాయుడితో పాటు సీనియర్ ఉపాధ్యాయులు క్యాంపును సందర్శించి ఆంగ్లం, గణితము, సైన్స్ ఎక్స్ పైర్ మెంట్లను నిర్వహించుటకు తగు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అవసరమైన సందర్భంలో స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకోవచ్చని సూచిస్తూ కేజీబీవీలో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ సమ్మర్ క్యాంపు ను మరింత పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో స్థానిక మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, అకాడమీక్ మానీటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్, జీసిడిఓ నర్మద పాల్గొన్నారు.

## అజీజ్‌నగర్‌లో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్




**మొయినాబాద్, మే 5 (జనం సాక్షి) :** యువత క్రీడలు ఆడడం వలన శరీర దారుణ్యానికి ఎంతో దోహెూదా పడతాయని రైతు సంఘం అధ్యక్షుడ పట్లోళ్ల చెన్నారెడ్డి అన్నారు. సోమవారము మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ గ్రామంలో మాజీ సర్పంచ్ స్వర్గీయ పట్లోళ్ల వెంకట్ రెడ్డి మల్లారెడ్డి, జ్ఞాపకార్థంగా జిల్లాస్థాయి పివిఆర్ క్రికెట్ మెమోరియల్ టోర్నమెంట్ను వెంకట్ రెడ్డి కుమారుడు చేన్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ఆయామండలాల నుంచి 12 క్రికెట్ జట్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం అజీజ్ నగర్ లోని క్రికెట్ గ్రౌండ్లో క్రీడలను రైతు సంఘం అధ్యక్షుడు చెన్నారెడ్డి ప్రారంభించారు. మొదటి రోజు సురంగల్ అజీజ్ నగర్ గ్రామాలు ఆటలను ఆడారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించినప్పుడే ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ప్రస్తుత కాలంలో క్రికెట్ ఆటలు ఎంతో అద్భుతమైనదని ఉన్నారు. క్రీడలు ఆడడం వలన శరీర దారిధ్యానికి ఎంతో దోహదపడుతుందని సూచించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికి తీసేందుకు క్రీడల పోటీలు ఎంతో కృషి అవుతాయని అన్నారు. క్రీడలు ఆడే యువకులు గెలుపు ఓటములు సమానంగా తీసుకొని కలిసిమెలిసి ఆడాలని పేర్కొన్నారు. క్రీడల పోటీలలో పాల్గొన్న యువకులు స్నేహ సంబంధాలు పొందుతాయని పేర్కొన్నారు. పట్లోళ్ల బిందు రెడ్డి, వెంకట్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దళిత యువకుడిపై దాడి హేయమైన చర్య

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- మతోన్మాదుల చేతిలో గాయపడ్డ దళిత యువకుడిని పరామర్శ
- నిందితులను కఠినంగా శిక్షించాలని చేర్యాలలో సీపీఐ రాస్తారోకో



**చేర్యాల, మే 5 (జనంసాక్షి) :** చేర్యాల మండలం వేచరేణి ఎల్లదాస్ నగర్ లో బేడ బుడిగ జంగాల కులానికి చెందిన దళిత యువకుడు ఉబిది అజయ్ పై బిజెపి, ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ కు చెందిన మతోన్మాద గుండాలు చేసిన దాడి సంఘటనను సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తీవ్రంగా ఖండించారు. సోమవారం చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో దళిత యువకుడిని, అతని తల్లిని సిపిఐ బృందం పరామర్శించి అతనికి, వాళ్ల తల్లికి నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం అజయ్ పై దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో అంగడి బజారు ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ ఘటన విషయంలో బిజెపి పెద్దలు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ రఘునందన్ రావు లు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారనే అనుమానం ఉన్నదని ఆరోపించారు. దాడిలో ఇరవై మందికి పైగా ఉంటే తొమ్మిది మందిని మాత్రమే అరెస్టు చేసి మిగతా వారిని ఇంకా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నరసింహ చారి, గోమరపు నర్సయ్య, ఎగుర్ల ఎల్లయ్య, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

### వస్త్రాలను అందించిన ఆముదాల మల్లారెడ్డి

దాడి సంఘటన స్థలానికి సిపిఎం బృందం వెళ్లి పరిశీలించి బాధితునితో మాట్లాడి అతని కుటుంబాన్ని, అతని పరిస్థితిని చెప్పి వస్త్రాలను అందించారు. ఏలదాస్ నగర్ నుండి చేర్యాల అంబేద్కర్ సెంటర్ వరకు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు బైకు ర్యాలీని చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఐ(ఎం) పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ.. దళితుడైన నిస్సహాయ అమాయకుడిని పావుగా ఎంచుకొని భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్ అని నినాదాలు చేస్తూ బట్టలూడదీసి నగ్నంగా ప్రదర్శన చేయించడం దుర్మార్గమైన చర్య అని, దీనిని మేధావులు ప్రగతిశీల వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్,శెట్టిపల్లి సత్తిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో,అమ్ముల బాల నరసయ్య, ఆలేటి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.




## స్విగ్గీ 'జీనీ' సేవలు బంద్

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ కీలక నిర్ణయం తీసుకుంది. వస్తువుల పికప్ అండ్ డ్రాప్ కోసం తీసుకొచ్చిన 'స్విగ్గీ జీనీ' సేవలను నిలిపివేసింది. గతంలో 70 నగరాల్లో ఈ సర్వీసు అందుబాటులో ఉండగా.. బెంగళూరు, ముంబయి, దిల్లీ వంటి చోట్ల ప్రస్తుతం యాప్‌లో ఈ సేవలు కన్పించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో జీనీ సర్వీసు ఉన్నప్పుడు.. దాన్ని ఎంచుకుంటే 'తాత్కాలికంగా అందుబాటులో లేదు' అనే సందేశం దర్శనమిస్తోంది. దీనిపై స్విగ్గీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అయితే, ఈ సేవల నిలిపివేత తాత్కాలికమేనని సామాజిక మాధ్యమాల్లో ఓ యూజర్ అడిగిన ప్రశ్నకు బదులిస్తూ వెల్లడించింది. తిరిగి ఎప్పుడు అందుబాటులోకి తెస్తారన్న దాన్ని మాత్రం చెప్పలేదు. కాగా.. దేశవ్యాప్తంగా జీనీ సేవలను నిలిపివేశారా? లేదా ఎంపిక చేసిన నగరాల్లోనే అందిస్తారా? అనే దానిపై మాత్రం స్పష్టత లేదు. నగరాల్లో ఒక చోటు నుంచి మరో చోటుకు వస్తువుల పికప్ అండ్ డ్రాప్ కోసం 2020 ఏప్రిల్‌లో స్విగ్గీ ఈ జీనీ సేవలను ప్రారంభించింది. ఆ తర్వాత 70 నగరాలకు దీన్ని విస్తరించింది. కాగా.. స్విగ్గీ ఇటీవలే తన 10 నిమిషాల ఫుడ్ డెలివరీ సేవలు 'బోల్ట్'ను మరిన్ని నగరాలకు విస్తరించింది. దేశవ్యాప్తంగా 500కు పైగా నగరాలు, పట్టణాల్లో ఈ సేవలు అందిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా 'జీనీ' సర్వీసులను నిలిపివేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే, గతంలోనూ ఈ కంపెనీ ఓసారి పికప్ అండ్ డ్రాప్ సేవలను తాత్కాలికంగా పక్కనబెట్టింది. 2022లో ఫుడ్ డెలివరీ, ఇన్‌స్టామార్ట్ సేవలకు డిమాండ్ పెరిగినప్పుడు 'జీనీ' సర్వీసును నిలిపివేసింది. ఇక, నేటి స్టాక్ ట్రేడింగ్‌లో స్విగ్గీ షేర్లు రాణిస్తున్నాయి. బోల్ట్ సేవల విస్తరణ నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో నిఫ్టీలో ఈ కంపెనీ షేరు విలువ 4.75శాతం పెరిగి రూ.319.65 వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ నాలుగో త్రైమాసికం ఫలితాలు మే 9వ తేదీన వెల్లడి కానున్నాయి.




## లాభాల్లో ముగిసిన సూచీలు..

- 24,450 ఎగువకు నిఫ్టీ
- భారీగా తగ్గిన చమురు ధరలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో మగిశాయి. విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, అంతర్జాతీయంగా వాణిజ్య ఘర్షణలు తగ్గుముఖం పట్టిన వేళ మన సూచీలు రాణించాయి. భారత్- అమెరికా మధ్య కూడా త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరొచ్చన్న అంచనాలు కూడా ఇందుకు తోడయ్యాయి. అంతర్జాతీయ విపణిలో క్రూడాయిల్ సరఫరాను పెంచేందుకు ఒపెక్ం దేశాలు నిర్ణయిం చడంతో చమురు ధరలు భారీగా తగ్గాయి. ఇది కూడా సెంటిమెంట్‌ను బలపరిచింది. అదానీ గ్రూప్ షేర్లతో పాటు ఎంపిక చేసిన బ్యాంక్, ఆటో షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. సెన్సెక్స్ ఉదయం 80,661.62 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,501.99) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,049.03 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 294.85 పాయింట్ల లాభంతో 80,796.84 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 114 పాయింట్ల లాభంతో 24,461.15 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.27గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎటర్నల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కోటక్ మహీంద్రా, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 60 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర 3,318 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



## స్కైప్ సేవలు నేటితో బంద్..

- స్కైప్‌మీ నుంచి షట్‌డౌన్ వరకు!

ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్‌కు చెందిన వీడియో కాన్ఫరెన్సింగ్ ప్లాట్‌ఫామ్ స్కైప్ సేవలు నేటితో పూర్తిగా నిలిచిపోనున్నాయి. జూమ్ మీటింగ్స్, వాట్సప్ కాల్స్ రాకముందు వీడియో కాన్ఫరెన్స్ అంటేనే.. తొలుత అందరికీ గుర్తొచ్చే స్కైప్ సేవలు పూర్తిగా కనుమరుగుకానున్నాయి. దాదాపు రెండు దశాబ్దాల పాటు ప్రపంచవ్యాప్తంగా సేవలందించిన స్కైప్.. నేటితో మూగబోనుంది. కోవిడ్ తర్వాత చాలామందికి వీడియో కాన్ఫరెన్స్ అవసరం ఏర్పడి జూమ్ వంటివి పరిచయం అయ్యాయి. కానీ, అప్పటికే ఎన్నో ఏళ్ల నుంచి స్కైప్ వీడియో కాన్ఫరెన్స్ సేవలందిస్తోంది. సాధారణ ఫోన్ కాల్‌లో ఇంటర్నేషనల్ కాల్స్ మాట్లాడడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా ఉన్న రోజుల్లో.. వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రొటోకాల్‌ను ఉపయోగించి స్కైప్ సేవలందించేది. 2003లో స్కైప్ టెక్నాలజీస్ దీన్ని నెలకొల్పింది. 2011లో మైక్రోసాఫ్ట్ ఈ సర్వీసుల్ని కొనుగోలు చేసింది. ఏదైనా సెర్చ్ చేయి అని చెప్పడానికి మనలో చాలామంది 'గూగుల్ చేయి' అనడం రివాజు. అలాంటిది వీడియో కాల్ చేయి అనడానికి అప్పట్లో 'స్కైప్‌మీ' అనేవారు. అంతగా కొన్ని కోట్ల మందికి స్కైప్ చేరువైంది. 2008 నాటికి 400 మిలియన్ రిజిస్టర్ యూజర్లతో ఓ వెలుగు వెలిగింది. ఈ సేవల్ని విండోస్ పీసీలు, స్మార్ట్‌ఫోన్‌లు, ఎక్స్‌బాక్స్ కన్సోల్స్‌కు కూడా మైక్రోసాఫ్ట్ జోడించింది. 1 బిలియన్ యూజర్లకు చేరుకోవాలని నాటి సీఈఓ టోనీ బేట్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో ఎప్పటికప్పుడు ఇంటర్‌ఫేస్‌లో మార్పులు చేశారు. తరచూ అప్‌డేట్‌లు ఇవ్వడం వంటివి యూజర్లకు చిరాకు తెప్పించాయి. స్కైప్ పతనం ఇక్కడే ప్రారంభం అయ్యింది. వాట్సప్, ఫేస్‌బుక్ మెసేంజర్, యాపిల్ ఫేస్‌టైమ్, సిగ్నల్ వంటివి కూడా స్కైప్‌కు పోటీగా వచ్చాయి. అంతేకాదు.. మైక్రోసాఫ్ట్ టీమ్స్‌ను లాంచ్ చేసినప్పటినుంచి స్కైప్‌కు అంతర్గతంగానూ పోటీ మొదలైంది. దీంతో స్కైప్‌కి ఉన్న ఆదరణ క్రమంగా తగ్గుతూ వచ్చింది. వాస్తవానికి కొవిడ్ సమయంలో స్కైప్‌కు ఊహించనిరీతిలో అవకాశం లభించింది. దాన్ని అందిపుచ్చుకోవడంలో విఫలం అయ్యింది. ఆ అవకాశాన్ని జూమ్ సమర్థంగా వినియోగించుకోగలిగింది. స్కైప్‌లో చిన్నపాటి సాంకేతిక సమస్యలు, వినియోగించడంలో క్లిష్టంగా ఉండడం జూమ్‌కు కలిసొచ్చింది. మైక్రోసాఫ్ట్ కూడా టీమ్స్‌పై దృష్టిసారించి స్కైప్‌ను విస్మరించింది. ఈ క్రమంలో 2025 నాటికి స్కైప్ నెలవారీ యూజర్ల సంఖ్య 23 మిలియన్‌లకు పడిపోయింది. ఈ నేపథ్యంలో స్కైప్‌ను నిలిపివేయాలని మైక్రోసాఫ్ట్ నిర్ణయించింది. నేటినుంచి చరమగీతం పాడనుంది. స్కైప్ యూజర్లను టీమ్స్‌కు మారాలని సూచిస్తోంది.

## భారత 'యాపిల్' ఇక అమెరికాకే..!

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌ల కారణంగా ఆ దేశ మార్కెట్‌ను భారత్ తయారీ యాపిల్ ఫోన్లు ఆక్రమించనున్నాయి. ఈ ఏడాది జూన్ త్రైమాసికం నాటికి భారత్‌లోని ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీల నుంచి కనీసం 12 -14 బిలియన్ డాలర్ల ఫోన్లను అక్కడికి ఎగుమతి చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ త్రైమాసికం తర్వాత కూడా ఇదే స్థాయిలో ఎగుమతులు చేయగలిగితే 2026 ఆర్థిక సంవత్సరానికి 40 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లు భారత్ ఎగుమతి చేసినట్లు అవుతుంది. మన దేశంలో తయారయ్యే 100 యాపిల్ ఫోన్లలో 80 ఫోన్లు అమెరికాకే చేరనున్నాయి. "2024లో జూన్ త్రైమాసికంలో దాదాపు 1.1 కోట్ల ఐఫోన్లు విక్రయించాం. అంటే సగటున ఒక దాని ధర 1,100 బిలియన్ డాలర్లు అనుకొన్నా.. దాని విలువ 12.1 బిలియన్ డాలర్లు. వాస్తవానికి యాపిల్ అతితక్కువ విక్రయాలు జరిపింది ఆ త్రైమాసికంలోనే. అంటే ఈసారి 12 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విక్రయించొచ్చు. ఇక భారత మార్కెట్లో ఈ ఫోన్ల డిమాండ్ చాలా వేగంగా పెరుగుతోంది" అని ఓ నిపుణుడు వెల్లడించాడు. ఇటీవల కంపెనీ సీఈవో టిమ్ కుక్ కూడా ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికా మార్కెట్లో జూన్ త్రైమాసికంలో విక్రయించే ఐఫోన్లలో అత్యధికంగా భారత్‌లో తయారైనవే ఉంటాయని.. అదే ఐపాడ్స్, మ్యాక్‌బుక్, యాపిల్ వాచ్‌లు, ఎయిర్‌పాడ్స్ వంటివి మాత్రం వియత్నాం నుంచి దిగుమతి చేసుకొంటామన్నారు. గతంలో భారత్‌లో తయారుచేసిన ఐఫోన్లు యూకే, తుర్కియే, జపాన్ వంటి మార్కెట్లకు వెళ్లేవి. కానీ, వాటిని ఇప్పుడు రీరూట్ చేశారు. ఇప్పుడు ఎగుమతుల డిమాండ్‌ను అందుకోవాలంటే యాపిల్ భారత్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న 22 బిలియన్ డాలర్ల నుంచి గణనీయంగా పెంచాల్సి ఉంటుంది. ఇప్పటికే భారత్‌లోని దాని భాగస్వాములు అదే పనిలో ఉన్నారు. టాటా ఎలక్ట్రానిక్స్‌కు చెందిన హొసూర్ కొత్త ఫ్యాక్టరీ ఇప్పటికే పనిచేయడం మొదలుపెట్టింది. ఇక్కడ పాత తరం ఐఫోన్లను అసెంబ్లింగ్ చేస్తున్నారు. ఇక ఫాక్స్‌కాన్ న్యూబెంగళూరు ఫ్యాక్టరీని 2.8 బిలియన్ డాలర్లతో ఏర్పాటుచేసింది. చైనా బయట ఉన్న అతిపెద్ద ఐఫోన్ తయారీ కేంద్రం ఇది. త్వరలోనే పని మొదలుపెట్టవచ్చని భావిస్తున్నారు. గతేడాది భారత్ 4-4.5 కోట్ల ఐఫోన్లను తయారుచేసింది. ఇవి ప్రపంచవ్యాప్తంగా మొత్తం విక్రయాల్లో 20శాతం వరకు ఉంటాయి. ఇక్కడ చేసిన వాటిల్లో 1.5 కోట్ల వరకు అమెరికాకు, 1.3 కోట్లు ఇతర విదేశీ మార్కెట్లకు, 1.2 కోట్ల ఫోన్లు దేశీయ మార్కెట్లో విక్రయించింది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 4.65 | ₹ 4.57 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| | |
| --- | --- |
| ₹ 87,750 (22 క్యారెట్లు) | ₹ 95,730 (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,08,000

## బోగస్ ఐటీ క్లెయిమ్‌లు గుర్తించండి

- ఐటీ విభాగానికి సీబీడీటీ ఆదేశాలు

దిల్లీ: టాప్ అడ్వాన్స్ ట్యాక్స్ పేయర్ల (ఎక్కువ మొత్తంలో ముందస్తుగా పన్ను చెల్లిస్తున్న వారు)ను దగ్గరగా పర్యవేక్షించాలని ఆదాయపు పన్ను (ఐటీ) విభాగానికి సీబీడీటీ (కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి) ఆదేశాలు జారీ చేసింది. అలాగే మినహాయింపులు, తగ్గింపులు కోరుతూ చేసే బోగస్ క్లెయిమ్‌లను గుర్తించడం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లను పెంచే వ్యూహాన్ని అనుసరించాలని సూచించింది. సీబీడీటీ ఇటీవల 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర కార్యాచరణ ప్రణాళిక (సీఏపీ)ను విడుదల చేసింది. ఇది ఆదాయ సేకరణకు సంబంధించి విభాగంలో కీలక పనితీరు ప్రాంతాలను నడిపించడానికి మార్గదర్శకంగా పని చేస్తుందని తెలిపింది. ఫిబ్రవరిలో సమర్పించిన బడ్జెట్ అంచనాల ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రత్యక్ష పన్నుల విభాగం కింద ఐటీ విభాగానికి కేంద్ర ప్రభుత్వం రూ.25.20 లక్షల కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించింది.

## అవి ఉగ్రక్యాంపులు కావు.. పౌరుల నివాసాలు

### పాక్ మంత్రి డైరెక్షన్‌లో మీడియా డ్రామా!

నియంత్రణ రేఖ వద్ద ఉగ్రస్థావరాలు లేవని చెప్పేందుకు పాక్ నానా అవస్థలు పడుతోంది. తాజాగా ఆ దేశానికి చెందిన సమాచార ప్రసార శాఖా మంత్రి అతావుల్లా తరార్ కొందరు స్థానిక, అంతర్జాతీయ జర్నలిస్టులను తీసుకొని నియంత్రణ రేఖ సమీపంలో పర్యటించారు. వారికి ఏవో కొన్ని లొకేషన్లు చూపించి వీటిని భారత్ ఉగ్రక్యాంపులుగా పేర్కొంటోందని ఓ పేలవ వాదన చేశారు. అంతేకాదు.. అవన్నీ పౌర నివాసాలని వెల్లడించారు. పాక్ సమాచారశాఖ ఆధ్వర్యంలో ఈ పర్యటన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన మీడియా సిబ్బందిని స్థానికులతో మాట్లాడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్ ఆధార రహిత ఆరోపణలు చేస్తోందన్నారు. తాము అన్ని ఆధారాలను జాతీయ, అంతర్జాతీయ మీడియా ఎదుట ఉంచామన్నారు. పాక్ బాధ్యతాయుతమైన దేశమన్నారు. తాము శాంతికి మద్దతు ఇచ్చే దేశమన్నారు. సార్వభౌమత్వం కాపాడుకోవడానికి పాక్ ఎంత వరకు అయినా వెళుతుందన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం తమపై 36 గంటల్లోగా దాడి చేయవచ్చని కొన్నాళ్ల క్రితం అతావుల్లా తరార్ ప్రకటించి సంచలనం సృష్టించారు. దిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) సమీక్ష నిర్వహించిన రోజే ఈ ప్రకటన చేయడం గమనార్హం.




## భారత్‌తో యుద్ధం పాక్‌కు

# శరాఘాతమే..

### ఉదిక్తతలతో ఆదేశ ఆర్థిక వ్యవస్థకు భారీ నష్టం: మూడీస్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత్‌తో ఉద్రిక్తతలు కొనసాగితే అవి.. పాక్ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తాయని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ హెచ్చరించింది. ఈ మొత్తం వ్యవహారంలో భారత్‌తో పోల్చుకంటే అదే తీవ్రంగా నష్టపోతుందని విశ్లేషించింది. వృద్ధి రేటు మందగించడం.. నిధుల సేకరణకు పాక్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఇబ్బందులు వంటివి తలెత్తుతాయని వెల్లడించింది. పాక్‌కు బాహ్య అప్పుల లభ్యత పరిమితమైపోవడంతోపాటు.. ఆ దేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు కరిగిపోతాయని మూడీస్ హెచ్చరించింది. ఇప్పుడు విదేశీ అప్పుల చెల్లింపులకు అవి సరిపోని పరిస్థితి నెలకొన్నట్లు వెల్లడించింది. ఈ పరిస్థితుల్లో కూడా ఆ దేశం ఐఎంఎఫ్ నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. మరోవైపు భారత ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉండటంతోపాటు.. స్థిరమైన వృద్ధిరేటును నమోదు చేస్తుందని వెల్లడించింది. దీనికి తోడు నాణ్యమైన ప్రభుత్వ వ్యయాలు, ప్రజల వినిమయ శక్తి చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఉంటుందన్నారు. ప్రస్తుత ప్రాంతీయ ఉద్రిక్తతల ప్రభావం అతి స్వల్పంగానే ఉంటుందన్నారు. "భారత ఆర్థిక కార్యకలాపాల్లో పెద్దగా ఇబ్బందులు ఏమీ ఉంటాయని అనుకోము. ఎందుకంటే దానికి పాక్‌తో ఉన్న ఆర్థిక సంబంధాలు అతి తక్కువ. దాని మొత్తం ఎగుమతుల్లో ఇస్లామాబాద్‌కు వెళ్లేవి 0.5శాతం మాత్రమే. ఇక మా జియోపొలిటికల్ అంచనా ప్రకారం భారత్-పాక్ మధ్య పరిమిత స్థాయిలోనే సైనిక ప్రతిస్పందనలు ఉండొచ్చు. ఇక సమయాన్ని బట్టి అప్పుడప్పుడు ఇవి ఎగసిపడొచ్చు. ఇరుదేశాలకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నుంచి ఇలానే జరుగుతోంది. అంతేకానీ, విస్తృత స్థాయి సైనిక ఘర్షణకు ఇవి దారితీయవు" అని పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల సంబంధాలు అతి స్వల్పస్థాయికి పడిపోయాయి. పరస్పరం పోర్టుల్లోకి నౌకలను నిషేధించాయి. ఎగుమతులు, దిగుమతులను నిలిపేశాయి.



## 7 నుంచి రష్యాలో జిన్‌పింగ్ పర్యటన



బీజింగ్, మాస్కో: చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఈ నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ రష్యాలో పర్యటించనున్నారు. రష్యా విక్టరీ డే పరేడ్‌లో పాల్గొనడంతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చించనున్నారని ఆదివారం విడుదలైన అధికారిక ప్రకటన వెల్లడించింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తరువాత జిన్‌పింగ్.. రష్యాలో పర్యటించనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నెల 9వ తేదీన జరిగే రష్యా విక్టరీ డే పరేడ్‌లో బ్రెజిల్, వెనెజువెలా, వియత్నాం తదితర 20 దేశాలకు చెందిన నేతలు పాల్గొననున్నారు. పహల్గాం ఉగ్ర దాడి తదనంతర పరిణామాల నేపథ్యంలో ఈ పరేడ్‌లో పాల్గొనాల్సిన మన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. తన పర్యటనను రద్దు చేసుకున్నారు.

## భాజపా ఎంపీపై కోర్టు ధిక్కరణ పిటిషన్..

### కొట్టేసిన అత్యున్నత న్యాయస్థానం

దిల్లీ: భాజపా ఎంపీ నిషికాంత్ దూబేపై కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం స్పందిస్తూ..ఓ షార్ట్ ఆర్డర్‌ను పాస్ చేస్తామని వెల్లడించింది. వక్ఫ్ సవరణ చట్టం, బిల్లులపై రాష్ట్రపతికి గడువు విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై భాజపా ఎంపీ నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలపై సుమోటోగా కోర్టు ధిక్కరణ కేసు నమోదుచేయాలంటూ సుప్రీంకోర్టులో ఓ న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. 'సుప్రీం'పై దూబే చేసిన వ్యాఖ్యలు పూర్తిగా న్యాయవ్యవస్థను అవమానించేలా ఉన్నాయని.. కాబట్టి అతడిపై కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాలంటూ న్యాయవ్యవస్థను కోరారు. కాగా ఈ పిటిషన్‌ను స్వీకరించబోమని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. అయితే ఎంపీ వ్యాఖ్యలపై ఓ షార్ట్ ఆర్డర్‌ను పాస్ చేసి.. కారణాలను నమోదు చేయాలని ఆదేశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలపడానికి రాష్ట్రపతికి, గవర్నర్లకు మూడు నెలల గడువు విధిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే.


## యుద్ధం వస్తే పాక్ కథ నాలుగు రోజుల్లోనే తేలిపోతుంది

### బాబా రాందేవ్

భారత్-పాక్‌కు మధ్య ఉద్రక్తతలు కొనసాగుతున్న వేళ యోగా గురు బాబా రాందేవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే అంతర్గత సంఘర్షణలతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్ తనంతట తానుగా విచ్ఛిన్నమవుతుందన్నారు. బలూచ్ ప్రజలు స్వాతంత్ర్యం కోసం డిమాండ్ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. పాక్‌కు పోరాడే శక్తి లేదని.. భారత్‌తో యుద్ధం జరిగితే ఆ దేశం నాలుగు రోజులు కూడా నిలవలేదని ఎద్దేవా చేశారు. మరికొన్ని రోజుల్లో మనం కరాచీ, లాహోర్‌లలో గురుకులాలను నిర్మించాల్సి ఉంటుందని భావిస్తున్నట్లు రాందేవ్ బాబా పేర్కొన్నారు. పొరుగుదేశం తన సైన్యంపై విశ్వాసం కోల్పోయిందని.. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ చేసే ప్రతీకార దాడుల గురించి ఆ దేశ నాయకులు భయపడుతున్నారన్నారు. భాజపా జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి పాక్‌పై విమర్శలు గుప్పించారు. ఉగ్రవాదులను పోషిస్తున్న శత్రు దేశంపై భారత్ ఇంకా పూర్తిస్థాయిలో స్పందించలేదన్నారు. అలాచేస్తే వారిని ప్రోత్సహిస్తున్నవారు కూడా మిగిలేవారు కాదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## విదేశాల్లో నిర్మించే చిత్రాలపై 100శాతం టారిఫ్

### ట్రంప్ సూపర్ ఆఫర్



వాషింగ్టన్: టారిఫ్ బాంబుతో ప్రపంచ దేశాలతో పాటు అమెరికన్లనూ వణికిస్తున్నారు అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటికే సుంకాల మోతతో పలు రంగాలను కుదిపేసిన ఆయన..సినీ పరిశ్రమనూ వదల్లేదు. విదేశాల్లో చిత్రీకరించి అమెరికాలో విడుదల చేసే సినిమాలపై 100శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు తాజాగా సంచలన ప్రకటన చేశారు. కొందరు హాలీవుడ్‌ను నాశనం చేస్తున్నారని, అందుకే ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. "అమెరికాలో సినీ పరిశ్రమ వేగంగా పతనమవుతోంది. మా దర్శక, నిర్మాతలు, స్టూడియోలను యునైటెడ్ స్టేట్స్ నుంచి దూరం చేసేందుకు ఇతర దేశాలు అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. దీంతో హాలీవుడ్ ఇతర సినీ రంగ విభాగాలు నాశనమవుతున్నాయి. ఇతర దేశాలు చేస్తున్న సమష్టి కుట్ర ఇది. దీన్ని దేశ భద్రతకు ముప్పుగా పరిగణిస్తున్నాం. అందువల్ల, విదేశీ గడ్డపై నిర్మించి మన దేశంలోకి వచ్చే సినిమాలపై 100శాతం సుంకం విధించే ప్రక్రియను వెంటనే ప్రారంభించేలా వాణిజ్య శాఖ, వాణిజ్య ప్రతినిధులకు అధికారాలు ఇస్తున్నా" అని ట్రంప్ రాసుకొచ్చారు. దీనిపై అమెరికా వాణిజ్య మంత్రి హొవర్డ్ లుట్నిక్ స్పం దిస్తూ.. 'మేం దానిపై పని చేస్తున్నాం' అని సమాధానమిచ్చారు .అయితే, అమెరికాలో సినిమాలను విడుదల చేసే విదేశీ నిర్మాణ సంస్థలకు ఈ టారిఫ్‌లు విధిస్తారా? ఓవర్సీస్‌లో నిర్మించే అమెరికా సినిమాలపై వేస్తారా అన్న దానిపై స్పష్టత లేదు. త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడి కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా లను వస్తువుగా కాకుండా.. మేధో సంపత్తిగా పరిగణిస్తుండటంతో వీటిపై ఎలాంటి టారిఫ్‌లు విధిం చడం లేదు. అయితే, హాలీవుడ్ వెలుపల షూటింగ్ చేసే సినిమా లు, టెలివిజన్ కార్యక్రమాలకు కొన్ని నగరాలు భారీ ఎత్తున పన్ను మినహాయింపులు కల్పిస్తున్నాయి. దీంతో ఇటీవల కాలంలో చాలా నిర్మాణ సంస్థలు తమ కార్యకలాపాలను హాలీవుడ్ నుంచి టొరంటో (కెనడా), డబ్లిన్ (ఐర్లాండ్) వంటి నగరాలను తరలించాయి. ఈ క్రమంలోనే ట్రంప్ తాజా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

## పహల్గాం ఉగ్రవాదులకు అడవుల్లో మాటువేయడంపై శిక్షణ..!

పహల్గాం ఉగ్రదాడి విచారణంలో భాగంగా జమ్మూకశ్మీర్ జైళ్లలోని టెర్రరిస్టుల ఇంటరాగేషన్‌లో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ దాడిలో పాల్గొన్న వారికి పర్వత ప్రాంతాల్లో రహస్య స్థావరాల నిర్మాణంలో పాక్ ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తేలింది. అంతేకాదు.. రోజుల తరబడి అడవుల్లో నక్కి జీవించడం ఎలానో కూడా వీరికి నేర్పించారు. ఇటీవల అడవుల్లో బయటపడ్డ ఉగ్రస్థావ రాలు, ఇతర దర్యాప్తుల విచారణల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ ఉగ్రదాడిలో పాల్గొన్న హషీమ్ మూసా పాక్ మాజీ పారా కమాండో అన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు బైసరన్ లోయ చుట్టూ ఉన్న మార్గాలను పూర్తిగా జల్లెడ పడుతున్నారు. ఇప్పటి వరకు భద్రతా దళాలు ఈ లోయ నుంచి మొదలయ్యే 54 మార్గాలను గుర్తించి తనిఖీలు చేపడుతున్నారు. ఇవన్నీ చిక్కటి అటవీ ప్రాంతం, పర్వతాల మీదుగా సాగుతాయి. ఉగ్రవాదులకు లాజిస్టిక్స్ సాయం చేసిన కొందరు ఓవర్ గ్రౌండ్ వర్కర్లను అదుపులోకి తీసుకొన్న దళాలు.. వారిని తీసుకొని ఈ మార్గాలను గాలిస్తున్నాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులకు సాయం చేసిన ఇంతియాజ్ అహ్మద్ అనే వ్యక్తిని దళాలు అదుపులోకి తీసుకొన్నాయి. దీంతో తాను వారికి ఆహారం ఇచ్చినట్లు అంగీకరించిన అతడు.. ఉగ్రవాదుల స్థావరం చూపిస్తానని దళాలను అడవిలోకి తీసుకెళ్లాడు. అక్కడి నుంచి తప్పించుకునేందుకు వేషా నదిలో దూకి ప్రాణాలు తీసుకున్నాడు. మరోవైపు దక్షిణ కశ్మీర్ అడవుల్లో భద్రతా దళాలు భారీ స్థాయిలో ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్ చేపట్టాయి. కానీ, ఈ గాలింపు గోప్యత దెబ్బతింటుందన్ని అధికారులు ఆ వివరాలను బహిర్గతం చేయడంలేదు. ఇక పూంచ్ వద్ద సురాన్‌కోట్ అడవుల సమీపంలో ఓ ఉగ్ర స్థావరాన్ని నేడు దళాలు గుర్తించాయి. దీనిలో ఐదు ఐఈడీలు, ఐదు ప్యాకెట్ల యూరియా, ఓ గ్యాస్ సిలిండర్, బైనాక్యూలర్, రెండు వైర్‌లెస్ సెట్లు, కొన్ని దుస్తులు స్వాధీనం చేసుకొన్నారు.



# పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**బెల్లంపల్లి, మే 5, (జనంసాక్షి):**

పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం వంద పడకల ఆసుపత్రిలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళనకు దిగారు. గత మూడు నెలలుగా వేతనాలు లేక అష్టకష్టాలు పడుతున్నామని, ఈ నేపథ్యంలో వేతనాల చెల్లింపు జాప్యానికి విసిగిపోయిన తాము తెలంగాణ మెడికల్ %డ% హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ధర్నాకు దిగామన్నారు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఓం నారాయణ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు చెల్లించాలంటూ ప్లే కార్డులు, నల్ల బ్యాడ్జీలు ధరించి ఆసుపత్రి ముఖద్వారం వద్ద ధర్నా చేశారు. ఫిబ్రవరి, మార్చి నుంచి ఏప్రిల్ 2025 మూడు నెలలుగా వేతనాలు విడుదల చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే నిరవధిక ఆందోళన వెనకాడమని రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఓం నారాయణ హెచ్చరించారు. అనంతరం మెడికల్ సూపరింటెండెంట్ రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ కిరణ్, దుర్గ ప్రసాద్, మహేష్, షహీన్, నీరజ, ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు, పారిశుద్ధ కార్మికులు రమేష్, అన్వార్ లక్ష్మన్, సాయి, సాయి కృష్ణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సైనికుడు వకులభరణం శ్రీధర్‌కి ఘన స్వాగతం

## ఘనంగా సన్మానించిన శ్రీ వెంకటేశ్వర కాలనీవాసులు



**కరీంనగర్ బ్యూరో, మే 05 (జనంసాక్షి) :**

తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీకి చెందిన వకులభరణం శ్రీధర్ భారత ఆర్మీలో 26 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో పనిచేసి పదవి విరమణ చేసి స్వస్థలానికి వచ్చిన నేపథ్యంలో కాలనీవాసులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసులు ముందుగా టపాసులు పేల్చి శ్రీధర్ దంపతులకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందించి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ... దేశ సేవకు అంకితమై భారత సైన్యంలో 26 సంవత్సరాలుగా నాయక్, సుబేదార్ గా వివిధ రాష్ట్రాలలో జమ్మూ కాశ్మీర్, పంజాబ్, హర్యానా, ఈశాన రాష్ట్రాలతో విధులు నిర్వహించినట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం ఇన్నేళ్లుగా వివిధ

హోదాల్లో ఆయా ప్రాంతాల్లో పనిచేయడం అదృష్టంగా, గర్వంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన, మాజీ ఆర్మీ సైనికుడిగా దేశ రక్షణ కోసం తన వంతు సేవ చేయడానికి ఎప్పుడు సిద్ధమేనని శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రజలు, మాజీ సైనికుడు శ్రీధర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరికీ చూపు..!

**ఆత్మహత్య చేసుకున్న కొడుకు**

**పుట్టెడు దుఃఖంలో తల్లిదండ్రులు**

**బిడ్డ జ్ఞాపకాలను బతికించేందుకు నేత్రదానం**

**అవగాహన కల్పించిన సదాశయ ఫౌండేషన్**



**మంథని, (జనంసాక్షి) :**

కొడుకు చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు... ఇద్దరు అంధులకు కంటి చూపును ప్రసాధించడానికి అతని నేత్రాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా సెంటినరీ కాలనీ లో నివసించే వేముల రవి శంకర్-జయలక్ష్మి ల కుమారుడు అందరితో అన్యోన్యంగా ఉండే వసంత్ కుమార్, ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకు అకాలమరణంతో తల్లిదండ్రులతోపాటు మృతురాలి పెదనాన్న పెద్దమ్మ లు రాజేందర్-చండిరాణి అన్నయ్య వర్షిత్ కుమార్ శోకసంద్రంలో మునిగిపోయారు. వసంత్ నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు కంటి చూపును ప్రసాదించ వచ్చని, ఇద్దరు అంధులతో ఈ లోకాన్ని అతని కళ్ళు సజీవంగా చూస్తూనే ఉంటాయని తల్లితండ్రలకు సదాశయ ఫౌండేషన్ రాజన్న, లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్ మారుతి మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన కుటుంబ సభ్యులు వసంత్ నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. దీంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో వసంత్ నెత్రాలను సేకరించి, హైదరాబాదుకు తరలించారు. అనంతరం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ నుంచి వచ్చిన అభినందన పత్రాన్ని ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, గౌరవ సలహాదారు నూక రమేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి , సెంటినరీ కాలనీ కన్వినర్ సమ్మయ్య చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేసి అభినందించారు. విషాదంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు పంచడానికి నేత్రదానం చేయడానికి ముందుకు కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి.శ్రవణ్ కుమార్, మెరుగు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అనంతరాములు, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్, లైన్స్ క్లబ్ సెంట్రింగ్ కాలనీ డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి గంటవెంకట రమణారెడ్డి రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలిపి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# నిరుపేద అమ్మాయి పెళ్లికి అండగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 5 (జనం సాక్షి):**

కామారెడ్డి జిల్లా రాజంపేట్ మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంద రాజమణి బాలయ్య కుమార్తె లావణ్యకు వివాహం ఉన్నందున నాగోల్ లోని ఉప్పల క్యాంపు కార్యాల యంలో వారికి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త స్వప్న దంపతులు పుస్తే మట్టెలు, చీర గాజులు అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్ గుప్తా 53వ జన్మదినం సందర్భంగా పుస్తె మట్టలను అందజేయడం జరిగిందని,వేలాది మంది పేదింటి ఆడబిడ్డల వివాహానికి పుస్తే మట్టెలు చీర, గాజులను అందజేయడం మానవతా దృక్పథానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,, ఉపాధ్యక్షులు వెంకటరమణ పాల్గొనడం జరిగింది.

# పైలట్ ప్రాజెక్టుగా దంతాలపల్లి



భూ భారతి చట్టం అమలులో మండలాన్ని ఎంపిక

**దంతాలపల్లి, మే 5 (జనంసాక్షి)**

భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. సోమవారం దంతాలపల్లి మండలం పెద్దముప్పారం, ఆగాపేట, రాజవరం, మేఘతండా, దుబ్బతండా రెవెన్యూ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భాగంగా 28 జిల్లాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన జిల్లా నుండి దంతాలపల్లి మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో, భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సుల్లో పాల్గొనాలని, దరఖాస్తులు స్వీకరించి నూతన చట్టం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,గతంలో ప్రజలు తహసీల్దార్, ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి, వేరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు.మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు ఫీజు ఉంటుందని,ఈ రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని, రైతులు సద్వినియోగం

చేసుకోవాలని తెలిపారు.ఉదయం 9 :00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అధికారులు గ్రామంలోనే అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అందరూ దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించాలన్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే,సహాయం కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రెవెన్యూ సదస్సులకు

హాజరయ్యే ప్రజలకు సౌకర్యార్థ వేసవి నేపథ్యంలో త్రాగునీరు, కుర్చీలు తదితర తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, దంతలపల్లి తహసీల్దార్ యు.సునీల్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గర్వం..భూక్య యశ్వంత్

## అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి)**

:మణిపూర్ లోని అత్యున్నత శిఖరం మౌంట్ ఇసో (2,994 మీ.) ను "హర్ శిఖర్ పర్ తిరంగ" మిషన్ లో భాగంగా విజయవంతంగా అధిరోహించిన మొదటి తెలంగాణ పర్వతారోహకుడు భూక్య యశ్వంత్ తెలంగాణకు గర్వకారణమని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎక్స్ వేదికగా అభినందించారు. భవిష్యత్తులో యశ్వంత్ మరిన్ని శిఖరాలను అధిరోహించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు.పర్వతారోహణ, మాదకద్రవ్యాల దుర్వినియోగం బెట్టింగ్ యాప్‌ల గురించి అవగాహన పెంచడంలో మీ అంకితభావం నిజంగా స్ఫూర్తిదాయకం. కొత్త శిఖరాలకు చేరుకుంటూ ఉండండి! అంటూ చెప్పుకొచ్చారు.

# జిల్లావ్యాప్తంగా కంపించిన భూమి..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 5 (జనంసాక్షి) :**



రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా సోమవారము సాయంత్రం స్వల్పంగా కంపించిన భూమి. ఒక్కసారిగా ఏం జరిగిందో ఏమోనని ఇంట్లో నుంచి ప్రజలు బయటకు పరుగులు తీశారు. కొన్ని ప్రాంతాల్లో ఇంట్లోని

వస్తువులు కిందపడ్డాయి. సోమవారం సందర్భంగా రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ కూడా అధికంగా ఉండడంతో భక్తులు ఒక దశలో ఆందోళన చెందారు. జిల్లాలోని చందుర్తి మండలంలో 6 సెకండ్ల పాటు భూమి కనిపించిందని గ్రామస్తులు తెలిపారు.

# ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి

**కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలకు ముందుకు రావాలి**

**ప్రపంచ సుందరి పోటీలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది**

**స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**




**స్టేషన్ ఘన్పూర్, మే 05 (జనంసాక్షి) :**

ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి కేంద్రప్రభుత్వం శాంతి చర్చలకు ముందుకు రావాలని, ఎన్ కౌంటర్లే చేస్తాం అనడం హేయమైన చర్య అని, కేంద్ర ప్రభుత్వానికి పట్టువిడుపు ఉండాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహానిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని నియోజకవర్గ పరిధిలోని 7మండలాలకు సంబంధించి న 111మంది లబ్దిదారులకు 38లక్షల 22వేల 500 రూపాయల విలుగల చెక్కులను లబ్దిదారులకు పంపి ణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, ఎల్ఓసీలను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని 600అడుగులకు మించకుండా కట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం శత్రుదేశంతో కాకుండా స్వంత ప్రజలపైనే దాడులు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ప్రపంచ సుందరి పోటీలద్వారా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో

మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,వైస్ చైర్మన్

ఐలయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారు జోడు రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ శివకుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో జవాన్ మృతి

## జమ్మూ కాశ్మీర్ లో విధులు



**కొత్తగూడ, మే 5 (జనంసాక్షి) :**

రోడ్డు ప్రమాదంలో వీర జవాన్ మృతిచెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో చోటుచేసుకుంది. కొత్తగూడ మండలం లోని పెగడపల్లి బంధువుల విందు వేడుకల్లో పాల్గొని స్వగ్రామానికి వెళుతున్న క్రమంలో పెగడపల్లి గ్రామానికి సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టును ఢీకొట్టడం తో మద్దెల ప్రకాశ్ అనే బీఎస్ఎఫ్ జవాన్ కు తీవ్ర గాయాలు కావడంతో అతడిని మెరుగైన వైద్యం కోసం

పట్టణ ప్రాంతానికి తరలించగా చికిత్స పొందుతూ జవాను మృతి చెందడం జరిగింది. మృతుడు ప్రకాశ్ జమ్ము కాశ్మీర్ విధులు నిర్వహిస్తున్నాడు. గత ఐదు రోజుల క్రితం సెలవులపై ప్రకాశ్ స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం అందుగలగూడెం రావడం జరిగింది.

## మేం స్వేచ్ఛగా ఆడాల్సిన సమయమిదే : కరుణ్ నాయర్



ఐపీఎల్ పాయింట్ల పట్టికలో దిల్లీ క్యాపిటల్స్ ప్రస్తుతం ఐదో స్థానంలో ఉంది. 10 మ్యాచ్‌లలో 5 విజయాలతో కొనసాగుతున్న దిల్లీ, ప్లేఆఫ్స్‌కు చేరాలంటే మిగిలిన 4 మ్యాచ్‌లలో కనీసం 2లో గెలవాలి. ఈ రోజు సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో దిల్లీ తలపడ నుంది. ఈ నేపథ్యంలో దిల్లీ బ్యాటర్ కరుణ్ నాయర్ తమ ఆటతీరుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "ఇక నుంచి నిర్భయం గా, స్వేచ్ఛగా ఆడాల్సిన సమయం వచ్చింది. ప్రతి మ్యాచ్ లో విజయం కీలకం. జట్టులో ఉత్సాహం నింపాలి. ఈ సీజన్‌లో అన్ని మ్యాచ్‌లలో గెలవడానికి కష్టపడ్డాం. ఇప్పుడు మరింత దూకుడుగా ఆడాలి. నేను బాగానే బ్యాటింగ్ చేస్తున్నా, కానీ 20 పరుగులను పెద్ద స్కోర్లుగా మార్చాలి. కొన్నిసార్లు అటువంటి చిన్న స్కోర్లు కూడా ప్రభావం చూపించవచ్చు," అని నాయర్ పేర్కొన్నాడు. మరోవైపు, సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్లేఆఫ్స్ అవకాశాలు స్వల్పంగా ఉన్నప్పటికీ, ప్రతి మ్యాచ్‌లో విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది. ఈ క్రమంలో ఎస్ఆర్‌హెచ్ ఆటగాడు స్మరన్ రవిచంద్రన్ గాయం కారణంగా టోర్నమెంట్ నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో దేశవాళీ క్రికెటర్ హర్ష్ దూబెను జట్టు తీసుకుంది. 22 ఏళ్ల హర్ష్, రూ.30 లక్షల ప్రాథమిక ధరకు సన్‌రైజర్స్‌లో చేరనున్నాడు. అతను దేశవాళీ క్రికెట్‌లో 16 టీ20 మ్యాచ్‌లు ఆడి 9 వికెట్లు పడగొట్టాడు.



## అందం, ఆత్మవిశ్వాసానికి వేదిక.. మిస్ వరల్డ్ పోటీలు



భాగ్యనగరం వేదికగా తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యం లో విశ్వ సుందరి పోటీలు జరగనున్నాయి. సుమారు మూడు వారాలపాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి. ఇందులో 120 దేశాలకు చెందిన అందాల భామలు సందడి చేయనున్నారు. ఈ సందర్భంగా బాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు.. పోటీలను ఉద్దేశించి మాట్లాడారు. " ఇంతకు ముందెన్నడూ లేని విధంగా హైదరాబాద్ వేదికగా ఓ అద్భుతమైన వేడుక జరగనుంది. ఇందులో 120 దేశాలకు పైగా సుందరీ మణులు పాల్గొననున్నారు. తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పేందుకు ఇదో మంచి సందర్భం" అని సింధు పేర్కొన్నారు.

## ఇదే ఇల్లీగల్ కదా



ఇంగ్లాండ్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో జరిగిన ఒక ఘటన క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీ యాంశంగా మారింది. లాంకషైర్, గ్లౌసెస్టర్ షైర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఓ ఆటగాడి జేబు నుంచి సెల్‌ఫోన్ కింద పడింది. విశేషమే మిటంటే, ఈ సంఘటన ఆ ఆటగాడు బ్యాటింగ్ చేస్తుండగా జరిగింది. లాంకషైర్ బ్యాటర్ టామ్ బెయిలీ క్రీజ్‌లో ఉండగా, బంతిని కొట్టి రెండో పరుగు కోసం పరుగెత్తుతుండగా అతని జేబు నుంచి ఫోన్ జారి మైదానంలో పడింది. బెయిలీ దీన్ని గమనించలేదు.

ఈ ఘటన సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. "ఇది పూర్తిగా నిబంధన లకు విరుద్ధం. అంపైర్లు ఏం చేస్తున్నారు?" అని కొంద రు, "మైదానంలో ఫోన్‌ను ఎలా అనుమతిస్తారు? ఇది గల్లీ క్రికెట్ కాదు కదా?" అని మరికొందరు, "ఇలాంటిది శిక్షార్హం" అంటూ విమర్శలు వ్యక్తమ య్యాయి. ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ అలెక్స్ టుడోర్ ఈ ఘటనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బెయిలీ తన ఫోన్ జారిన విషయాన్ని మొదట్లో గుర్తించలేద ని, గ్లౌసెస్టర్‌షైర్ బౌలర్ దీన్ని చూసి అంపైర్ల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. అయితే, ఆ ఫోన్‌ను ఆటగాడికి తిరిగి ఇచ్చారా లేక అంపైర్లు స్వాధీనం చేసుకున్నారా అనేది స్పష్టం కాలేదు.



## మహ్మద్ షమికి బెదిరింపులు

టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమికి హత్య బెదిరింపులు వచ్చాయి. దీంతో షమి తరపున అతడి సోదరుడు హాసీబ్ ఉత్తరప్రదేశ్లోని అమ్రో హా జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దుండగులు రూ. కోటి డిమాండ్ చేసినట్లు తెలిపా రు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాజ్పుత్ సిందార్ అనే వ్యక్తి మెయిల్ పంపినట్లు గుర్తించారు. తదుపరి విచారణ కొనసాగుతుందన్నారు.

ఇటీవల భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కు కూడా ఇటువంటి బెదిరింపులు వచ్చా యి. 'ఐ కిల్ యూ' అంటూ రెండు ఈ-మెయిల్స్ వచ్చినట్లు సెంట్రల్ దిల్లీ పోలీసులకు గంభీర్ ఫిర్యాదు చేశాడు. ప్రస్తుతం షమీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్న విషయం తెలిసిందే.

## ఇంగ్లాండ్ టెస్టు సిరీసే.. చివరిదా?

గత ఆస్ట్రేలియా పర్యటన సమయంలోనే రోహిత్ శర్మ టెస్టులకు వీడ్కోలు పలుకుతాడని అంతా భావించారు. కానీ, అలాంటిదేమీ లేదని తేల్చి చెప్పాడు. అయితే, ఐపీఎల్ ముగిసిన తర్వాత టీమ్ ఇండియా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. కెప్టెన్గా రోహిత్ శర్మకే అవకాశం ఇస్తారని వార్తలు వస్తున్నాయి. అలాగే ఈ సిరీసే అతడి టెస్టు కెరీర్కు చివరిదని తెలుస్తోంది. అలాగే రోహిత్కు డిప్యూటీగా శుభ్మన్ గిల్ను నియమించనున్నట్లు సమాచారం. జస్ప్రీత్ బుమ్రాకు బదులు గిల్ అవకాశం ఇస్తారని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. బుమ్రా ఐదు టెస్టుల్లోనూ ఆడటం కష్టమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వెన్ను నొప్పి మళ్లీ తిరగబెట్టే అవకాశం లేకపోలేదని.. అతడిపై ఒత్తిడి తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని కథనాల్లో వెల్లడవుతోంది. "ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ నాలుగో సీజన్ వచ్చే నెల నుంచి ప్రారంభం కానుంది. జట్టు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. గౌతమ్ గంభీర్ కూడా ఇదే మైండ్సెట్తో ఉంటాడు. సుదీర్ఘకాలం తనతో పనిచేసే ఆటగాళ్లపై దృష్టిపెడతాడు. కీలకమైన సిరీస్ల విషయంలో ఏమాత్రం అలసత్వం వహించడు. గత రెండు టెస్టు సిరీసుల్లో ఫలితం అనుకున్నట్లుగా రాలేదు. దీంతో ఇంగ్లాండ్ సిరీస్ భారత్తోతోపాటు గంభీర్కు కీలకం. శుభ్మన్ గిల్కు వైస్ కెప్టెన్సీ ఇవ్వడంపైనా సమాలోచనలు చేస్తున్నారు. అయితే, వన్డేల్లో వస్తున్న అతడు నిలకడగా ఆడలేకపోవడం మైనస్ గా మారే ప్రమాదం లేకపోలేదు. ఒకవేళ టెస్టుల నుంచి రోహిత్ వీడ్కోలు తీసుకుంటే.. గిల్ ఓపెనర్గా వచ్చే ఛాన్స్ ఉంది. బుమ్రా పూర్తిస్థాయిలో మ్యాచులు ఆడటం కష్టమే. అందుకే, ఉప సారథ్యం నుంచి తప్పించే అవకాశాలు ఉన్నాయి" అని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.

## చెన్నై సూపర్ కింగ్స్‌లోకి విధ్వంసకర వీరుడు

గుజరాత్‌కు చెందిన వికెట్కీపర్ బ్యాటర్ ఉర్విల్ పటేల్‌ను రూ.30 లక్షల కనీస ధరకు జట్టులోకి తీసుకుంది. వంశ్ బేడీ స్థానంలో ఉర్విల్ పటేల్ను టీమ్లో చేర్చుకుంది. గాయం కారణంగా వంశ్ బేడీ ఈ సీజన్ లో మిగిలిన మ్యాచ్లకు దూరమైన సంగతి తెలిసిందే. 26 ఏళ్ల ఉర్విల్ పటేల్కు టీ20 క్రికెట్లో మంచి రికార్డు ఉంది. గతేడాది ముస్తాక్ అలీ ట్రోఫీలో త్రిపురపై 28 బంతుల్లోనే శతకం చేసి వార్తల్లో నిలిచాడు. 2023 విజయ్ హజారే ట్రోఫీలో 41 బంతుల్లో 100 పరుగులు చేశాడు. ఉర్విల్ 2023 ఐపీఎల్ సీజన్లో గుజరాత్ టైటాన్స్కు ప్రాతినిధ్యం వహించాడు. కానీ, ఒక్క మ్యాచ్లోనూ ఆడే ఛాన్స్ రాలేదు.




# వాట్సాప్ ద్వారా ట్రీట్‌మెంట్

## గర్భంలోనే కవలలు మృతి..

### బంధువుల ఆందోళన

### ప్రాణాలు పోయినా.. డబ్బులు కడితేనే డిస్చార్జ్ చేస్తా

**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి) :** ఇబ్రహీంపట్నంలో వివాదాలకు విజయలక్ష్మీ ఆస్పత్రి కేంద్ర బింధువుగా మారింది. ఇటీవల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి ఓ గర్భిణీ ప్రాణా పా య ఘటన మరువకముందే మరో ఘటన చోటుచేసు కుంది. ఈ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న ఓ గర్భిణీ ఇద్దరు కవల పిల్లలను కడుపులోనే పోగొట్టుకుంది. ఆస్పత్రి నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందని ఆరోపిస్తూ కవలల తల్లిదండ్రులు, బంధువులు సోమవారం ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రంగంలోకి దిగిన జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు ఆస్పత్రిలో జరిగిన ఘటనపై విచారణ జరిపి ఆస్పత్రిని సీజ్‌చేశారు. ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన బుట్టి కీర్తి ఐదు నెలల గర్భవతి. గర్భం దాల్చిన నాటినుంచి ఇబ్రహీంపట్నం మున్సిపా లిటీలోని మంచాల రోడ్డులోగల విజయలక్ష్మీ ఆస్పత్రిలో వైద్య చికిత్సలు చేయించుకుంటోంది. ఆమె గర్భంలో కవలలు ఉండటంతో గర్భసంచికి నెలరోజుల క్రితం కుట్లు వేశారు. ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు తీవ్ర ఇబ్బందితో ఆస్పత్రికి రాగా వైద్యులు అందుబాటులో లేకపోవటంతో స్టాఫ్ నర్సులు గైనకాలజిస్టు అనూషరెడ్డి ఫోన్‌లో తెలిపిన విధంగా నర్సులు మరోమారు కుట్లు వేశారు. ఉదయం 11గంటల వరకు వైద్యురాలు రాకపోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగి, కుట్లు తెగిపోయి గర్భంలో ఉన్న కవలలు మృతిచెందినట్లు గుర్తించారు. గర్భంలోనే కవలలు మృతిచెందినప్పటికీ ఆస్పత్రికి సంబంధించిన రూ.30వేల బిల్లు చెల్లించి వెళ్లిపోవాలని ఆస్పత్రి సిబ్బంది డిమాండ్ చేశారు. వైద్యుల నిర్లక్ష్యం, స్టాఫ్ నర్సుల తెలిసి తెలియని వైద్యంతో గర్భంలోనే కవలలు చనిపోయారని ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట ఆందోళన కు దిగారు. విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు ఆస్పత్రి వద్దకు చేరుకుని బాధితులుకు సర్దిచెప్పారు. అర్హతలేని వైద్యులతో అమాయకపు ప్రజ లకు చికిత్సలు చేయించి లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న ఆస్పత్రి యాజమా న్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**ఆస్పత్రిని సీజ్‌చేసిన జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్‌రావు**

ఐదునెలల గర్భంలోనే ఇద్దరు పిల్లలు మృతిచెందిన సంఘటనపై ఆస్పత్రిలో విచారణ జరిపిన జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు ఆస్పత్రిని సీజ్‌చేశారు. ఈ ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న పలువురు రోగులను ఇతర ఆస్పత్రులకు రెఫర్‌చేసి తరలించారు. అనంతరం ఆస్పత్రిని సీజ్‌చేశారు. అర్హతలేకుండా వైద్యచికిత్సలు నిర్వహించటం, తీవ్ర ఇబ్బందితో ఆస్పత్రికి వచ్చిన గర్భిణీపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యసిబ్బందిపై చర్యలు తీసుకుంటా మని ఆయన తెలిపారు.





## అక్రమంగా నివసిస్తున్న వలసదారులను పంపించేయాలి





- సీపీ, జిల్లా అడిషనల్ కలెక్టర్లకు బిజెపి వినతి
- కార్డన్ సెర్చ్ నిర్వహించి జల్లెడపట్టాలి
- జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం (జనంసాక్షి) :** జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల వలసదారులను గుర్తించి వారివారి దేశాలకు పంపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌లకు వినతిపత్రాలను సమర్పించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుని పిలుపుమేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పోలీసుశాఖతో పాటు పరిపాలనశాఖలకు వినతిపత్రాలు సమర్పించారు. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, పోలీసు కమిషనర్ కార్యాలయాలకు వెళ్లిన బిజెపి శ్రేణులు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో అడిషనల్ కలెక్టర్, పోలీస్ కమిషనర్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ పాకిస్తాన్ మద్దతుతో దేశంలో అక్రమంగా ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు గత నెల కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతాల్లో ఉగ్రదాడికి పాల్పడి 26మందిని పొట్టన పెట్టుకున్న సంఘటన బాధాకరమన్నారు. ఆ దాడితో దేశం స్తంభించిందని, ఉగ్రచర్యలను తిప్పికొట్టేందుకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే పలు కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు రక్షణ శాఖకు పలు బాధ్యతలు అప్పగించారని గుర్తు చేశారు. అందులో భాగంగానే దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాలకు చెందిన వలసదారులను చేధించి వారి దేశాలకు పంపించాలని చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాల్లో నివసిస్తున్న ఇతర దేశాలకు చెందిన వారిని కార్డన్ సెర్చ్ నిర్వహించి గుర్తించాలని కోరారు. హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వు నెంబర్ 25022/28/2025-ఎఫ్.ఐ, ఫారినర్స్ యాక్ట్‌లను పరిగణనలోకి తీసుకొని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఈవీ.రమేష్, శీలం పాపారావు, గంటేలా విద్యాసాగర్, పాలేరు అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ నున్నా రవి కుమార్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మధిర అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ పెరుమాళ్లపల్లి విజయరాజ్, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ అధ్యక్షులు గడిల నరేష్, త్రీటౌన్ అధ్యక్షురాలు దార్ల మల్లేశ్వరి, రూరల్ మండల అధ్యక్షుడు జాటోత్ మధు నాయక్, నాయకులు రుద్ర ప్రదీప్, అత్తి విజయారెడ్డి, దొడ్డా అరుణ, మందా సరస్వతి, వీరవెల్లి రాజేష్ గుప్తా, రవి రాథోడ్, రవీందర్, యుగంధర్, ఆర్‌వీఎస్.యాదవ్, శాసనాల సాయిరాం, పసుమర్తి సతీష్, దార్ల శంకర్, పి.జనార్దన్, పాలెపు రాము, మార్తి వీరభద్రప్రసాద్, టి.భద్రం, డి.దాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత ఎన్నికలు షురూ ?

- గ్రామ, మండల, బ్లాక్, జిల్లా పార్టీ అధ్యక్షుల ఎంపికకు కాంగ్రెస్ కసరత్తు
- మర్రిగూడ కాంగ్రెస్ కొత్త బాస్ ఎవరు?
- రసవత్తంగా మారనున్న మర్రిగూడ మండల అధ్యక్షుడు ఎన్నిక
- 20వ తేదీ వరకు పూర్తికానున్న సంస్థాగత ఎన్నికల ప్రక్రియ



**మర్రిగూడ, మే 5 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత ఎన్నికలు షురూ ? గ్రామ, మండల, బ్లాక్, జిల్లా పార్టీ అధ్యక్షుల ఎంపికకు కాంగ్రెస్ కసరత్తు, సంస్థాగత ఎన్నికల నిర్వ హణకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఇప్పటికే సమన్వయకర్తలను టీపీసీసీ నియమించింది. గ్రామ, మండల, బ్లాక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం కోసం పార్టీ సమావేశా లు జరుగుతున్నాయి. జిల్లా స్థాయి ముఖ్యకార్యక ర్తల సమావేశాలు ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జరిగాయి. ఇందులో బ్లాక్ అధ్యక్షుల ఎంపి కపై సమన్వయకర్తలు పార్టీ నేతలతో చర్చించారు. ఇక అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి నాయకుల సమా వేశాలను ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆశిస్తున్న వారి పేర్లపై ఆ సమావేశాల్లో చర్చిస్తారు. ఆ తర్వాత 13వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మం డల స్థాయి నాయకుల సమావేశాలను నిర్వహిస్తారు గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆశిస్తున్న వారి పేర్లపై చర్చిస్తారు. జిల్లా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం ముగ్గురి పేర్లను, మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఐదుగురి పేర్లను పార్టీ అధిష్ఠానానికి ప్రతిపాదించనున్నారు. అయితే, గ్రామ పార్టీ అధ్య క్షులను మాత్రం ఏకగ్రీవంగా ఎన్నుకునేలా చర్యలు చేపట్టనున్నారు. ఏదేమైనా మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి గురించి కొందరు వ్యక్తులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

## దళిత యువకుడిపై దాడి హేయమైన చర్య





- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- మతోన్మాదుల చేతిలో గాయపడ్డ దళిత యువకుడిని పరామర్శ
- నిందితులను కఠినంగా శిక్షించాలని చేర్యాలలో సీపీఐ రాస్తారోకో


**చేర్యాల, మే 5 (జనంసాక్షి) :** చేర్యాల మండలం వేచరేణి ఎల్లదాస్ నగర్ లో బేడ బుడిగ జంగాల కులానికి చెందిన దళిత యువకుడు ఉబిది అజయ్ పై బిజెపి, ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ కు చెందిన మతోన్మాద గుండాలు చేసిన దాడి సంఘటనను సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తీవ్రంగా ఖండించారు. సోమవారం చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో దళిత యువకుడిని, అతని తల్లిని సిపిఐ బృందం పరామర్శించి అతనికి, వాళ్ల తల్లికి నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం అజయ్ పై దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో అంగడి బజారు ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ ఘటన విషయంలో బిజెపి పెద్దలు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ రఘునందన్ రావు లు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారనే అనుమానం ఉన్నదని ఆరోపించారు. దాడిలో ఇరవై మందికి పైగా ఉంటే తొమ్మిది మందిని మాత్రమే అరెస్టు చేసి మిగతా వారిని ఇంకా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నరసింహ చారి, గోమరపు నర్సయ్య, ఎగుర్ల ఎల్లయ్య, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

**వస్త్రాలను అందించిన ఆముదాల మల్లారెడ్డి**

దాడి సంఘటన స్థలానికి సిపిఎం బృందం వెళ్లి పరిశీలించి బాధితునితో మాట్లాడి అతని కుటుంబాన్ని, అతని పరిస్థితిని చెప్పి వస్త్రాలను అందించా రు. ఏలదాస్ నగర్ నుండి చేర్యాల అంబేద్కర్ సెంటర్ వరకు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు బైకు ర్యాలీని చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి పూలమా ల వేసి నివాళులర్పించారు. సిపిఐ(ఎం) పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ.. దళితుడైన నిస్సహాయ అమాయకుడిని పావుగా ఎంచుకొని భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్ అని నినాదాలు చేస్తూ బట్టలూడదీసి నగ్నంగా ప్రదర్శన చేయించడం దుర్మార్గమైన చర్య అని, దీనిని మేధావులు ప్రగతిశీల వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్,శెట్టిపల్లి సత్తిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో,అమ్ముల బాల నరసయ్య, ఆలేటి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యంలో ఫోర్టిఫైడ్ బియ్యం

### ఇక ఆరోగ్యం మన చేతిలోనే...



**హైదరాబాద్ సిటీ, మే 05(జనంసాక్షి):** ఇక మీదట రేషన్ బియ్యం అమ్మాల్సిన అవసరం లేదు. అవి అమ్మితే చేతులారా మన ఆరోగ్యం మనమే పాడు చేసుకున్నవారిమి అవుతాము. ఇన్నాళ్లు రేషన్ కార్డు మీద దొడ్డు బియ్యం రావడంతో తినలేక అమ్ము కుంటున్నారని తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యం పథకం ప్రవేశ పెట్టింది.రేషన్ బియ్యం సన్నగా ఉండటంతో కొంత తేడాతో ఈ ఫోర్టిఫైడ్ బియ్యం కనపడుతున్నాయి.

రేషన్ కార్డుదారులకు పోషక ప్రోత్సాహం కింద ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చొరవ జనాభాలో సూక్ష్మపోషక లోపాలు మరియు రక్తహీనతను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఫోర్టిఫైడ్ బియ్యం ఇనుము, విటమిన్ బి12 మరియు ఫోలిక్ యాసిడ్ వంటి ముఖ్యమైన సూక్ష్మపోషకాలతో సమృద్ధిగా ఉంటుంది కాబట్టి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కీలకమైనవి.

**ఫోర్టిఫైడ్ బియ్యం యొక్క ప్రయోజనాలు**

- ఫోర్టిఫైడ్ బియ్యం తరచుగా సాధారణ బియ్యంలో లేని ముఖ్యమైన సూక్ష్మపోషకాలతో కూడిన మెరుగైన పోషకాహారాన్ని అందిస్తుంది.
- ఫోర్టిఫైడ్ బియ్యంలో ఇనుము మరియు ఫోలిక్ ఆమ్లం రక్తహీనతను ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలలో నివారించడంలో సహాయపడుతుంది.
- ఫోర్టిఫైడ్ బియ్యంలో విటమిన్ బి12 మెదడు పనితీరు మరియు అభివృద్ధికి మద్దతు ఇస్తుంది.

పిడిఎస్ ద్వారా ఫోర్టిఫైడ్ బియ్యాన్ని పంపిణీ చేయడం ద్వారా, ప్రభుత్వం ప్రజారోగ్యం మరియు పోషకాహారంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని చెప్పవచ్చు.

## రాజకీయాల్లోకి రావాలనుకునే
# గొప్ప అవకాశం

**టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు**




**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాజకీయాల్లోకి రావాలనుకునే వారికి ఈ ఫెలోషిప్ కార్యక్రమం ఒక గొప్ప అవకాశం అని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భవన్ లో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఫెలో షిప్ కార్యక్రమానికి సంబంధించిన కర పత్రాన్ని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఫెలో షిప్ కార్యక్రమం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ వారు బృహత్తర కార్యక్రమమైన ఫెలో షిప్ ను లాంచ్ చేయడం శుభ పరిణామం అని అన్నారు. అలాగే ప్రొఫెషనల్ గా స్థిరపడిన తర్వాత రాజకీయాల్లో రావాలనుకునే వారికి ఫెలోషిప్ కార్యక్రమం ఓ మంచి అవకాశంగా ఉండబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు (%ఖీశీతీఎవతీ ూవీ ూ౦ చీుతీ౦అఎష్టు ఖుశీ%) ప్రోద్బలంతోనే మన్మోహన్ సింగ్ రాజకీయాల్లోకి వచ్చారని ఆయన గుర్తుచేశారు. ఇక టీపీసీసీ తరఫున డాక్టర్ మన్మోహన్ సింగ్ ఫెలో షిప్ కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నాయకుల్ని టీపీసీసీ చీఫ్ అభినందించారు.

## నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల రాత పరీక్ష ఫలితాలు విడుదల

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఉద్యోగాల భర్తీలో ఆరోగ్యశాఖ వేగం పెంచింది. 2322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన, పరీక్ష ఫలితాలను సోమవారం విడుదల చేసింది. ఈ పోస్టులకు మొత్తం 42,244 మంది నర్సులు దరఖాస్తు చేసుకోగా, 40,423 మంది ఎగ్జామ్‌కు హాజరయ్యారు. అభ్యర్థులు సాధించిన మార్కుల వివరాలను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సోమవారం విడుదల చేసింది. బోర్డు వెబ్‌సైట్‌లో https://mhsrb.telangana.gov.in/MHSRB/home.htm మార్కులను అందుబాటులో ఉంచామని, అభ్యర్థులు తమ మార్కుల వివరాలను చెక్ చేసుకోవాలని మెడికల్ బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. త్వరలోనే ప్రొవిజనల్ మెరిట్ లిస్టు విడుదల చేస్తామని వెల్లడించింది.

# ఆర్టీసీ ఆసుపత్రిలో డీఎన్‌బీ పీజీ మెడికల్ కోర్సులు

**మూడు విభాగాల్లో 7 సీట్ల మంజూరు**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తార్నాకలోని టీజీఎస్ఆర్టీసీ ఆసుపత్రిలో డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డ్ (డిఎన్‌బి) పీజీ మెడికల్ కోర్సులకు అనుమతి లభించింది. మూడు విభాగాల్లో ఏడు సీట్లను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్(ఎన్‌బీఈఎంఎస్) మంజూరు చేసింది. డీఎన్‌బీ పీజీ మెడికల్ కోర్సులకు అనుమతి కోరుతూ ఎన్‌బీఈఎంఎస్‌కు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం దరఖాస్తు చేసింది. ఆర్టీసీ ఉద్యోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించేందుకు తమ ఆసుపత్రిలో పీజీ మెడికల్ కోర్సులకు అక్రిడిటేషన్ ఇవ్వాలని ప్రతిపాదించింది. ఈ దరఖాస్తును సమగ్రంగా పరిశీలించిన ఎన్‌బీఈఎంఎస్.. జనరల్ మెడిసిన్ 3 సీట్లను, జనరల్ సర్జరీ 2 సీట్లను, ఆర్థోపెడిక్ సర్జరీ 2 సీట్లను మంజూరు చేసింది. 3 సంవత్సరాల పీజీ కోర్సులకు నీట్ ఆధారంగా, 2 సంవత్సవాల డిప్లొమా కోర్సులకు డీఎన్‌బీ-పీడీసీఈటీ ద్వారా ప్రవేశాలు జరుగుతాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఈ కోర్సులు ప్రారంభం కానున్నాయి. తార్నాక ఆసుపత్రిలో డీఎన్‌బీ పీజీ మెడికల్ కోర్సులకు అనుమతి లభించడంపై టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ డీఎన్‌బీ పీజీ కోర్సులకు అనుమతి లభించడంతో ఆసుపత్రిలో వైద్య సేవలు మరింతగా బలోపేతమవుతాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కోర్సుల వల్ల నాణ్యమైన వైద్యులు ఆసుపత్రిలో ప్రాక్టిస్ చేస్తారని, ఇది ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. సిబ్బందికి మెరుగైన వైద్యం అందించేందుకు తార్నాక ఆస్పతిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం తీర్చిదిద్దిందని గుర్తు చేశారు. ఉద్యోగులకు మెరుగైన వైద్యసేవలను అందించి సంపూర్ణ ఆరోగ్య ఆర్టీసీగా మార్చేందుకు యాజమాన్యం కృతనిశ్చయంతో ఉందని వివరించారు. డీఎన్‌బీ పీజీ మెడికల్ కోర్సులకు అనుమతి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రీనివాస్, మాజీ ఓఎస్‌డీ డాక్టర్ సైది రెడ్డి, డాక్టర్లు సుస్మిత, ప్రమోద్ కుమార్, ప్రదీప్ కుమార్, రాజ్ కుమార్ లను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్ లో సోమవారం ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి వారిని ఎండీ వీసీ సజ్జనర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈడీ మునిశేఖర్, సీపీఎం ఉషాదేవి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాకు స్వచ్ఛందంగా ఫిర్యాదులు

**ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ముందుకు వస్తున్న ప్రజలు**



**హైదరాబాద్, మే 05 (జనంసాక్షి) :** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంతో హైడ్రాపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. దశాబ్దాల సమస్యలకు రోజుల్లో హైడ్రా పరిష్కారం చూపడంతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, చెరువులు, నాలాల కబ్జాలను చూసి తమకెందుకులే అనుకోకుండా.. హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారు. రహదారిపై ఉన్న ఆటంకాలను వదిలేసి.. చుట్టు తిరిగి వెళ్లే వారు.. ఇప్పుడు ప్రజావాణిలో ఫిర్యాదు చేసి రాజమార్గంలో ప్రయాణించాలని చూస్తున్నారు. సోమవారం హైడ్రా ప్రజావాణి ఫిర్యాదుల్లో బాధితుల కంటే సామాజిక కోణంలో ఆలోచించేవారే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. మొత్తం 54 ఫిర్యాదులు ప్రజావాణికి వచ్చాయి. ఫిర్యాదులను హైడ్రా ఫైర్ విభాగం అదనపు సంచాలకులు శ్రీ వర్ల. పాపయ్య గారు పరిశీలించారు. ఫిర్యాదు వెనుక ఉద్దేశాలను అడిగి తెలుసుకున్నారు. గూగుల్ మ్యాప్స్, సాటిలైట్ ఇమేజీలతో ఫిర్యాదులను పరిశీలించి తదుపరి చర్యలను సూచించారు.

ఫిర్యాదులు ఇలా..

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గుడ్ల పోచంపల్లి మున్సిపాలిటీలోని సర్వే నంబరు 136లో 23 గుంటల ప్రభుత్వ స్థలం కబ్జా అయ్యిందని.. స్థానికులు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలంలోకి వచ్చి ప్రహరీ నిర్మించడంతో పాటు.. భవన నిర్మాణానికి పిల్లర్లు కూడా వేస్తున్నారని వాపోయారు. సర్వే నంబరు పరిశీలించగా అది ప్రభుత్వ భూమి అని తేలడంతో హైడ్రాకు ఫిర్యాదుచేస్తున్నామని వారు పేర్కొన్నారు. అలాగే సర్వే నంబరు 692, 693, 701, 717 లో హెచ్ ఎండీఏ లే ఔట్‌లోని పార్కులు కబ్జా చేస్తున్నారని ఫిర్యాదుచేశారు. సర్వే నంబరు 713 నుంచి 727 వరకూ 20 ఫీట్ల వరకూ రోడ్డు ఆక్రమణ జరిగిందని ఫిర్యదులో పేర్కొన్నారు.

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలం, కొత్తపేట విలేజీ గాయత్రిపురం కాలనీతో పాటు మరో 5 కాలనీలలో ప్రజావసరాలకు ఉద్దేశించిన 3.12 ఎకరాల భూమి కబ్జా అయ్యిందంటూ ఆయా కాలనీవాసులు ఫిర్యాదు చేశారు.

మేడ్చల్ జిల్లా ఉప్పల్ ప్రాంతంలోని ఫతుల్‌గూడలో తన ప్రైవేటు ల్యాండ్‌కు సంబంధించిన సర్వే నంబరు 1, 65 లను వాడుకుని పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఫిర్యాదు అందింది.

మేడ్చల్ జిల్లా కీసర మండలం, నాగారం మున్సిపాలిటీలోని జాలుబాయి కుంటలో 7 ఎకరాల స్థలం కబ్జాకు గురి అవుతోందని ఫిర్యాదు అందింది.

రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ మీదుగా హుస్సేన్ సాగర్‌కు వరద నీటిని తీసుకెళ్లే బుల్కాపూర్ నాలా 55 కిలోమీటర్ల మేర నామరూపాలు లేకుండా కబ్జాకు గురయ్యిందని.. ఈ నాలా సజీవంగా ఉంటే.. 55 కిలోమీటర్లమేర వరద నీరు కాలనీలను ముంచెత్తదని.. దీనిని పునరుద్ధరించాలని హైడ్రాకు పుప్పాలగూడ పరిసర ప్రజలు ఫిర్యాదు చేశారు.

# వడగాలులపై అప్రమత్తంగా ఉండండి

**వడగాలులపై హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ విడుదల చేసిన మంత్రి పొంగులేటి**



తెలంగాణ రాష్ట్రం గతనెల 15న హీట్‌వేవ్‌ను స్టేట్ స్పెసిఫిక్ డిజాస్టర్‌గా నోటిఫై చేశామని తెలిపారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియోను రూ. 50 వేల నుంచి నాలుగు లక్షలకు పెంచినట్లు తెలిపారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అయినా కూడా అనుకోని పరిస్థితులలో ఎవరైనా చనిపోతే మానవతా దృక్పథంతో వ్యవహరించి తక్షణం ఎక్స్ గ్రేషియో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలకు సంబంధించిన సమాచారం, అధిక ఉష్ణోగ్రతల వేళ ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, కూల్ వార్డుల ఏర్పాటు, ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహణ వంటి అంశాలపై చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులలో ఓఆర్ఎస్ ప్యాకట్లను అందుబాటులో ఉంచాలని , ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖను మంత్రి గారు ఆదేశించారు. అదేవిధంగా వేడి ప్రదేశాలలో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా పరిశ్రమలకు సూచించాలని పరిశ్రమలు, వాణిజ్య శాఖకు సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణా కార్మికులకు అవసరమైన విశ్రాంతి, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సదుపాయం వంటి వైద్య సౌకర్యాల అందుబాటు వంటి విషయాలలో దృష్టిసారించాలని కార్మిక సంక్షేమ శాఖకు సూచించారు. బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ ఇ డి స్క్రీన్ల ద్వారా ప్రచారం కల్పించాలని స్థానిక సంస్దలు, మున్సిపాల్టీలు ముందుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పార్కుల వద్ద పక్షులు, వీధి జంతువుల కోసం నీటి సరఫరాను సమకూర్చాలని చెప్పారు. రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి. పంచాయితీరాజ్ శాఖల తరపున ప్రజలకు క్లోరినేట్ చేసిన త్రాగునీటిని సరఫరా చేయాలని, అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. అదేవిధంగా సమాచార శాఖ, మత్స్య, పశుసంవర్ధక శాఖ, రక్షిత మంచినీటి సరఫరా, అటవీ, విద్యుత్ శాఖల అధికారులకు మార్గదర్శనం చేశారు. ఈ సమావేశంలో విపత్తుల నిర్వహణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా ఫైర్ సేఫ్టీ డీజీ నాగిరెడ్డి, పిఆర్ కమీషనర్ వినయ్‌కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్‌కుమార్ ,గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ ,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి శ్రీదేవి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ సృజన,తెలంగాణ ఐఎండి విభాగాధిపతి డాక్టర్ నాగరత్న,జిహెచ్ ఎం సీ కమీషనర్ ఆర్ వి కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్రికత్తల వేళ సివిల్ మాక్‌డ్రిల్

**రేపు అన్ని రాష్ట్రాల్లో నిర్వహించాలిని కేంద్రం ఆదేశం**

**భద్రతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పిచండి**

**అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలో తెలపాలని సూచన**



పాక్ సైతం ప్రతిదాడికి దిగితే అందుకు ముందుగానే రాష్ట్రాలను సిద్ధం చేస్తున్నట్లు కనబడుతోంది. శత్రు దేశం దాడి చేస్తే ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై సన్నద్ధతా కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొంది. ఎయిర్ రైడ్ హెచ్చరిక సైరెన్ల పనితీరును పరీక్షించాలని ఆదేశించింది. అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలో పౌరులకు తెలపాలని నిర్దేశించింది. పాకిస్థాన్ కవ్వింపు, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా సరిహద్దు రాష్ట్రాల్కెన పంజాబ్, గుజరాత్, రాజస్థాన్‌తో పాటు జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు ఈ సూచనలు చేసినట్లు సమాచారం. ఆయా రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే పలు సూచనలు చేసిన కేంద్రం.. తాజాగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో మాక్ డ్రిల్స్‌తో ప్రజల స్వీయ రక్షణలో భాగంగా మాక్ డ్రిల్స్ ద్వారా అవగాహన కల్పించడంపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. వైమానిక దాడులు జరిగితే.. ఎలా వ్యవహరించాలి? ప్రజలు ఆందోళనకు గురికాకుండా వారికి ఎలాంటి సూచనలు చేయాలి. సైరన్ ఇచ్చి ఎలా అప్రమత్తం చేయాలనే అంశంపై మాక్ డ్రిల్ చేయాలని పేర్కొంది.

## ‘గద్దర్ గళం’ పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం



**హైదరాబాద్, మే 5 (జనంసాక్షి) :** ప్రజాయుద్ధనౌక గద్దర్ కాంస్య విగ్రహాన్ని త్వరలో కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేయనున్నారు. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించడానికి ‘గద్దర్ గళం’ బృందం సోమవారం సీఎంను కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి, అంగీకారాన్ని తెలిపారు. గద్దర్ సేవలు మరువలేనివి అని కొనియాడారు. గద్దర్ స్ఫూర్తిని సజీవమయం చేస్తున్నందుకు గద్దర్ గళం బృందాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో గద్దర్ పోషించిన పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. రేపటి తరాలకు గద్దర్ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా ప్రతీ ఒక్కరు పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా గద్దర్ గళం ఫౌండర్ ప్రెసిడెంట్ కొల్లూరి సత్తయ్య సీఎం రేవంత్రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. గద్దర్ గళం ఆధ్వర్యంలో ఇప్పటికే తెల్లాపూర్తో పాటు అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూర్లో పదిహేను అడుగుల గద్దర్ విగ్రహాలను ఏర్పాటు చేశామని ప్రకటించారు. తెలంగాణ ఉమ్మడి పదిజిల్లాలల్లో గద్దర్ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు గద్దర్ గళం అలుపెరుగని కృషి చేస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరితో పాటు కరీంనగర్ గద్దర్ విగ్రహ స్థాపన కమిటీ ఛైర్మన్ గజ్జెల స్వామి, కేంద్ర సాహిత్య అకాడమి యువపురస్కార గ్రహీత డా.పసునూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు రూ.12 లక్షల కోట్ల ఇచ్చాం : బండి సంజయ్

**రామగుండం (జనంసాక్షి) :** లైట్లు తుపాకులు వీడి జనంలోకి రావాలని, తెలంగాణ రాష్ట్రానికి రూ 12 లక్షల కోట్లను భారతీయ జనతా పార్టీ ఇచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బంటి సంజయ్ అన్నారు. సోమవారం రామగుండం ఎన్టిపిసి లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు కేంద్రం మాకు ఏమి ఇయ్యలేదు అనడం వారి అవగాహన లోపం అన్నారు. రైల్వే ప్రాజెక్టులు, వడ్లు కొనుగోలు, జాతీయ రహదారులు ఇలా అనేక ప్రాజెక్టులను తెలంగాణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే నక్సలైట్ల మీద నిషేధం విధించిందని, ఇప్పుడు సిగ్గు లేకుండా నక్సలైట్ల కోసం మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. జాతీయ జెండాను ఎగరవేసిన వాళ్లే దేశ భక్తులని, నల్లజెండాలు పట్టుకొని అమాయక పోలీసులను, రాజకీయ నాయకులను, ప్రజలను చంపటమేమిటని ప్రశ్నించారు. దుద్దిల్ల శ్రీపద రావు లాంటి మహానేతనే చంపారని, కేంద్ర బలగాలను బాంబులు పెట్టి చంపితే చూస్తూ ఊరుకుంటారా అన్నారు. ఇలా చేసి మీరు సాధించింది ఏంటని మీకు మీరే ప్రశ్నించుకోవాలన్నారు. భారతదేశంలో ఎలాంటి అరాచక శక్తులకు స్థానం లేదని హెచ్చరించారు. పహల్గామ్ దాడిలో అమాయక ప్రజలను చంపటం సరైనది కాదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు 6 గ్యారంటీలు ఏమని ప్రశ్నిస్తున్నారని, 420 హామీలు ఇచ్చి గద్దెనిక్కారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, నాయకులు కందుల సంధ్యారాణి, బలుమూరి వనిత, అమరేందర్ రావు. మెరుగు హనుమంతు గౌడ్, ఖ్యాతం వెంకటరమణ, సోమారపు లావణ్య, పెద్దపల్లి రవీందర్, గుండవేన భూమయ్య, మచ్చ విశ్వాస్, శ్యాం పటేల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు ఒక్కటే : ఎంపి ధర్మపురి అర్వింద్

**నిజామాబాద్,మే5 :** కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఒక్కటేనని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితలు ఒకే కంపెనీకి చెందిన డైరెక్టర్లలాంటి వారని విమర్శలు చేశారు. సోమవారం జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద్‌లో పసుపు పరిశ్రమను ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అరవింద్ విరీడియాతో మాట్లాడారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు కేంద్రంప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తోందని అరవింద్ అన్నారు.




హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణాలపై గడ్కరీతో చర్చించిన సీఎం.. ఇప్పటికే టెండర్లను ఆహ్వానించిన ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి వీలయినంత త్వరగా ఫైనాన్షియల్, కేబినెట్ ఆమోదం తెలుపాలని కేంద్ర మంత్రిని కోరారు. సీఎంతోపాటు గడ్కరీతో భేటీలో పాల్గొన్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీలు మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్, సలహాదారులు హర్కర వేణుగోపాల్, తదితరులు ఉన్నారు. **హైదరాబాద్ (జనంసాక్షి) :**

# రాజీవ్ వికాసం కింద లబ్ధిదారుల ఎంపికపై ముమ్మర కసరత్తు

**సిబిల్ స్కోరు ఆధారంగా లబ్దిదారుల గుర్తింపు**

**హైదరాబాద్(జనంసాక్షి):** రాజీవ్ యువవికాసం కింద అందించే రుణాలను జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు రుణాల మంజూరు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం ఈ నెలాఖరుకు లబ్దిదారుల జాబితాను అంటే అర్హుల జాబితాను సిద్దం చేస్తున్నారు. మొదటి విడతలో సుమారు 5 లక్షల మందికి ఈ పథకం ప్రయోజనం అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బ్యాంకు రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ బాగుండాలి. ఇప్పుడు రాజీవ్ యువ వికాసం స్కీమ్‌లో సిబిల్ స్కోర్ కీలకం కానుంది. పథకం ద్వారా ప్రభుత్వ సహాయంతో రుణం పొందాలనుకునే యువతకు క్రెడిట్ స్కోర్‌ను ప్రధాన అర్హతగా నిర్ణయించనున్నారు. దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే లేదా గతంలో రుణాలు తీసుకుని చెల్లించకపోతే వారి దరఖాస్తులను బ్యాంకులు తిరస్కరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. రుణాల దరఖాస్తులకు ముందు సిబిల్ స్కోర్‌ను తప్పనిసరిగా పరిశీలించనున్న బ్యాంకులు, దానికి సంబంధించి ఫీజు కూడా వసూలు చేయనున్నాయి. ప్రతి దరఖాస్తుకు రూ.100 నుంచి రూ.200 వరకు వసూలు చేసే యోచనలో కొన్ని బ్యాంకులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాయి. సిబిల్ స్కోర్ వసూలుపై ప్రభుత్వం స్పందించింది. తక్కువ ఆదాయ వర్గాల అభ్యర్థులపై భారం పడకుండా చూడాలనే ఉద్దేశంతో బ్యాంకులు వసూలు చేసే ఫీజును మినహాయించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ




అంశాన్ని ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు నివేదించనున్నారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 16,25,441 దరఖాస్తులలో అత్యధికంగా బీసీల నుంచి 5,35,666, ఎస్సీల నుంచి 2,95,908, ఎస్టీల నుంచి 1,39,112, ఈబీసీల నుంచి 23,269, మైనారిటీల నుంచి 1,07,681, క్రిస్టియన్ మైనారిటీ-ల నుంచి 2,689 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం మండల స్థాయిలో దాదాపు 70 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్టు అధికారులు తెలిపారు. తుది జాబితా మే నెలాఖరులో అందుబాటులోకి రానుంది. మండల అధికారులు పరిశీలించిన దరఖాస్తులను బ్యాంకులకు పంపించి అర్హుల ఎంపిక జరుగుతుంది. తుది జాబితా తయారైన తర్వాత అదే కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి అందజేస్తారు.


Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370